

మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 228 | ఆదివారం 23 - 08 -2026 | పేజీలు : 12 | వెల-3


### బ్రిక్స్ దేశాల క్రీడా మంత్రుల గాలా డిన్నర్ లో పాల్గొన్న ఏపీ సీఎం



# ప్రతి గ్రామం జీరో వేస్ట్ గ్రామంగా మారాలి



-స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

స్వచ్ఛ అలమండ కోడూరుగా మార్చిన గ్రీన్ అంబాసిడర్‌లకు సత్కారం

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం చేసి మొమెంటోలు అందజేత 2లో

అలమండ కోడూరులో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. స్వచ్ఛ అలమండ కోడూరుగా మార్చిన గ్రీన్ అంబాసిడర్‌లకు ముఖ్యమంత్రి చంద్రబాబు సత్కారం చేసారు. పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం చేసి మొమెంటోలు అందజేసారు. ఈ సందర్భంగా జరిగిన ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు నారాయణ, కొల్లు రవీంద్ర, ఎంపీలు రమేష్, విజయ్ అనకాపల్లి జిల్లా ఎన్డీఏ కి కంచుకోట. .అనకాపల్లి అంటే బెల్లం ఒకటే కాదు ఇప్పుడు ఆర్సెలార్ మిట్టల్, డేటా సెంటర్లు, పరిశ్రమలకు కేరాఫ్ అడ్రస్. భవిష్యత్ లో అనకాపల్లి నెంబర్ 1 జిల్లాగా తీర్చి దిద్దుతాం అన్నారు. ఇంకేమన్నారంటే...ఉత్తరాంధ్ర కు మణిహారం గా ఏఎస్ఆర్ విమానాశ్రయం ఇటీవలే ప్రారంభించుకున్నాం.ఈ విమానాశ్రయం ఉత్తరాంధ్ర ఆశలకు, కలలకు రెక్కలు తొడుగుతుంది. ఏఐ, డేటా సెంటర్ల గురించి చిన్నారులు కూడా మాట్లాడటం సంతోషంగా ఉంది. దేశంలో మొదటి సారి క్వాంటం కంప్యూటింగ్ మన రాష్ట్రానికి తీసుకురావడం గర్వకారణం.

# డీఎస్సీపై చర్చకు రా.. టైమ్, డేట్ నీ ఇష్టం!

విజయనగరం నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమావేశం

డీఎస్సీపై చర్చకు రావాలంటూ జగన్‌కు ఐదోసారి సవాల్ విసిరిన లోకేశ్

ఉత్తరాంధ్ర అభివృద్ధికి, విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని హామీ

కష్టపడి పనిచేసే కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తానని భరోసా

వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చేవారికి నో ఎంట్రీ అని స్పష్టం చేసిన లోకేశ్

త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపు 2లో



డీఎస్సీ నియామకాలపై చర్చకు రావాలంటూ వైసీపీ అధినేత జగన్ కు తాను ఐదోసారి సవాల్ విసురుతున్నానని, దమ్ముంటే చర్చకు రావాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ సవాల్ విసిరారు. "టైమ్, డేట్ నువ్వే ఫిక్స్ చెయ్.. డీఎస్సీపై చర్చకు నేను సిద్ధం. తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చోవడం కాదు, బయటకు రా!" అని లోకేశ్ తీవ్ర స్వరంతో జగన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. శనివారం విజయనగరం నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. డీఎస్సీ, ఏపీపీఎస్సీకి మధ్య తేడా కూడా తెలియని వ్యక్తి ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఎలా పనిచేశారని ఆయన ఎద్దేవా చేశారు.

# నోరు తెరిస్తే అబద్ధాలు.. అడుగు వేస్తే అరాచకం:



డీఎస్సీపైజగన్ అబద్ధాలు.. ఏపీపీఎస్సీ స్కాంను కప్పిపుచ్చేందుకేనని మంత్రి విమర్శలు

వైసీపీ హయాంలో ప్లంబర్లు, కూలీలతో గ్రూప్-1 పేపర్లు దిద్దించారని ఆరోపణ

ఏపీపీఎస్సీ స్కాంపై సిట్ నివేదికపై బహిరంగ చర్చకు రావాలని జగన్‌కు సవాల్

అసెంబ్లీకి రాకుండా జగన్ పారిపోతున్నారని ఎద్దేవా

యువతకు ఉద్యోగాలివ్వడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టీకరణ 2లో

# రిజర్వేషన్లు పేదలకే ఇవ్వాలి.. కులానికి కాదు..

### జంతర్ మంతర్ వద్ద భారీ నిరసన

రిజర్వేషన్లు కులం బట్టి కాకుండా ఆర్థిక స్థితి ఆధారంగా ఉండాలని డిమాండ్

ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని రద్దు చేయాలని నిరసనకారుల ఆందోళన 2లో



# పవర్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన భట్టి

### ఆధునికత సాంకేతికతపై ప్రదర్శన

నగరంలోని నెక్లెస్ రోడ్‌లో పీపుల్స్ ప్లాజాలో పవర్ ఎగ్జిబిషన్-2026 ఘనంగా ప్రారంభమైంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. మూడు రోజుల పాటు కొనసాగనున్న ఈ ప్రదర్శనలో విద్యుత్ రంగంలో అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతికతల ను ప్రదర్శిస్తున్నారు.



2లో

# విద్యార్థుల్లో విద్యార్థిగా.. టీచర్లలో టీచర్ గా..!



విద్యావ్యవస్థలోని సమస్యలను తెలుసుకునేందుకు మంత్రి లోకేశ్ వినూత్న ప్రయత్నం

విద్యార్థులతో విద్యార్థిలా, ఉపాధ్యాయులతో ఉపాధ్యాయుడిలా మమేకం

విశాఖలో ఆధునికీకరించిన పాఠశాలను ప్రారంభించి, విద్యార్థులతో సరదాగా ముచ్చట

విజయనగరంలో ఉపాధ్యాయులతో కలిసి కెమిస్ట్రీ క్లాస్‌లో కూర్చున్న వైనం

లోకేశ్ ఆచరణాత్మక శైలిపై విద్యార్థులు, ఉపాధ్యాయుల నుంచి హర్షం 2లో



విద్యావ్యవస్థలో క్షేత్రస్థాయి వాస్తవాలను తెలుసుకునేందుకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అనుసరిస్తున్న వినూత్న పంథా అందరినీ ఆకట్టుకుంటోంది.

# నేను శంకుస్థాపన చేశా.. నేనే ప్రారంభిస్తున్నా



మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజల మూడు దశాబ్దాల చిరకాల స్వప్నం నెరవేరబోతోంది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ఆగస్టు 31వ తేదీన ప్రారంభించి నీటిని విడుదల చేయనున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో

మూడు దశాబ్దాల కల వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ ప్రారంభానికి సిద్ధం

ఆగస్టు 31న ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయనున్నట్లు సీఎం వెల్లడి

కూటమి ప్రభుత్వం 48 రోజుల్లో నిర్వాసితులకు రూ.768 కోట్ల పరిహారం చెల్లింపు 2లో

గత ప్రభుత్వ నిర్వాకం వల్లే ప్రాజెక్టు ఆలస్యమైందని సీఎం చంద్రబాబు విమర్శ

ప్రభుత్వం అందించిన పరిహారంపై నిర్వాసితుల హర్షం

# బీజేపీ కొత్త టీమ్‌తో ప్రధాని మోదీ భేటీ

ఢిల్లీలో బీజేపీ నూతన జాతీయ కార్యవర్గంతో ప్రధాని మోదీ సమావేశం

కొత్త ఆలోచనలతో పార్టీని బలోపేతం చేయాలని బృందానికి దిశానిర్దేశం

యువతను లక్ష్యంగా చేసుకుని 'యువ సంవాద్' కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి

యూపీ, పంజాబ్ ఎన్నికల సన్నద్ధతపై త్వరలో పార్టీ సమీక్ష

'వందేమాతరం'పై కాంగ్రెస్ వైఖరిని విమర్శిస్తూ బీజేపీ తీర్మానం 2లో




# లక్ష లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఎస్ఐ

2లో

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని చందానగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ బాలరాజు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. మరో ఇద్దరు కానిస్టేబుళ్లు రఘు, రాజ్‌కుమార్‌లను కూడా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. బాధితుడి నుంచి లక్ష రూపాయిలు లంచం తీసుకుంటుండగా.. ఎస్ఐతోపాటు కానిస్టేబుళ్లను ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు.

# పెట్టుబడులకు తెలంగాణా రాష్ట్రాన్నివేదికగా ఎంచుకోండి

2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ

2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగడమే లక్ష్యం

టెక్నాలజీ నుంచి జీవశాస్త్రాల వరకు..అపార అవకాశాలు

అభివృద్ధి... జిల్లాలు, పట్టణాలు, గ్రామాలకు విస్తరించాలి -ఉమంత్రి ఎన్ .ఉత్తమ్ కుమార్ రెడ్డి 2లో

తెలంగాణకు రండి... తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి... తెలంగాణలోనే ఆవిష్కరించండి. ప్రపంచానికి అవసరమైన పరిష్కారాలను



# డీఎస్సీపై చర్చకు రా.. టైమ్, డేట్ నీ ఇష్టం!

"ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయని జగన్, ఇప్పుడు మేం పారదర్శకంగా భర్తీ చేసిన 16 వేల ఉద్యోగాలపై దుష్ప్రచారం చేస్తున్నారు. వర్టికల్, హారిజాంటల్ రిజర్వేషన్లు అంటే కూడా ఆయనకు అవగాహన లేదు. అసెంబ్లీలో వారి ఆరోపణలకు సమాధానం చెప్పినా, బయటకు వచ్చి మళ్ళీ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. కష్టపడి టెట్, డీఎస్సీ రాసి ఎంపికైన ఉపాధ్యాయులను అవమానించడం మానుకోవాలి" అని లోకేశ్ హితవు పలికారు. జగన్ చెప్పే అబద్ధాలను కార్యకర్తలు బలంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

**కార్యకర్తలే పార్టీకి బలం** ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నెముక అని, వారి త్యాగాల పునాదులపైనే పార్టీ నిలబడి ఉందని స్పష్టం చేశారు. "కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పించే బాధ్యత నాది. కార్యకర్తలు నన్ను వెతుక్కుంటూ రావాల్సిన పనిలేదు. కష్టపడే వారిని నేనే వెతుక్కుంటూ వస్తాను" అని ఆయన భరోసా ఇచ్చారు. కార్యకర్తల సంక్షేమం కోసం రూ.160 కోట్లు ఖర్చు చేసిన ఏకైక పార్టీ టీడీపీ అని గుర్తుచేశారు. గత ప్రభుత్వ హయాంలో కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులను న్యాయబద్ధంగా తొలగిస్తామని, ఇప్పటికే 75 శాతం కేసులు పరిష్కారమయ్యాయని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న నీరు-చెట్టు బిల్లుల సమస్యను కూడా త్వరలోనే పరిష్కరిస్తామన్నారు.

**ఉత్తరాంధ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం** గత ఎన్నికల్లో ఉత్తరాంధ్ర ప్రజలు కూటమికి అఖండ విజయాన్ని అందించారని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని లోకేశ్ అన్నారు. "భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ, రైల్వే జోన్ ఏర్పాటు వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. టీసీఎస్, కాగ్నిజెంట్, ఇన్ఫోసిస్ వంటి దిగ్గజ కంపెనీలను ఉత్తరాంధ్రకు తీసుకువచ్చి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం" అని హామీ ఇచ్చారు. అయితే, వైసీపీ ఎంపీ గురుమూర్తి కాగ్నిజెంట్ సంస్థకు భూ కేటాయింపును అడ్డుకోవాలని కోర్టును ఆశ్రయించడం వారి అభివృద్ధి నిరోధక వైఖరికి నిదర్శనమని విమర్శించారు.

**అదితి గజపతిరాజుపై ప్రశంసలు** విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం తపిస్తారని లోకేశ్ ప్రశంసించారు. "అసెంబ్లీలో అదితి గారు రోజుకు మూడుసార్లైనా నా వద్దకు వచ్చి నియోజకవర్గ సమస్యల గురించే మాట్లాడతారు. జీఎంఆర్-మాన్సాస్ ఎడ్యూసిటీ కోసం గజపతి రాజుల కుటుంబం 150 ఎకరాలు ఉచితంగా ఇవ్వడం వారి దాతృత్వానికి నిదర్శనం" అని కొనియాడారు. సీనియర్ నేత అశోక్ గజపతిరాజు గురించి మాట్లాడుతూ, "ఆయన నానో కారులో తిరిగినా, ఆయన రాజసం రోల్స్ రాయిస్ లాంటిది. గత ప్రభుత్వం ఆయనను ఎన్నో ఇబ్బందులు పెట్టింది. ఎన్ని కేసులు పెట్టినా మా నాయకులకు బలమే కానీ బలహీనత కాదు" అని వ్యాఖ్యానించారు.

**రప్ప రప్ప బ్యాచ్‌కు నో ఎంట్రీ.. స్థానిక ఎన్నికలకు సిద్ధం కండి** వైసీపీ నుంచి టీడీపీలోకి రావాలనుకునే వారికి పార్టీలో స్థానం లేదని లోకేశ్ తేల్చిచెప్పారు. "రప్ప రప్ప అంటే చూస్తూ ఊరుకోం. చట్టాన్ని ఉల్లంఘిస్తే బొక్కలో వేసే బాధ్యత నాది. రెడ్ బుక్ దాని పని అది చేసుకుపోతుంది. పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారికి ఇక్కడ హౌస్‌ఫుల్ బోర్డు పెట్టేశాం" అని హెచ్చరించారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని సూచించారు. పంచాయతీ నుంచి ఢిల్లీ వరకు కూటమి ప్రభుత్వాలు ఉంటేనే అభివృద్ధి వేగవంతం అవుతుందని, కార్యకర్తలంతా సమన్వయంతో పనిచేసి అద్భుత విజయాలు సాధించాలని కోరారు. అనంతరం, సమావేశానికి హాజరైన ప్రతి కార్యకర్తతో ఆయన ఫొటో దిగారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## పవర్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన భట్టి

విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ, వినియోగంలో చోటుచేసుకుంటున్న సాంకేతిక మార్పులను ప్రజలకు పరిచయం చేయడం ఈ ఎగ్జిబిషన్ ప్రధాన ఉద్దేశంగా ఉంది. ఎగ్జిబిషన్‌లో విద్యుత్ భద్రతా చర్యలు, పునరుత్పాదక ఇంధన వనరులకు సంబంధించిన ప్రత్యేక ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. స్మార్ట్ మీటరింగ్, ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) ఛార్జింగ్ వ్యవస్థలు వంటి నూతన సాంకేతికతలపై సందర్శకులకు అవగాహన కల్పిస్తున్నారు. విద్యుత్ రంగంలో వస్తున్న మార్పులు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీలను ప్రజలు ప్రత్యక్షంగా తెలుసుకునేలా ఈ ప్రదర్శనను నిర్వహిస్తున్నారు.

# విద్యార్థుల్లో విద్యార్థిగా.. టీచర్లలో టీచర్ గా..!

సంప్రదాయ పర్యటనలకు భిన్నంగా, ఎలాంటి ఆర్భాటాలు లేకుండా ఆయన నేరుగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో మమేకమవుతున్నారు. వారిలో ఒకరిగా కలిసిపోయి, సమస్యలను అడిగి తెలుసుకుంటూ అక్కడికక్కడే పరిష్కారాలకు చొరవ చూపుతున్నారు. "ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్" రూపకల్పనే లక్ష్యంగా ఆయన చేస్తున్న ఈ ప్రయత్నం విద్యావర్గాల్లో కొత్త ఆశలు రేపుతోంది. విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గంలోని చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దివీస్ సంస్థ సహకారంతో ఆధునీకరించిన భవనాలను మంత్రి లోకేశ్ ప్రారంభించారు. గతంలో తాను ఈ పాఠశాలను సందర్శించినప్పుడు క్రీడా మైదానం మోకాలి లోతు నీటిలో ఉండటాన్ని గమనించారు. విద్యార్థుల ఇబ్బందులను అర్థం చేసుకుని, దివీస్ యాజమాన్యంతో మాట్లాడి అత్యాధునిక సౌకర్యాలతో పాఠశాలను అభివృద్ధి చేసేలా ఒప్పించారు. నేడు కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా మారిన తరగతి గదులు, ప్రయోగశాలలు, ఆధునాతన ప్లేగ్రౌండ్‌ను చూసి ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, ప్రసంగాలకే పరిమితం కాకుండా విద్యార్థులకు మైక్ అందించి వారి అభిప్రాయాలు, ఆలోచనలు తెలుసుకున్నారు. వారు అడిగిన సరదా ప్రశ్నలకు అంతే ఉత్సాహంగా సమాధానాలిచ్చి వారిలో ఒకరిగా కలిసిపోయారు. అనంతరం విజయనగరం పర్యటనలోనూ లోకేశ్ తన ప్రత్యేకతను చాటుకున్నారు. దాసన్నపేట బాలికోన్నత పాఠశాలలో జరుగుతున్న స్కూల్ క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశానికి ఆయన హాజరయ్యారు. అక్కడ ఉపాధ్యాయులకు కెమిస్ట్రీపై పునశ్చరణ తరగతులు జరుగుతుండగా, వారికి ఎలాంటి ఆటంకం కలిగించకుండా నిశ్శబ్దంగా వెళ్లి ఉపాధ్యాయుల మధ్య కూర్చున్నారు. శ్రద్ధగా పాఠం వింటూనే, విరామ సమయంలో వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన అంశాలపై తక్షణమే ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కార మార్గాలను అన్వేషించారు. మంత్రి హోదాను పక్కనపెట్టి, క్షేత్రస్థాయిలో వాస్తవాలను తెలుసుకునేందుకు లోకేశ్ అనుసరిస్తున్న ఈ ఆచరణాత్మక విధానంపై ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇది సమస్యల పరిష్కారం పట్ల ఆయనకున్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందని అభిప్రాయపడుతున్నారు.

# నేను శంకుస్థాపన చేశా.. నేనే ప్రారంభిస్తున్నా

జరిగిన ఒక కార్యక్రమంలో, వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు మూడో విడత పరిహారంగా రూ.250 కోట్ల చెక్కును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని స్పష్టం చేశారు.

**48 రోజుల్లోనే రూ.768 కోట్ల పరిహారం** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 48 రోజుల్లోనే వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు రికార్డు స్థాయిలో పరిహారం అందించింది. మూడు విడతల్లో మొత్తం 6,206 నిర్వాసిత కుటుంబాలకు రూ.768 కోట్లను ప్రభుత్వం చెల్లించింది. తొలి విడతలో 2,557 కుటుంబాలకు రూ.318 కోట్లు, రెండో విడతలో 1,622 కుటుంబాలకు రూ.200 కోట్లు అందించగా, శుక్రవారం మూడో విడతగా 2,027 కుటుంబాలకు రూ.250 కోట్లు సీఎం చేతుల మీదుగా అందజేశారు. నిర్వాసితులకు ఇంకా రూ.132 కోట్లు మాత్రమే చెల్లించాల్సి ఉందని అధికారులు తెలిపారు. ఈ ప్రాజెక్టు తొలిదశ పూర్తయితే 1.19 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు, సుమారు 4 లక్షల మందికి తాగునీరు అందుబాటులోకి వస్తుంది.

**గత ప్రభుత్వ డ్రామాలతోనే ఆలస్యం: సీఎం** ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. "1996లో నేనే ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేసి శంకుస్థాపన చేశాను. ఇప్పుడు 2026లో నా చేతుల మీదుగానే ప్రారంభించడం నా అదృష్టం. గత రెండేళ్లలో రూ.2,250 కోట్లు ఖర్చు చేసి మొదటి దశ పనులు పూర్తి చేశాం" అని తెలిపారు. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉన్నా, శ్రీశైలం, నాగార్జున సాగర్‌లకు నీరు రాకపోయినా, ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రాజెక్టును ప్రారంభిస్తున్నామని స్పష్టం చేశారు. "వాస్తవానికి ఈ ప్రాజెక్టు 2021లోనే పూర్తి కావాల్సింది. కానీ గత పాలకుల డ్రామాల వల్ల ఆలస్యమైంది. వారు రాష్ట్రాన్ని ఆర్థికంగా చిదిమేశారు. అయినా 'సూపర్ సిక్స్' వంటి పథకాలను అమలు చేస్తూనే, ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం" అని విమర్శించారు. గంగా-గోదావరి-కావేరి నదుల అనుసంధానం ద్వారా దేశంలో నీటి భద్రత సాధించవచ్చని సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ప్రతిపాదించినట్లు గుర్తుచేశారు. మార్కాపురం జిల్లాలో జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయి నీరు అందిస్తామని, సెప్టెంబరులో హార్టికల్చర్ హబ్‌కు శంకుస్థాపన చేస్తామని హామీ ఇచ్చారు. రామాయపట్నం పోర్టు ద్వారా రైతులు తమ ఉద్యాన ఉత్పత్తులను ఎగుమతి చేసుకునే అవకాశం కలుగుతుందన్నారు.

**పరిహారంపై నిర్వాసితుల హర్షం** ప్రభుత్వం అందించిన పరిహారంపై నిర్వాసితులు హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం తమను ఇబ్బందులు పెట్టిందని, కూటమి ప్రభుత్వం ఆదుకుందని రైతు కాశిరెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. చంద్రబాబు శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును ఆయనే ప్రారంభించడం సంతోషంగా ఉందని మరో నిర్వాసితుడు బోగెం శ్రీనివాసులు అన్నారు. ప్రభుత్వం తమకు పూర్తి పరిహారం అందించి, కాలనీల్లో మంచి వసతులు కల్పించిందని మహిళా నిర్వాసితురాలు ఉషమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

## బీజేపీ కొత్త టీమ్‌తో ప్రధాని మోదీ భేటీ

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో బీజేపీ నూతన జాతీయ పదాధికారులతో సమావేశమయ్యారు. కొత్త ఆలోచనలు, దృక్పథాలతో పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రజలతో పార్టీకి ఉన్న సంబంధాలను మరింతగా పెంచుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. సంస్థాగత సమావేశాలు ఇలాంటి కొత్త ఆలోచనలకు వేదికగా నిలుస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. సమావేశం అనంతరం ప్రధాని మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో ఫొటోలను పంచుకున్నారు. "సంస్థాగత సమావేశాలు పార్టీని బలోపేతం చేయడానికి, ప్రజలతో సంబంధాలు పెంచుకోవడానికి కొత్త ఆలోచనలను అందిస్తాయి. కొత్త బృందంతో సమావేశం అద్భుతంగా జరిగింది," అని ఆయన పేర్కొన్నారు. పార్టీ కార్యాలయానికి విచ్చేసిన ప్రధానికి బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబిన్ స్వాగతం పలికారు. ఈ వారం మొదట్లో ప్రకటించిన నితిన్ నబిన్ కొత్త జాతీయ బృందంతో ప్రధాని మోదీ భేటీ కావడం ఇదే తొలిసారి. ఈ కొత్తగా నియమించిన 65 మంది సభ్యుల బృందంలో 51 మంది కొత్త ముఖాలకు అవకాశం కల్పించడం గమనార్హం. రాబోయే రోజుల్లో చేపట్టబోయే పలు సంస్థాగత, ప్రజా సంబంధ కార్యక్రమాలపై ఈ సమావేశంలో చర్చించారు. ముఖ్యంగా యువతతో మమేకం కావడమే లక్ష్యంగా 'యువ సంవాద్' (యువతతో సంప్రదింపులు) కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. 14 ఏళ్లు పైబడిన యువతను లక్ష్యంగా చేసుకుని ప్రత్యేక కార్యక్రమాలు రూపొందిస్తున్నారు. ఈ కార్యక్రమాల సమన్వయ బాధ్యతను భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం)కు అప్పగించారు. అలాగే, రాబోయే ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలకు పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంపై కూడా దృష్టి సారించారు. దీనిపై సమీక్షించేందుకు ఆదివారం పార్టీ అధ్యక్షుడు నితిన్ నబిన్.. రాష్ట్రాల బీజేపీ అధ్యక్షులు, సంస్థాగత ప్రధాన కార్యదర్శులు, రాష్ట్రాల ఇన్‌ఛార్జ్‌లతో మరో సమావేశం నిర్వహించనున్నారు.

**'వందేమాతరం'పై బీజేపీ తీర్మానం** ఇదే సమయంలో, 'వందేమాతరం' గౌరవాన్ని, చారిత్రక వారసత్వాన్ని కాపాడతామంటూ బీజేపీ శనివారం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. 1937 నాటి తీర్మానానికి కట్టుబడి, జాతీయ గీతంలోని మొదటి రెండు చరణాలను మాత్రమే ఆలపించాలన్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నిర్ణయాన్ని బీజేపీ తీవ్రంగా విమర్శించింది. మతపరమైన ఒత్తిళ్లు, రాజకీయ బుజ్జగింపులు, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వందేమాతరాన్ని కుదించే ప్రయత్నాలను వ్యతిరేకిస్తామని స్పష్టం చేసింది. వందేమాతరం చరిత్ర, ప్రాముఖ్యతపై దేశవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించింది.

## పెట్టుబడులకు తెలంగాణా రాష్ట్రాన్ని వేదికగా ఎంచుకోండి

ఇక్కడే ఊహిద్దాం... ఇక్కడే ఆవిష్కరిద్దాం... ఇక్కడి నుంచే ప్రపంచానికి అందిద్దాం'అంటూ రాష్ట్ర నీటిపారుదల, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రపంచ వ్యాపార, పారిశ్రామిక, సాంకేతిక రంగాల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. నైపుణ్యం కలిగిన మానవ వనరులు, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు, నవకల్పనకు వెన్నుదన్నుగా నిలిచే యువశక్తి, పెట్టుబడులకు వేగంగా స్పందించే పారదర్శక ప్రభుత్వం ఈ నాలుగు బలమైన స్తంభాలపై తెలంగాణ ప్రపంచంలోనే అత్యంత పోటీతత్వం కలిగిన పెట్టుబడుల గమ్యస్థానంగా ఎదుగుతోందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఐటీసీ కోహినూర్‌లో శనివారం జరిగిన 'గ్లోబల్ బిజినెస్ ఎక్సలెన్స్ అండ్ లీడర్‌షిప్ కాన్‌క్లేవ్-2026'లో ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యోపన్యాసం చేశారు. తెలంగాణ అభివృద్ధి ప్రస్థానం కేవలం గణాంకాల్లో కనిపించే ఆర్థిక వృద్ధి మాత్రమే కాదని, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడం, యువతకు ఉపాధి కల్పించడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, భవిష్యత్ తరాలకు సుస్థిరమైన అభివృద్ధి పునాదులు నిర్మించడం తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. 2025?26లో తెలంగాణ స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (ఉ÷ూఆఖ) సుమారు రూ.17.82 లక్షల కోట్లకు చేరుతుందని అంచనా వేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జాతీయ స్థాయిలో నామమాత్రపు వృద్ధి రేటు 8 శాతంగా ఉండగా, తెలంగాణ 10.7 శాతం వృద్ధి నమోదు చేయడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలోని అంతర్గత శక్తికి, విస్తరిస్తున్న అవకాశాలకు నిదర్శనమన్నారు. ఈ వృద్ధిని మరింత వేగవంతం చేస్తూ తెలంగాణను దేశ ఆర్థికాభివృద్ధికి ప్రధాన చోదకశక్తుల్లో ఒకటిగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రూపొందించిన 'తెలంగాణ రైజింగ్?2047' దార్శనిక ప్రణాళిక రాష్ట్ర భవిష్యత్తుకు స్పష్టమైన దిశానిర్దేశర చేస్తోందని ఉత్తమ్ పేర్కొన్నారు. 2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దాలన్న మహత్తర లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఇది కేవలం భారీ ఆర్థిక లక్ష్యం మాత్రమే కాదని, సంపద సృష్టితోపాటు ఆ సంపద ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు చేరేలా సమ్మిళిత అభివృద్ధిని సాధించాలన్న సంకల్పమని వివరించారు. ఈ లక్ష్యసాధన కోసం రాష్ట్రాన్ని పరస్పరం అనుసంధానమైన మూడు ఆర్థిక ప్రాంతాలుగా అభివృద్ధి చేసే వ్యూహాన్ని ప్రభుత్వం అనుసరిస్తోందని తెలిపారు. టెక్నాలజీ, అత్యున్నత విలువ కలిగిన పరిశ్రమలు, సేవారంగాలకు కేంద్రంగా పట్టణ ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దే అజఖీఇ, నగర పరిసర ప్రాంతాల్లో తయారీ, లాజిస్టిక్స్, మౌలిక సదుపాయాలను విస్తరించే ఖజఖీఇ, వ్యవసాయం, ఆహార శుద్ధి, గ్రామీణ పారిశ్రామిక రంగాలకు కొత్త జీవం పోసే ఖీంఖీఇ?ఈ మూడు ప్రాంతాలు తెలంగాణ సమగ్ర ఆర్థిక పురోగతికి పరస్పర పూరక శక్తులుగా నిలుస్తాయని వివరించారు. అభివృద్ధి హైదరాబాద్ చుట్టూ గీసుకున్న సరిహద్దుల్లో ఆగిపోకూడదు. అది ప్రతి జిల్లాకు చేరాలి... ప్రతి పట్టణాన్ని తాకాలి... ప్రతి గ్రామంలో కనిపించాలి... ప్రతి తెలంగాణ కుటుంబం జీవితంలో మార్పుగా ప్రతిఫలించాలి' అని ఉత్తమ్ స్పష్టం చేశారు. ఆర్థికాభివృద్ధికి నిజమైన అర్థం రావాలంటే అవకాశాలు కొద్ది ప్రాంతాలకు, కొద్ది వర్గాలకు పరిమితం కాకుండా రాష్ట్రం నలుమూలలా విస్తరించాలన్నారు. హైదరాబాద్ ఇప్పటికే సమాచార సాంకేతికత, కృత్రిమ మేధ, ఔషధ తయారీ, బయోటెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లకు అంతర్జాతీయ కేంద్రంగా తనదైన ముద్ర వేసిందని మంత్రి పేర్కొన్నారు. ఈ బలమైన పునాదిపై సెమీకండక్టర్లు, డేటా సెంటర్లు, సైబర్ సెక్యూరిటీ, ఏరోస్పేస్, రక్షణ రంగం, ఎలక్ట్రిక్ మొబిలిటీ, స్వచ్ఛ ఇంధనం, అధునాతన తయారీ రంగాల్లో అపారమైన పెట్టుబడి అవకాశాలు ఆవిష్కృతమవుతున్నాయని చెప్పారు. ప్రపంచ వ్యాపార సంస్థలు తెలంగాణను కేవలం మార్కెట్‌గా కాకుండా పరిశోధన, ఆవిష్కరణ, ఉత్పత్తి, ప్రపంచ మార్కెట్లకు విస్తరణకు వ్యూహాత్మక కేంద్రంగా చూడాలని కోరారు. తాను నిర్వహిస్తున్న నీటిపారుదల, ఆహార, పౌరసరఫరాల శాఖల పరిధిని ప్రస్తావిస్తూ నీరు?వ్యవసాయం?ఆహార భద్రత?పరిశ్రమల మధ్య ఏర్పడుతున్న అనుసంధానం భవిష్యత్ పెట్టుబడులకు మరో విశాలమైన ద్వారం తెరుస్తోందని ఉత్తమ్ చెప్పారు.

## ప్రతి గ్రామం జీరో వేస్ట్ గ్రామంగా మారాలి

వచ్చే నెల మొదటివారంలో అనకాపల్లి కి గోదావరి నీళ్లు తీసుకువస్తున్నాం. డేటా సెంటర్ ల పై కొందరు లేని పోనీ దుష్ప్రచారం చేస్తున్నారు.వారికి డేటా సెంటర్ల వల్ల కలిగే లాభాలు తెలీదు. డేటా సెంటర్ నిర్మాణమే ఇంకా ప్రారంభమే కాలేదు. అప్పుడే నీళ్లు ఇంకి పోయాయని చెప్తున్నారు.డేటా సెంటర్ ఒకటి ప్రారంబిస్తే 5 వచ్చాయి. 5 గిగా వాట్లు ఇక్కడికి వస్తే లక్షల మంది ఏఐ ప్రొఫెషనల్స్ తయారవుతారు. అన్ని డేటా సెంటర్లకు కలిపి 3.5 టీఎంసీల నీరు మాత్రమే అవసరం అవుతుంది.. పోలవరం నుంచి వచ్చే నీళ్లు అనకాపల్లిలోని ప్రతి చెరువును నింపుతాం. అభివృద్ధి అంటే పరిశ్రమలు, పెట్టుబడులు, కంపెనీలే కాదు. స్వచ్ఛమైన ప్రాంతాలు, పర్యావరణ పరిరక్షణ కూడా. ప్రతి నెలా 3వ శనివారం స్వచ్ఛత గురించి, సమాజ హితం కోసం పని చేయాలని పిలుపు ఇస్తున్నాను.. ఇళ్లు, రోడ్లు, పరిసరాలు అన్ని మనవే అన్న భావనలో పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఇక్కడి ధర్మ కోనేరును పునరుద్ధరించారు. పారిశుద్ధ్య కార్మికులను, ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంధ సంస్థలను అభినందిస్తున్నా. మనఊరు-మన బాధ్యత సంకల్పం అందరూ తీసుకోవాలి. మన ఇల్లు, వీధి, కార్యాలయం, స్కూల్, మార్కెట్ వంటి అన్నీ పరిశుభ్రంగా తయారవ్వాలి. అప్పుడే స్వచ్ఛమైన పర్యావరణం ఉంటుంది. 2047 నాటికి దేశం అగ్రదేశంగా వికసిత్ భారత్ గా మారుతుంది. ఏపీ కూడా 2047 నాటికి తలసరి ఆదాయం పెరుగుతుంది. గడచిన రెండేళ్లలో రాష్ట్రంలో 143 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను డిస్పోజ్ చేశాం. గత ప్రభుత్వంలో గుట్టలు గుట్టలుగా చెత్తను పోగేశారు. దీంతో వర్షం పడిన సమయంలో భూగర్భ జలాల్లో కలుషితం అయ్యాయి. చెత్త నుంచి సంపద సృష్టించడం అంటే ఆశ్చర్యంగా చూశారు. చెత్తనుంచి గ్యాస్, ఎరువులు తయారు చేస్తున్నాం. స్వచ్ఛ రథాలు పెట్టి ఊరూరా పంపి వేస్ట్ తీసుకుని నిత్యవసర సరుకులు అందిస్తున్నాం. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంచేలా చర్యలు చేపట్టాం. స్వయం పేరుతో డ్వాక్రా సంఘాల ఉత్పత్తులకు బ్రాండింగ్ కల్పిస్తున్నాం. కూటమి ప్రభుత్వం రెండింతలు సంక్షేమం అందిస్తూ అభివృద్ధి చేస్తోంది. గత పాలకులు సంక్షేమం ఇస్తున్నామని రోడ్లు వేయలేదు. మేం రోడ్ల రూపు రేఖలు మార్చాం. ప్రజలు రాజకీయ చెత్తను కూడా కడిగేయాలని పిలుపునిస్తున్నాను. ఎన్నికల్లో డబ్బు ప్రభావం లేకుండా చేయాల్సిన బాధ్యతను ప్రజలే తీసుకోవాలి. అప్పుడే రాజకీయనేతలూ తప్పులు చేయరు. 5 ఏళ్ల పాటు గొడ్డలి పార్టీ విధ్వంసాలను, నేరాలను, ఘోరాలనే నమ్ముకుంది. 2019-24 మధ్య నకిలీ మద్యం కారణంగా 30 వేల మంది అనారోగ్యంతో చనిపోయారు. ఇష్టానుసారంగా కల్తీమద్యంతో రాష్ట్రాన్ని గొడ్డలి పార్టీ సర్వనాశనం చేసింది. ఇప్పుడు ప్రతీ నెలా 9 తేదీన మీ భూమి- మీహక్కు పేరిట రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నాం. మెగా డీఎస్సీని అడ్డుకోడానికి 3 వందల పిటీషన్లు వేశారు. అవన్నీ ఎదుర్కోని ఉద్యోగాలిస్తే ఏడాది తర్వాత ఆరోపణలు చేస్తున్నారు. క్రీడా కోటాలో ఉద్యోగాలిస్తే ఎందుకిచ్చారని అంటున్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాల ప్రకారమే వీటిని ఇచ్చాం. ఎవరో ఎక్కడో డబ్బులు అడిగారని మొత్తం డీఎస్సీకి అంటగట్టే ప్రయత్నం జరుగుతోంది. తప్పు చేసిన వ్యక్తులు చట్టం నుంచి తప్పించుకోలేరని హెచ్చరిస్తున్నాను. ప్రజలూ మంచినీ చెడును విశ్లేషించి మంచి ప్రభుత్వాన్ని ప్రోత్సహించాలి. రైవాడ ప్రాజెక్టు పూర్తి చేసి ఈ ప్రాంతానికి సాగు, తాగునీరు అందిస్తాం.

# నోరు తెరిస్తే అబద్ధాలు.. అడుగు వేస్తే అరాచకం:

వైసీపీ అధ్యక్షుడు జగన్ నోరు తెరిస్తే అబద్ధాలు, అడుగు వేస్తే అరాచకం తప్ప మరొకటి ఉండదని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏపీపీఎస్సీని భ్రష్టుపట్టించిన ఘోరాలను కప్పిపుచ్చుకోవడానికే, నేడు అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్న మెగా డీఎస్సీపై జగన్, ఆయన పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో జరిగిన ఏపీపీఎస్సీ గ్రూప్-1 కుంభకోణంపై హైకోర్టు నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) సమర్పించిన నివేదికపై బహిరంగ చర్చకు వైసీపీ నేతలు సిద్ధమా అని మంత్రి సవాల్ విసిరారు. "నాడు గొడ్డలిపోటును గుండెపోటుగా చిత్రీకరించినట్లే, నేడు ఏపీపీఎస్సీ స్కామ్‌ను కప్పిపుచ్చుకోవడానికి మెగా డీఎస్సీపై బురదజల్లడం జగన్ దిగజారుడుతనానికి నిదర్శనం. కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న డీఎస్సీపై వైసీపీ నేతలు 300 కేసులు వేయగా, వాటి వెనుక కుట్ర ఉందని న్యాయస్థానమే అభిప్రాయపడింది" అని పార్థసారథి గుర్తుచేశారు. వైసీపీ హయాంలో నిబంధనలకు విరుద్ధంగా గ్రూప్-1 పరీక్షా పత్రాలను స్ట్రాంగ్ రూమ్‌లో కాకుండా, ప్రైవేట్ రిసార్టుకు తరలించి తమకు అనుకూలమైన వారితో మూల్యాంకనం చేయించారని మంత్రి ఆరోపించారు. "ప్లంబర్లు, కార్పెంటర్లు, రోజువారీ కూలీలు, పరీక్ష రాసిన వారి కుటుంబ సభ్యులతోనే పేపర్లు దిద్దించినట్లు సిట్ నివేదికలోనే బట్టబయలైంది. జవాబు పత్రాల్లో విచ్చలవిడిగా వైట్నర్ వాడటం, డూప్లికేట్ ఓఎంఆర్ షీట్లు సృష్టించడం ద్వారా అర్హులైన పేద విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేశారు" అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎఫ్ఎస్ఎల్ ఫోరెన్సిక్ నివేదిక ప్రకారం ఎంపికైన 165 మంది అభ్యర్థుల్లో 95 శాతం మంది పేపర్లలో తీవ్ర అవకతవకలు జరిగాయని, 89 పత్రాల్లో ఎగ్జామినర్ సంతకాలు కూడా సరిపోలలేదని ఆయన వివరించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి సంతకంతోనే 16,347 ఉద్యోగాలతో మెగా డీఎస్సీకి శ్రీకారం చుట్టారని పార్థసారథి తెలిపారు. పెట్టుబడులు ఆకర్షించి ప్రైవేట్ రంగంలో లక్షలాది ఉద్యోగాలు సృష్టిస్తూ, ఏటా పారదర్శకంగా జాబ్ క్యాలెండర్ అమలు చేసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఐదేళ్లలో చేసిన పాపాలు ఎక్కడ బయటపడతాయోనన్న భయంతోనే 11 మంది ఎమ్మెల్యేలున్నా జగన్ అసెంబ్లీకి రాకుండా పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. నాడు ఒక్కరైనా లోక్ సత్తా జయప్రకాశ్ నారాయణ, బీజేపీ కిషన్ రెడ్డి అసెంబ్లీలో ఒంటరి పోరాటం చేశారని గుర్తుచేశారు. చంద్రబాబు నాయకత్వంలో యువత భవిష్యత్తు, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన పునరుద్ఘాటించారు.

# రిజర్వేషన్లు పేదలకే ఇవ్వాలి.. కులానికి కాదు..

రిజర్వేషన్ ప్రయోజనాలను కుల ప్రాతిపదికన కాకుండా, కేవలం ఆర్థిక స్థితి ఆధారంగానే కల్పించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద వందలాది మంది నిరసన చేపట్టారు. ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టాన్ని రద్దు చేయాలని లేదా సమీక్షించాలని డిమాండ్ చేశారు. "రిజర్వేషన్ హఠావో ఆందోళన్" పేరిట ఈ ప్రదర్శన జరిగింది. "రిజర్వేషన్ పేదలకు దక్కాలి, కులానికి కాదు" అంటూ నిరసనకారులు నినాదాలు చేశారు. విద్య, ప్రభుత్వ ఉద్యోగాలు, స్కాలర్‌షిప్‌లు, సంక్షేమ పథకాలలో అవకాశాలు కులంతో సంబంధం లేకుండా నిజమైన ఆర్థిక అవసరాలు ఉన్నవారికే అందాలని వారు వాదించారు. తరతరాలుగా ఆర్థికంగా బలమైన కుటుంబాలు రిజర్వేషన్లు పొందడం సరికాదని, 'ఒక కుటుంబానికి, ఒకేసారి రిజర్వేషన్' విధానం అమలు చేయాలని కొందరు సూచించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లలో క్రీమీలేయర్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కూడా డిమాండ్ చేశారు. సోషల్ మీడియాలోని ఒక ఇన్‌స్టాగ్రామ్ పేజీ పిలుపు మేరకు బిహార్, ఉత్తర ప్రదేశ్, కర్ణాటక, రాజస్థాన్ వంటి రాష్ట్రాల నుంచి నిరసనకారులు ఢిల్లీకి తరలివచ్చారు. రాంలీలా మైదానంలో సాయంత్రం 4 గంటల వరకు 500 మందికి పోలీసులు అనుమతి ఇచ్చినా, చాలామంది జంతర్ మంతర్ వద్దే నిరసన కొనసాగించారు. గడువు ముగిసిన తర్వాత, 50 మందికి పైగా ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ భారీ భద్రతను ఏర్పాటు చేశారు. తాము బలహీన వర్గాలకు వ్యతిరేకం కాదని, ఆర్థికంగా వెనుకబడిన వారికి ఫీజులు, స్కాలర్‌షిప్‌ల రూపంలో సహాయం అందించాలని మాత్రమే కోరుతున్నామని నిరసనకారులు స్పష్టం చేశారు.

## లక్ష లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఎస్ఐ

వారి వద్ద నుంచి లంచం సొమ్మును ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వారందరిని పోలీస్ స్టేషన్‌లో విచారిస్తున్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. లంచం వ్యవహారంలో పూర్తి వివరాలను వారి నుంచి ఏసీబీ అధికారులు సేకరిస్తున్నారు.

# వినాయక ఘాట్ వద్ద...

## చెరువులో పూడికలు తొలగించండి.





**వినాయకచవితి లోపు పూడికలు తొలగించండి.**

**చెరువులో వ్యర్థాలు ఇలా ఉంటే రోగాలు రావా.**

**ప్రత్యేక నిధులతో పూడికలు తొలగించండి.**

**నేతలు,అధికారులు వినాయక ఘాట్ వైపు చూడండి.**

**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 22 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణం చిన్న చెరువు వినాయక ఘాట్ ప్రాంతంలో పూడికలు పెరిగిపోయాయి.వినాయక నిమజ్జనం చేసిన వస్తువులు నీళ్ళు లేకపోవడంతో బయటికి కనిపిస్తున్నాయి.ఆ ప్రాంతంలో చెత్తా,చెదారం తో నిండిపోయి దుర్గంధం వెదజల్లుతుంది.వినాయక ఘాట్ పరిసర ప్రాంతాల్లో అధికారులు,నేతలు పర్యటించి చెత్తా చెదారం తొలగించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.వివరాల్లోకి వెళితే నంద్యాల చిన్న చెరువు వినాయక ఘాట్ వద్ద ప్రతి ఏడాది వినాయక చవితి అనంతరం గణనాథులను నిమజ్జనం చేయడం ఆనవాయితీ.విగ్రహాలు ప్రతి ఏటా మట్టి విగ్రహాలను మాత్రమే నిమజ్జనం చేయాలని అధికారులు చెప్పడం వరకే కానీ ఆచరణ శూన్యం.ప్రతి ఏటా విగ్రహాల సంఖ్య పెరిగిపోవడం,విగ్రహాలు ఏర్పాటు సైతం మూడు అడుగుల నుంచి 12 అడుగుల విగ్రహాలు మట్టితో కాకుండా ప్లాస్టో ప్యారిస్ తో చేసిన విగ్రహాలు అధికం కావడం,ఆ విగ్రహాలు వాతావర కాలుష్యం అని అధికారులు చెప్పినా వాటినే వినియోగిస్తున్నారు.అధికారులు చెప్పడం వరకే చేస్తున్నారే తప్ప అలాంటివి తయారుచేయకుండా అరికట్టడంలో లోపాయికారి ఒప్పందాలతో సైలెంట్ గా ఉంటున్నారు.ప్రజలు సైతం వాతావరణ కాలుష్యం ను పట్టించుకోకుండా మట్టి విగ్రహాలు వాడకుండా వీటినే వాడటం వల్ల వాతావరణం లో మార్పులు ఈ ఏడాది ఏలినా రూపంలో కళ్ళకు కనిపిస్తుంది.ప్లాస్టిక్ వాడడం,మొక్కలు పెంచకుండా చెట్లను నరివేస్తుండడంతో వాతావరణంలో మార్పులు కనిపిస్తున్నాయి.ఈ ఏడాది వర్షాలు కురవకపోవడంతో చిన్న చెరువులో కొన్నేళ్లుగా వినాయక విగ్రహాలు నిమజ్జనం చేసిన వాటి తాలుకు వస్తువులు పైకి కనిపిస్తున్నాయి.నీళ్ళు అంతంత మాత్రమే ఉండడంతో కొందరు చేపలు పట్టుకుంటున్నారు.స్వచ్ఛ ఆంధ్ర,స్వర్ణాంధ్ర అంటారు కానీ ఇలాంటివి అధికారులకు,నాయకులకు కనిపించకపోవడం విశేషం.వచ్చే నెల 14 న వినాయక చవితి పండుగ మొదలవుతుంది.పండుగ అయిపోయా తర్వాత అయిదు రోజులకు వినాయక నిమజ్జనం జరుగుతుంది.వినాయక నిమజ్జనం రోజు నేతలు,అధికారులు,భక్తులు చేసే హంగామా అంతా ఇంత కాదు.దేవుడిపై ఎక్కడలేని భక్తిని ఆ రోజే కొందరు చాటుకుంటారు.నేతలు,అధికారులపై వత్తిడి తెచ్చి చిన్న చెరువు వినాయక ఘాట్ ప్రాంతాల్లో అపరిశుభ్రంగా లేకుండా చెత్తా చెదారం తొలగించి ఆ ప్రాంతంలో కనపడుతున్న వాటిని తొలగించి ఆ ప్రాంతంలో పూడికలు తొలగిస్తే నిమజ్జనానికి ఇబ్బందులు ఉండవు.గణేష్ ఉత్సవ కమిటీ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పూడికలు తొలగించేందుకు సహకరిస్తారని ఆశిద్దాం.





# వినాయక చవితి ఉత్సవాలు,

## నిమజ్జన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి



**పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలు**

**మట్టి వినాయక విగ్రహాలను వినియోగించేలా**

**విస్తృతంగా అవగాహన కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా**

**శాంతిభద్రతలు, భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి**

**సారించాలి - ఎస్పీ సునీల్ షరాన్**

**నంద్యాల బ్యూరో, ఆగస్టు 22(నంది పత్రిక):-** వినాయక చవితి ఉత్సవాలు, విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలనీ జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోనే వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు వినాయక చవితి ఉత్సవాల నిర్వహణ నిమజ్జన పై జిల్లా ఎస్పీ సునీల్ షరాన్, డి ఆర్ ఓ రాము నాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో వినాయక చవితి ఉత్సవాలు, విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలనీ తెలిపారు. 2024, 2025 సంవత్సరాల్లో చేపట్టిన విధంగానే ఈ సంవత్సరం గణేష్ ఉత్సవాలు, నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నందున గత అనుభవాలను పరిగణనలోకి తీసుకుని మరింత సమర్థవంతంగా ఏర్పాట్లును చేయాలని సూచించారు. సెప్టెంబర్ 14 న వినాయక చవితి ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో నిమజ్జన కార్యక్రమాలు జరగనున్నాయని తెలిపారు. ఉత్సవాలు, నిమజ్జన తేదీలు ముందుగానే ఖరారు చేసి, అన్ని శాఖల మధ్య సమన్వయం ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలు మట్టి వినాయక విగ్రహాలను వినియోగించేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఇటీవల కలెక్టరేట్ నుంచి 2,500 మట్టి విగ్రహాలను పంపిణీ చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, పర్యావరణహిత వినాయక చవితి నిర్వహణకు ప్రజలను ప్రోత్సహించాలని తెలిపారు. వినాయక చవితి సందర్భంగా రహదారుల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఆత్మకూరు బస్టాండ్ నుంచి చిన్న చెరువు వరకు నిమజ్జన ఊరేగింపులు జరిగే మార్గాల్లో ఉన్న గుంతలను ఆర్అండ్బీ, పంచాయతీరాజ్, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు వెంటనే పూడ్చి రహదారులను సురక్షితంగా సిద్ధం చేయాలని ఆదేశించారు. ఊరేగింపుల సమయంలో వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ భద్రతకు అత్యంత ప్రాధాన్యత నిమజ్జన, ఊరేగింపు మార్గాల్లో ఎక్కడా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అధికారులు ముందస్తుగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిమజ్జన కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని చిన్న చెరువు వద్ద ఐదు నిమజ్జన పాయింట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కేసీ కెనాల్ అధికారులతో సమన్వయం చేసుకుని నిమజ్జనానికి అవసరమైన స్థాయిలో నీటి మట్టాన్ని నిర్వహించాలని సూచించారు. నిమజ్జన కేంద్రాల వద్ద 24 గంటల లైటింగ్, పారిశుధ్యం, తాగునీరు, జనరేటర్లు, ఫైర్ సేఫ్టీ, అత్యవసర సేవలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా పెద్ద విగ్రహాల నిమజ్జనానికి నీరు సరిపోని ప్రాంతాల్లో అవసరాన్ని బట్టి తాత్కాలిక చెరువులు ఏర్పాటు చేసేందుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఈతగాళ్లు, పడవలు, లైఫ్ జాకెట్లు అందుబాటులో ఉంచాలనీ తెలిపారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని నిమజ్జన ప్రదేశాల వద్ద అవసరమైన సంఖ్యలో పుట్టీలు, పడవలు, శిక్షణ పొందిన ఈతగాళ్లు, లైఫ్ జాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అధికారులు 24/7 షిఫ్టుల వారీగా విధుల్లో అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఊరేగింపు మార్గాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఆర్టీసీ, రవాణా శాఖలు ముందుగానే రూట్ డైవర్షన్ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వినియోగించేందుకు మంచి కండిషన్‌లో ఉన్న క్రేన్లను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. వైద్య, అత్యవసర సేవలు సిద్ధంగా ఉండాలనీ నిమజ్జన ప్రదేశాల వద్ద 108, 104 అంబులెన్సులతో పాటు మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని, అత్యవసర వైద్య సేవలకు నంద్యాల జీజీహెచ్ ఆసుపత్రిని సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ఎన్నికల పనులు కూడా సమాంతరంగా పూర్తి చేయాలనీ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ స్టేషన్ల పరిశీలన, ఓటర్ల జాబితా తదితర పనులను గణేష్ ఉత్సవాల ఏర్పాట్లతో పాటు సమాంతరంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల విధులు, ఉత్సవాల ఏర్పాట్లలో ఎక్కడా జాప్యం లేకుండా శాఖల వారీగా బాధ్యతలు స్పష్టంగా కేటాయించి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ.. వినాయక చవితి ఉత్సవాలు విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లు శాంతిభద్రతలు, భద్రతా దిశగా చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, స్థానిక సమస్యల పరిష్కారం, రాబోయే పండుగలు, కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసు శాఖ పటిష్టమైన ముందస్తు కార్యాచరణ రూపొందించాలన్నారు. వినాయక చవితి సందర్భంగా ముందుగానే రూట్ మ్యాప్ సిద్ధం చేసి ట్రాఫిక్ మళ్లింపు పార్కింగ్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. విగ్రహాల సంఖ్య, నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించనున్న ప్రదేశాలు తదితర అంశాలపై సమగ్ర సమాచారాన్ని సేకరించి జిల్లా స్థాయికి నివేదించాలని తెలిపారు. సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి, ఎక్కడైనా ముందస్తుగా సమస్యలు లేదా భద్రతాపరమైన ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటే వాటిని ముందుగానే గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, అన్ని కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగేలా సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. వినాయక నిమజ్జనం సందర్భంగా అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాలు ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ ద్వారా పరిస్థితిలో పర్యవేక్షించాలన్నారు. జిల్లాలోని కొన్ని ప్రాంతాలు సున్నితమైన ప్రాంతాలుగా ఉన్నప్పటికీ ప్రజల సమైక్య సహకారం, పోలీసు శాఖ మరియు జిల్లా యంత్రాంగం సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. సమన్వయం, సంయమనం, సామాజిక బాధ్యతతో వ్యవహరించి శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో కలిసి కాలుష్యరహిత వినాయక చవితి పోస్టర్ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ మద్దులేటి స్వామినూతన ధర్మ కర్తల మండలి ఏర్పాటు.

**ధర్మ కర్తల మండలి చైర్మన్ గా ఉన్నం ఎల్ల నాగయ్య ఎన్నిక.**



**బేతంచెర్ల ఆగస్టు 22 ( నందిపత్రిక ).** నంద్యాల జిల్లా బేతంచర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామపరిధిలో వెలసిన ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రం శ్రీ మద్దిలేటి లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానంలో ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజ రయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన ధర్మకర్త మండలి సభ్యులను అభినందించి, వారి బాధ్యతలు ఎంతో కీలకమైనవని తెలిపారు. భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ, దేవస్థానం అభివృద్ధి, నిర్వహణ, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం దేవస్థాన ధర్మకర్త మండలి సభ్యులు సమావేశమై, ఉన్నం ఎల్ల నాగయ్యను ఏకగ్రీవంగా చైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ శ్రీ ఉన్నం ఎల్ల నాగయ్యకు ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.శ్రీ మద్దిలేటి లక్ష్మీ నరసింహా స్వామి ఆశీస్సులతో దేవస్థానం మరింత అభివృద్ధి చెందాలని,భక్తులకు అన్ని విధాలుగా మెరుగైన సేవలు అందించేలా ధర్మకర్త మండలి పనిచేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్త మండలి సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు.



# శేషా రెడ్డి సామాజిక ఆరోగ్య కేంద్రంలో అన్నదాన వితరణ.



**బేతంచెర్ల ఆగస్టు 22 ( నందిపత్రిక ).** లయన్స్ క్లబ్ ఆఫ్ బేతంచెర్ల 22-08-2026 శనివారం శేషారెడ్డి సామాజిక ఆరోగ్య కేంద్రం (ప్రభుత్వ ఆసుపత్రి) నందు,తంగెళ్ల మద్దిలేటి కుమారుడు తంగెళ్ల మధు సుధాకర్ జన్మదిన సందర్భంగా వారి సహకారంతో అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షుడు సూరా సుధాకర్ రెడ్డి, ఓంశాంతి బి.రమేష్, కమల్ భాష, శ్రీకాంత్,రాజు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగుల సమ్మె నోటీసు



**వెలుగోడు, ఆగస్టు 22 (నంది పత్రిక):** ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జేఏసీ పిలుపు మేరకు వెలుగోడు సామాజిక ఆరోగ్య ఆసుపత్రి నందు పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు శుక్రవారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సులోచనకు సమ్మె నోటీసు ఇచ్చారు.కాంట్రాక్ట్, పారామెడికల్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆగస్టు 21 నుంచి దశలవారీగా శాంతియుత నిరసనలు చేపడుతున్నట్లు తెలిపారు.కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, అప్పటివరకు పూర్తి వేతనాలు చెల్లించాలని, ఈపీఎఫ్, హెల్త్ కార్డులు, అనారోగ్య సెలవులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలపై చర్చలు జరపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ ఉద్యోగులు జె ముర్తుజావలి, ఇఫ్రేము, పావని, శ్రీనివాసులు, గుణవతి, ఉజ్వల, ధనుజ, సుజాత, బిందు, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బేతంచెర్ల నగర పంచాయితీ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర.

**బేతంచెర్ల ఆగస్టు 22 ( నందిపత్రిక ).** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛతే ధ్యేయంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమం స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర (ఎస్ఎ.ఎస్ఎ). ఈకార్యక్రమంలో భాగంగా బేతంచర్ల నగర పంచాయతీ కార్యాలయం నందు హెల్త్య స్కూల్స్ - హెల్త్య ఆంధ్ర అనే థీమ్ తో కార్యక్రమంను బేతంచెర్ల నగర పంచాయితీ కమీషనర్ హరి ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం నాడు నిర్వహించారు.ఇందులో భాగంగా నగర పంచాయతీ కార్యాలయాన్ని శుభ్రం చేయడం జరిగింది.



# నంద్యాల ఆర్.ఆర్.ఎస్., మార్కెట్ యార్డ్‌లను తక్షణమే కాపాడాలి!





### శాస్త్రవేత్తల ల్యాబ్‌లలో పాలన ఏంటి? కలెక్టరేట్‌ను వెంటనే బయటకు తరలించాలి.
### ఇది నాయకుల పోరాటం కాదు.. ప్రతి ఒక్కరి ఆహార భద్రత సమస్య!
### అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్

**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 22 ( నంది పత్రిక )** నూనెపల్లె మార్కెట్ యార్డును సందర్శించిన ఐక్యవేదిక నాయకులు యార్డులో జరుగుతున్న పశువుల సంతలో రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించిన నాయకులు రైతన్నల నోట్లో మట్టికొడుతూ, ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి ప్రభుత్వం నడుపుతున్న వ్యాపార, రాజకీయ ధోరణులపై అఖిలపక్ష ఐక్యవేదిక తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నూనెపల్లె మార్కెట్ యార్డు పరిరక్షణ, 125 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం నుండి తాత్కాలిక కలెక్టరేట్‌ను తక్షణమే ఖాళీ చేయించాలని డిమాండ్ చేస్తూ గత రెండు రోజులుగా నంద్యాల పట్టణంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టిన అఖిలపక్ష ఐక్యవేదిక నేతలు శనివారం నూనెపల్లె మార్కెట్ యార్డ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా యార్డులో జరిగిన పశువుల సంతకు విచ్చేసిన వేలాది మంది రైతులు, వ్యాపారులు మరియు ప్రజలను నేరుగా కలుసుకొని ప్రభుత్వ ప్రజావ్యతిరేక నిర్ణయాలను విడమరిచి చెప్పారు. ఈ సందర్భన సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ... "రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర దక్కేలా చేయడం, దళారీల మోసాల నుండి కాపాడడం, ధాన్యానికి తక్కువ వడ్డీకే రుణాలు ఇప్పించడం కోసం ఎంతోమంది పెద్దల త్యాగాలు, కృషి ఫలితంగా ఈ మార్కెట్ యార్డ్ రూపుదిద్దుకుంది. యార్డ్ సిస్తు ద్వారా వచ్చే నిధులతో గ్రామాల్లో రోడ్లు, మౌలిక వసతులు కల్పించేవారు. కానీ నేడు పాలకుల నిర్లక్ష్యం వల్ల ఈ యార్డ్ నిర్వీర్యమైపోయింది. మార్కెట్ యార్డుకు చెందిన భూముల్లో కూడా రాజకీయ ప్రయోజనాల కోసం, అధికార టీడీపీ కార్యాలయానికి రెండు ఎకరాల విలువైన స్థలాన్ని కేటాయించడం దుర్మార్గమైన చర్య" అని మండిపడ్డారు. గతంలో ఎం.ఏం.సి. నిబంధనల ప్రకారం నంద్యాలలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ కోసం 8 ఎకరాల యార్డ్ స్థలాన్ని కోరితే, "మార్కెట్ యార్డ్ బ్రహ్మాండంగా పనిచేస్తోంది, స్థలం ఇవ్వలేం" అని అప్పటి కలెక్టర్ కోర్టులో అఫిడవిట్ వేశారు. కానీ నేడు అదే స్థలాన్ని పార్టీ కార్యాలయానికి ఎకరా వెయ్యి రూపాయలకు చొప్పున కేటాయిస్తూ "యార్డ్ నిర్వీర్యమైంది" అని నివేదికలివ్వడం పాలకుల, అధికారుల ద్వంద్వ నీతికి నిదర్శనం అని ఎండగట్టారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ద్వారా పప్పుధాన్యాలు, ఆయిల్ సీడ్స్ పరిశోధనల కోసం నిర్మించిన ఆర్ఆర్ఎస్ భవనాలను 'కేవలం ఏడాది కాలపరిమితి' అని చెప్పి కలెక్టరేట్ కోసం తీసుకున్నారు. నేడు 5 ఏళ్లు గడుస్తున్నా ఖాళీ చేయకపోగా... ఒంటె ఎడారిలో డేరాను ఆక్రమించినట్లు షెడ్లు, క్యాంటీన్లు, హాల్స్ కట్టుకుంటూ శాస్త్రవేత్తల ప్రయోగశాలలను, రీసెర్చ్‌ను సర్వనాశనం చేస్తున్నారని దుయ్యబట్టారు.

**కలెక్టరేట్‌ను తక్షణమే తరలించాలి:**

అర్.ఏ.అర్.ఎస్ భవనాల నుండి తాత్కాలిక కలెక్టరేట్‌ను వెంటనే ఖాళీ చేసి, వ్యవసాయ పరిశోధనలకు ఆ ప్రాంగణాన్ని పూర్తిస్థాయిలో అప్పగించాలి. అక్కడ జరుగుతున్న అక్రమ నిర్మాణాలను, ఆక్రమణలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. నూనెపల్లె మార్కెట్ యార్డ్‌లో పార్టీ ఆఫీస్ కోసం కేటాయించిన 2 ఎకరాల భూమిని తక్షణమే వెంటనే వెనక్కి తీసుకోవాలనీ, యార్డ్‌ను ఆధునీకరించి రైతుల అవసరాలకు అనుగుణంగా పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ప్రజల ఆహార భద్రతకు, రైతు సంక్షేమానికి వెన్నుముక లాంటి ఆర్.ఆర్.ఎస్., మార్కెట్ యార్డ్‌లను కాపాడుకోవడానికి ప్రజా ఉద్యమం ఉధృతం అవుతోంది. న్యాయశాఖ మంత్రి గారు ఈ ప్రాంత ప్రజలకు చేసిన ప్రమాణాన్ని నిలబెట్టుకోవాలి.

**ప్రజలు తిరగబడకముందే**

**ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి అని ఐక్యవేదిక నాయకులు హెచ్చరించారు.**

నంద్యాల ఆర్.ఆర్.ఎస్., మార్కెట్ యార్డ్ భూముల రక్షణ కోసం సిపిఐ, సిపిఎం, స్థానిక ప్రజా సంఘాలు, రైతు నాయకులు కలసికట్టుగా పోరాడుతుంటే... రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న వైఎస్సార్‌సీపీ నోరు మెదపకపోవడం దారుణం. అధికార టీడీపీ బహిరంగంగా రైతు ఆస్తులను ఆక్రమిస్తుంటే,ప్రతిపక్ష వైసిపి కనీసం ప్రశ్నించకపోవడం చూస్తుంటే అధికార,

ప్రతిపక్షాలు రెండూ లోపాయికారీగా కుమ్మక్కయ్యాయా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రజా ప్రయోజనాలను పక్కనపెట్టి, రైతాంగ పోరాటాల పట్ల బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న ప్రతిపక్షాల వైఖరిని ప్రజలు గమనిస్తున్నారు. ఇప్పటికైనా విపక్షాలు తమ మౌనాన్ని వీడి ఈ పోరాటంలో కలిసిరావాలి, లేకపోతే ప్రజల ముందు నిలదీత తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక కన్వీనర్ ఏరువ రామచంద్రారెడ్డి, రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి, ఎస్.డి.పి. ఐ నాయకులు ఏజెస్ హుస్సేన్, న్యూ డెమోక్రసీ పట్టణ నాయకులు చౌడప్ప, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు సోమన్న, విశ్రాంత ప్రొఫెసర్ శివరాం రెడ్డి, మున్సిపల్ కార్మిక సంఘ నాయకులు షణ్ముఖరావు, పట్నం రాముడు, రాఘవేంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మిస్టర్ సౌత్ ఇండియా పోటీల్లో వెలుగోడు యువకుడు జబీవుల్లా ప్రతిభ.




**వెలుగోడు, ఆగస్టు 22 (నంది పత్రిక):** కర్ణాటకలోని బెంగళూరులో నిర్వహించిన సౌత్ ఇండియా స్థాయి బాడీబిల్డింగ్ పోటీల్లో వెలుగోడు పట్టణానికి చెందిన ఎస్. జబీవుల్లా అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.ట్రూ లైఫ్ సప్లిమెంట్స్ సమర్పణలో, సాయి క్లాసిక్ – 2026 ఆధ్వర్యంలో ఆగస్టు 21న బెంగళూరులోని వైట్‌ఫీల్డ్‌లో 'మిస్టర్ బెంగళూరు అండ్ సౌత్ ఇండియా బాడీబిల్డింగ్ కాంపిటీషన్' నిర్వహించారు. ఈ పోటీలలో సబ్ జూనియర్ విభాగంలో (చెస్ట్ నంబర్ 203) పాల్గొన్న జబీవుల్లా 6వ స్థానంలో నిలిచారు. ప్రతిభ చాటిన ఆయనకు నిర్వాహకులు మెడల్‌తో పాటు ప్రశంసా పత్రాన్ని (పార్టిసిపేషన్ సర్టిఫికేట్) అందజేశారు. స్థానిక 'ఐరన్ క్లబ్ ఫిట్‌నెస్ జిమ్'లో శిక్షణ పొందుతున్న జబీవుల్లా క్రమశిక్షణ, కఠోర శ్రమతోనే ఈ విజయాన్ని సాధించారని జిమ్ నిర్వాహకులు సాదిక్ తెలిపారు. సౌత్ ఇండియా స్థాయిలో ప్రతిభ చూపి వెలుగోడుకు పేరు ప్రఖ్యాతులు తెచ్చిన జబీవుల్లాను జిమ్ నిర్వాహకులు, క్రీడాభిమానులు మరియు గ్రామస్థులు అభినందించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# పల్లె సంస్కృతి జానపద కళలను కాపాడుకోవాలి

### గురుకుల ప్రిన్సిపాల్ బొల్లా స్రవంతి



**పటాన్ చెరు, ఆగస్టు 22,** పటాన్ చెరు మండలంలోని చిన్న కంచర్ల గ్రామంలో గల బీసీ గురుకుల, మహాత్మ జ్యోతిబాపూలే, గురుకుల పాఠశాల కళాశాలలో విద్యార్థులు తెలుగు జట్టు కృత్యంలో భాగంగా ప్రపంచం జానపద దినోత్సవం, పురస్కరించుకొని గ్రామాలలోని సాంప్రదాయం సంస్కృతి, వేడుకలు, క్రీడా వినోదాల గురించి వివిధ వేషధారణలతో గ్రామంలో జరిగే వేడుకల గురించి, సంస్కృతి గురించి కళారూపంలో ప్రదర్శించారు. కార్యక్ర మానికి ముఖ్య అతిధి గురుకుల ప్రిన్సిపాల్ బొల్లా స్రవంతి, ఏటీపీ అనిల్ కుమార్, రేఖ లక్ష్మి, అధ్యాపకులు దేవయ్య,హుస్సేన్, రాజస్వామి,పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ స్రవంతి మాట్లాడుతూ.. గ్రామీణ ఉండే ప్రాంతాలలో ఆటలు పాటలు ఈ రోజుల్లో దాదాపుగా కనుమరుగైనాయి. ఈ నేపథ్యంలో శారీరక, మానసిక వికాసానికి దోహదపడే ఆటలు, వినోదాల గురించి, విద్యార్థి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఆటపాటలు మన సంస్కృతిలో భాగమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు, దేవులపల్లి రమేశ్, విజయ్ కుమార్, నాగరాజు, నగేష్, విద్యార్థులు, సాయికిరణ్, శివ సాయి రెడ్డి, మణీత్, దిలీప్, అనిల్, గణేష్, రామ్ చరణ్, యోగేష్,లక్ష్మణ్, అరవింద్, షాద్రాక్, పాల్గొన్నారు.

# కెజిబివి స్కూల్ నందు జ్ఞాన జ్యోతి ట్రైనింగ్

### - సిడిపిఓ మంగవల్లి




**కొత్తపల్లి – నంది పత్రిక :** పిల్లల భవిష్యత్తు ప్రణాళికలు వేయడానికి జ్ఞాన జ్యోతి ట్రైనింగ్ ఎంతగానో ఉపయోగపడుతుందాని,సిడిపిఓ మంగవల్లి అన్నారు శనివారం మండల కేంద్రంలోని కేజీబీవీ స్కూల్ నందు ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగేశ్వరమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి ట్రైనింగ్ వల్ల ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరిలో 21 రకాల వైకల్యాలను గుర్తించి అభివృద్ధిలో లోపాలను గుర్తించి, పిల్లల భవిష్యత్తు ప్రణాళికలు వేయడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. అంగన్వాడి కార్యకర్తల కు అవసరాలు కలిగిన పిల్లలు వారి యొక్క హక్కులు, వారికి ఇవ్వాల్సిన ప్రోత్సాహం, అలా వారిలో ప్రత్యేక అవసరాలు అందించినట్లయితే వారు కూడా అందరితో పాటు సమానంగా సమాజంలో అందరితోపాటు మెలగడానికి ఇవ్వవలసిన ప్రోత్సాహక , ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు ఈ కార్యక్రమానికి కుమారి, డి ఆర్ పి లు , శివశంకర్, రషీద్ హుస్సేన్, అంగనవాడి కార్యకర్తలు అందరూ పాల్గొనడం జరిగింది

# నంద్యాల జిల్లాస్థాయి చెస్ పోటీలు ప్రారంభం

### ప్రారంభించిన నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ
### 12 వివిధ వయసు కేటగిరీలలో వేరు వేరు గా పోటీలు
### వేదిక: ఎన్జీవోస్ కాలనీ లో ఉన్న అచీవర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల




**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 22 ( నంది పత్రిక )** నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఎన్ ఆర్ జి చెస్ అకాడమీ నిర్వహణలో శనివారం నంద్యాల ఎన్జీవోస్ కాలనీలో ఉన్న అచీవర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు జిల్లా స్థాయి చెస్ పోటీలు నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షుడు డాక్టర్ రవి కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో పాల్గొనడం చాలా అవసరమన్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి, సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి చదువుతోపాటు కళలు,క్రీడలు దోహదం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న అచీవర్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మానస మాట్లాడుతూ చదరంగం క్రీడ మేధో శక్తిని,ఏకాగ్రతను ఇనుమడింప చేస్తుందని అన్నారు. జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామ సుబ్బా రెడ్డి మాట్లాడుతూ ఈ పోటీలు 12 వివిధ వయసు విభాగాల్లో వేరు వేరుగా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ పోటీల లో ప్రతిభ కనబరిచిన వారికి ఒక్కొక్క క్యాటగిరి లో 10 ప్రైజ్ ల చొప్పున మొత్తం 120 ప్రైజ్ లను ఇవ్వడం జరుగుతుందన్నారు. అచీవర్స్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీని వాస్ టోర్నమెంట్ కోఆర్డినేటర్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో లయన్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సందీప్, మేడా చంద్రశేఖర్, పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ ఈశ్వర్,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మానస, పాఠశాల ప్రిన్సిపల్ లావణ్య, చెస్ సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి, సంయుక్త కార్యదర్శి రాజా రమేష్ చక్రవర్తి, వ్యాయామ ఉపాధ్యాయుడు వంశీ, టోర్నమెంట్ ఆర్గనైజర్ అరుణ్ కుమార్, ఆర్బిటర్స్ మహేష్ మాలిక్ సురేష్ జయంత్ మాధవి రమ్య మణికుమార్,200 మంది చెస్ క్రీడాకారులు, కోచ్ లు క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కుందూ నదిలో నిలచిపోయిన నీటి సరఫరా



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 22:** కుందూ నదికి నీటి సరఫరాను శనివారం నిలిపివేశారు. బానగచెర్ల లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా వచ్చిన నీటితో బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంత జూటూరు వద్దనున్న పిక్ అప్ ఆనకట్ట నుండి నాలుగు రోజుల నుండి కుందూ నదికి నీళ్లు వదిలారు. తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కుందూ నది నుండి ఉయ్యాలవాడ మండలం వరకు నీళు వదిలారు. కుందు పరివాహక ప్రాంతాలలో వరిని సాగు చేసిన రైతులందరూ విద్యుత్ మోటార్ల ద్వారా తమ పొలాలకు నీళ్లు పారించుకున్నారు. అయితే కుందూనది ద్వారా వదిలిన నీరు రాజోలి ఆనకట్టవరకూ చేరుకోవడంతో కేసీ అధికారులు కుందూ నదికి నీటి సరఫరాను నిలిపివేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

# పరిశుభ్రత అందరి బాధ్యతః ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు




### పరిశుభ్ర నగరంగా తిరుపతిని నిలుపుదాంః అదనపు కమిషనర్ శారదా దేవి

**తిరుపతి బ్యూరో చీఫ్ ఆగస్టు 22 నంది పత్రిక** తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. పారిశుద్ధ కార్మికులు చేస్తున్న సేవ ఎనలేనిదని ఆయన అన్నారు. శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర లో భాగంగా రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాలను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్పోరేషన్ అధికారులు శుభ్రపరిచారు. స్వచ్ఛాంధ్రకు కట్టుబడి పరిశుభ్రతలో భాగస్వాములవుతామని ప్రమాణం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర సాధనే లక్ష్యంగా పని చేస్తున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఇంటిని ఎలా పరిశుభ్రంగా ఉంచుకుంటామో అలాగే నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. నిత్యం నగరానికి వచ్చే వేలాది మంది భక్తులకు అసౌకర్యం కలగకుండా పారిశుద్ధ్య పనులు చేస్తున్న కార్మికుల సేవ ఎనలేనిదని ఆయన చెప్పారు.



నగరంలో మూడు షిఫ్టుల్లో పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తున్నారని ఆయన తెలిపారు. చెత్తా చెదారాన్ని ఎక్కడ పడితే



అక్కడ ప్రజలు పడవేయరాదని అదనపు కమిషనర్ శారదా దేవి కోరారు.

పరిశుభ్ర తిరుపతి సాధనలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రతి నెలా మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్రలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, రాష్ట్ర గ్రీన్, బ్యూటిఫికేషన్ ఛైర్ పర్సన్ సుగుణమ్మ, రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పోరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం, మాజీ డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, మాజీ కార్పొరేటర్ ఎస్కే బాబు, హెల్త్ ఆఫీషర్ డాక్టర్ యువ అన్వేష్, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్ , ఆర్ ఓ లు సేతు మాధవ్, రవి, డిఈలు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్-2026 వినతులు, అభ్యంతరాల పరిష్కారంపై క్షేత్రస్థాయి తనిఖీ





## తిరుపతి జీవ కోన, బైరాగి పట్టేడ, పేరూరు సచివాలయా లలో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో చీఫ్ ఆగష్టు 22 నంది పత్రిక :** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ( ఎస్ ఐ ఆర్2026) ప్రక్రియలో భాగంగా వినతులు, అభ్యంతరాల పరిష్కారంపై క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఆకస్మికంగా పరిశీలించారు. శనివారం తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో గల తిరుపతి అర్బన్ జీవకోన, బైరాగి పట్టేడ, తిరుపతి రూరల్ పేరూరు సచివాలయాలలో నిర్వహిస్తున్న ఎస్ ఐ ఆర్2026 ప్రక్రియను

**తిరుపతి మున్సిపల్ కమీషనర్ ఎమ్. జయకృష్ణ తో కలసి తనిఖీ చేశారు.** ఈ సందర్భంగా గ్రామ వార్డు సచివాలయాలలో విధులు నిర్వహిస్తున్న బి ఎల్ ఓ (బూత్ లెవల్ అధికారులు), బి ఎల్ ఎ లు మరియు ఇతర సిబ్బంది హాజరు, వారికి కేటాయించిన విధులు, ఇప్పటివరకు పూర్తి చేసిన పనుల వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో గుర్తించిన నో-మ్యాపింగ్ కేసులు, అనమలీస్ కేసులు తదితర వివరాలను పరిశీలించి, కేసుల వారీగా పురోగతిని సమీక్షించారు. 2002 ఓటర్ల జాబితాతో ప్రస్తుత ఓటర్ల వివరాల మ్యాపింగ్ ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. మ్యాపింగ్ సాధ్యం కాని కేసుల్లో సంబంధిత ఓటర్ల నుంచి నిబంధనల ప్రకారం అవసరమైన ఆధారాలను సేకరించి, బి ఎల్ ఓ క్షేత్రస్థాయి విచారణ అనంతరం సంబంధిత వివరాలను రికార్డుల్లో నమోదు చేసి, నిర్ణీత విధానంలో ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. పేరు, ఇంటిపేరు, సంబంధం, జనన తేదీ తదితర వివరాల్లో వ్యత్యాసాల కారణంగా ఏర్పడిన అనమలీస్ కేసులను క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. ఒకే కుటుంబానికి చెందిన సభ్యుల వివరాల్లో వయస్సు లేదా ఇతర డేటాలో వ్యత్యాసాలు ఉంటే, సంబంధిత ధ్రువ పత్రాలను పరిశీలించి నిబంధనల మేరకు సవరణలు చేపట్టాలని తెలిపారు. తల్లిదండ్రులు మరణించిన కేసులు, వయస్సు లేదా జనన సంవత్సరానికి సంబంధించిన ప్రత్యేక కేసులు వంటి వాటిలో అవసరమైన డిక్లరేషన్లు, ధ్రువపత్రాలు, విచారణ వివరాలను సక్రమంగా నమోదు చేయాలని, ప్రతి కేసుకు సంబంధించిన పత్రాలను భద్రపరచి, బి ఎల్ ఓ మరియు ఏ ఈ ఆర్ ఓ స్థాయిలో చేపట్టిన విచారణకు సంబంధించిన రికార్డులు స్పష్టంగా ఉండేలా చూడాలన్నారు. ఎస్ ఐ ఆర్2026 ప్రక్రియపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఓటర్ల వివరాల మ్యాపింగ్ ఎందుకు నిర్వహిస్తున్నారో, పేరు లేదా ఇతర వివరాల్లో ఏమైనా తప్పులు ఉంటే వాటిని ఎలా సరిచేసుకోవచ్చో ప్రజలకు వివరించాలని బి ఎల్ ఓ బి ఎల్ ఎ లను ఆదేశించారు. ప్రజల నుంచి అవసరమైన ఆధారాలను స్వీకరించి, వారి సమస్యలను నిబంధనల మేరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు వేర్వేరు పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఉండకుండా, అర్హత మరియు నివాస వివరాల ఆధారంగా ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా మ్యాపింగ్ ప్రక్రియలో పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. వలస వెళ్లిన ఓటర్ల వివరాలను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హులైన వారి ఓటు హక్కు నిరంతరంగా కొనసాగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు.

ఎస్ ఐ ఆర్2026లో గుర్తించిన ప్రతి నో-మ్యాపింగ్, అనమలీస్ కేసును నిర్లక్ష్యం చేయకుండా కేసు వారీగా విచారణ, ఆధారాల పరిశీలన, రికార్డు నిర్వహణ మరియు ఆన్‌లైన్ అప్‌లోడింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పెండింగ్ కేసులు లేకుండా నిర్ణీత గడువులో పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

**అనంతరం ఓటరుతో ప్రత్యక్షంగా వీడియో కాల్ ద్వారా మాట్లాడారు.** ఈ కార్యక్రమం లో తిరుపతి డిప్యూటీ మున్సిపల్ కమీషనర్ అమరయ్య, ట్రైని డిప్యూటీ కలెక్టర్ గీతాంజలి,తిరుపతి అర్బన్ రూరల్ తహసీల్దార్లు సురేష్ బాబు, జనార్ధన్, సంబంధిత ఎన్నికల అధికారులు, బి ఎల్ ఓ బి ఎల్ఏ లు, గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నంద్యాలలో ప్రధమ రాయలసీమ జోనల్ తైక్వాండో పోటీలు ప్రారంభం

### రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో నిర్వహణ పోటీలు ప్రారంభించిన కర్నూలు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ



**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 22 ( నంది పత్రిక )** ఉమ్మడి కర్నూలు జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నంద్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎల్. టి . చంద్రమౌళి, జిల్లా కార్యదర్శి సర్దార్ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రధమ రాయలసీమ జోనల్ స్థాయి తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ క్రీడా పోటీలను ఉమ్మడి కర్నూలు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ మాజీ చైర్మన్, అంతర్జాతీయ లయన్స్ సంస్థ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ, టోర్నమెంట్ స్పాన్సర్ ఎం.బి.టీ. బాబు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ లో తైక్వాండో క్రీడ ఒలింపిక్స్ లో గుర్తింపు పొందిన క్రీడ అన్నారు. తైక్వాండో క్రీడ విద్యార్థుల శారీరక ధారుఢ్యాన్ని పెంచి, ఆత్మవిశ్వాసాన్ని ఇనుమడింప చేస్తుందని అన్నారు. ఎం.బి.టీ. బాబు మాట్లాడుతూ తైక్వాండో క్రీడ ను బాలికలు ఆత్మ రక్షణ కోసం తప్పకుండా నేర్చుకోవాలి అన్నారు. తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి చంద్ర మౌళి మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం విజేతలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. తైక్వాండో శిక్షణ పలు పాఠశాలలలో కోచ్ లు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డాక్టర్ రవి కృష్ణ తోపాటు ఎం.బి.టీ.బాబు, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సందీప్,మేడా చంద్రశేఖర్ రాష్ట్ర అసోసియేషన్ కార్యదర్శి చంద్రమౌళి,జఖీ వుల్లా, అబ్దుల్లా, తైక్వాండో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సర్దార్, కోచ్ లు మహబూబ్ భాష, బాలకృష్ణ,షానవాజ్, 200 మంది పైగా క్రీడాకారులు పాల్గొన్నారు.

# నూనెపల్లి పురపాలక ఉన్నత పాఠశాలలో ఘనంగా 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ నంద్యాల' కార్యక్రమం

### ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటిన రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

### పరిశుభ్రమైన, పచ్చని నగర నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు



**నంద్యాల సిటీ బ్యూరో ఆగష్టు 22 ( నంది పత్రిక )** నంద్యాల పురపాలక సంఘం మరియు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో నూనెపల్లిలోని పురపాలక ఉన్నత పాఠశాల (మున్సిపల్ హైస్కూల్) ప్రాంగణంలో 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ నంద్యాల' కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా మంత్రి ఫరూక్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి, స్వచ్ఛతా కార్యక్రమాలను పరిశీలించారు. అనంతరం మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు . రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా "పరిశుభ్రమైన నగరాలు – పచ్చని పల్లెలు" లక్ష్యంగా 'స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర' ఉద్యమం ముందుకు సాగుతోందని తెలిపారు . పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు స్వచ్ఛత, మొక్కల పెంపకంపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని, మనమందరం కలిసి పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన నంద్యాలను నిర్మించుకోవాలని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, మెప్మా పీడీ వెంకట దాసు, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, ఉర్దూ డిఐ అస్మద్దీన్, మాజీ కౌన్సిలర్లు వాకా శివశంకర్ యాదవ్ , మిద్దె ఉసేని, సుంకన్న, గుద్దేటి వెంకటేశ్వర్లు , బ్యాంకు తిమ్మయ్య , జెపి , సాయిరాం రాయల్ , తోటరామయ్య, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి , పద్మావతి ఉపాధ్యాయులు శాంత కుమారి , మూబినా, నాగరాజు, భరత్ రెడ్డి, ఆదిశేషయ్య మరియు మున్సిపల్ అధికారులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు , ప్రజాప్రతినిధులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమరావతి ఛాంపియన్ షిప్ - 2026 ఏర్పాట్లు పరిశీలించిన శాప్ చైర్మన్ రవి నాయుడు , కమిషనర్ ఎం. జయకృష్ణ.



**తిరుపతి బ్యూరో చీఫ్ ఆగస్టు 22 నంది పత్రిక** ఆగస్ట్ 24 నుంచి 27వ తేదీ వరకు తిరుపతి వేదికగా నిర్వహించనున్న అమరావతి ఛాంపియన్‌షిప్2026 రాష్ట్రస్థాయి పోటీలకు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను శాప్ చైర్మన్ రవి నాయుడు, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. స్పోర్ట్స్ నిర్వహించనున్న అన్ని క్రీడా మైదానాలు, క్రీడాకారులకు కల్పించాల్సిన సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. క్రీడా పోటీలకు హాజరయ్యే క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను అధికారులు, సిబ్బంది సమన్వయంతో, పకడ్బందీగా పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సమర్థవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఏర్పాట్లలో ఎవ్వరికీ ఎటువంటి ఇబ్బంది కలగకుండా చక్కగా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వీరి వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మున్సిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ , డి.ఈ మధు , శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, శాప్ అధికారులు, తదితరులు ఉన్నారు.



# రైతు వ్యతిరేకి కూటమి ప్రభుత్వం





## వెలుగోడు రిజర్వాయర్ ను ముట్టడించి తీరుతాం మాజీ ఎమ్మెల్యే చక్రపాణి రెడ్డి

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 22:** రైతు ప్రయోజనాల కోసం ఈ నెల ఆఖరుకు వెలుగోడు రిజర్వాయర్ ను, బానకచర్లను ముట్టడించి తీరుతామని శ్రీశైలం నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు శిల్పా చక్రపాణి ప్రకటించారు. ఇందుకు సంబంధించి రైతులను చైతన్యవంతులను చేసేందుకుగాను శనివారం బండి ఆత్మకూరు మండలంలో శిల్పా పర్యటించారు. ముందుగా ఈర్నపాడు గ్రామంలో శిల్పా పర్యటించి తెలుగంగ కాలువ కింద రైతులు వేసుకున్న పంట పొలాలను పరిశీలించారు. ఇప్పటికే పెట్టుబడుల రూపంలో రైతులు వరి సాగుకు గాను వేలాది రూపాయలను ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. మరో రెండు రోజుల్లో నీళ్లు పొలాలకు అందకపోతే రైతులు దారుణంగా దెబ్బతీసే పరిస్థితులు నెలకొంటాయని అన్నారు. రైతు సంక్షేమం అంటూ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రైతు వ్యతిరేకి ప్రభుత్వంగా మారిపోయిందని అన్నారు. ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకొని కనీసం ఖరీఫ్ సీజన్ లో కూడా నీళ్లు ఇవ్వలేని కూటమి ప్రభుత్వం దుర్మార్గమైన పాలన కొనసాగిస్తుందని అన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో వెలుగోడు రిజర్వాయర్ లో మూడు టీఎంసీల నీళ్లు ఉన్న, తెలుగంగ కాలువ ద్వారా రైతులకు నీళ్లు ఇప్పించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని అన్నారు. వేసుకున్న పంటలు ఎండిపోతున్నాయి, మా గొంతులు తడపండి మహాప్రభో! అని మొత్తుకుంటున్న ప్రభుత్వం కనికరించడం లేదని అన్నారు. తాము ఎక్కడ ఆందోళన చేపడతామని భయపడి నేడు పోతిరెడ్డిపాడు నుండి 7వేల క్యూసెక్కుల నీటిని వెలుగోడు రిజర్వాయర్కు మళ్లిస్తున్నారని అన్నారు. రైతుల విషయంలో అన్యాయం చేస్తూ మొద్దు నిద్రపోతున్న ప్రభుత్వాన్ని నిద్ర లేపుతామని అన్నారు. సోమవారం నాడు రైతులతో కలిసి పోతిరెడ్డిపాడును సందర్శిస్తామని శిల్పా ప్రకటించారు.

**ఓట్ల కోసం రాలేదు** శనివారం మధ్యాహ్నం లింగాపురంలో జరిగిన రైతుల సమావేశంలో శిల్పా మాట్లాడుతూ తాను ఓట్లు అడిగేందుకు గ్రామానికి రాలేదని అన్నారు. సాగునీటి కోసం రైతులు పడుతున్న కష్టాలు చూసి వారిని చైతన్య పరిచి నిరసన కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వం మెడలు వంచాలన్న ఉద్దేశంతో గ్రామాలను సందర్శించడం జరుగుతుందని అన్నారు. గ్రామాలను సందర్శిస్తున్న ఎమ్మెల్యే మంత్రులను నీళ్ల విషయంపై రైతులు నిలదీయాలని పిలుపునిచ్చారు. శ్రీశైలం డ్యాం లో 180 టీఎంసీల నీళ్లు ఉన్నప్పటికీ, రైతులకు ఎందుకు నీళ్లు ఇవ్వలేకపోతున్నారో నాయకులు సమాధానం చెప్పాలని శిల్పా పేర్కొన్నారు. వెలుగోడు రిజర్వాయర్ లో ఆరు టీఎంసీల నీళ్లు ఉన్నప్పటికీ తెలుగు గంగ కాలువకు ఎందుకు నీళ్లు వదలడం లేదని శిల్ప ప్రశ్నించారు. రైతుల విషయంలో ప్రభుత్వం కళ్లు తెరవకపోతే వ్యవసాయ రంగం, ఆహార భద్రత పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని శిల్ప హెచ్చరించారు. రైతులు నీళ్ల కోసం పడుతున్న ఇబ్బందులను గుర్తించి అందరిని సమైక్యపరిచి రిజర్వాయర్లను ముట్టడించి, తమ ఆందోళనను తెలియజేస్తామని శిల్పా పేరు కొన్నారు. అనంతరం సాయంత్రం పార్నపల్లి గ్రామంలో జరిగిన సమావేశంలో శిల్పా చక్రపాణి రెడ్డి పాల్గొని రైతులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు సంజీవరెడ్డి, సంత జుటూరు,పెద్దదేవ లాపురం, నారాయణపురం, చిన్నదేవలాపురం, జిసి పాలెం,ఈర్నపాడు, కడమల కాలువ, గ్రామాలకు చెందిన వైసిపి కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

**ఎల్లినో ప్రభావంతో రైతులకు కష్టాలు** ఎల్లినో ప్రభావం కారణంగా కర్నూలు కడప కాలువ రైతులతోపాటు తెలుగు గంగ కాలువ కింద ఉన్న ఆయకట్టు రైతులకు కష్టాలు మొదలయ్యాయి. దశాబ్దాల కాలం నుండి కర్నూలు కడప కాలువలు కింద తోపాటు తెలుగు గంగ కాలువ కింద రైతులు ఖరీఫ్ రబీ సీజన్లో రెండు కార్లు పుష్కలంగా వరిని సాగు చేస్తూ ఉన్నారు, గత రెండు సంవత్సరాల కాలంలోనూ రైతులు వరిని సాగు చేసి అధికంగా దిగుబడులను పొందారు. పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఉష్ణోగ్రతల ప్రభావం కారణంగా, వర్షాలు ఆగిపోవడంతో పాటు వాతావరణం కూడా వేడెక్కుతున్న పరిస్థితులు నెలకొంటూ ఉన్నాయి. ఎల్నినో ప్రభావం కారణంగా కేసి, తెలుగు గంగ కాలువలకు నీటిని విడుదల చేసే పరిస్థితులు లేవని, రైతులు ఈ విషయాన్ని గుర్తించి ఆరుతడి పంటలు మాత్రమే వేసుకోవాలని, గత కొద్ది కాలం నుండి ప్రభుత్వము, జిల్లా కలెక్టర్ పదేపదే హెచ్చరిస్తున్నారు. శాస్త్రవేత్తల ద్వారా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఈ విషయంపై అవగాహన కల్పిస్తూనే ఉన్నారు. అయినప్పటికీ రైతులు మొండి ధైర్యంతో వరి సాగుకు పూనుకున్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో నిండుగా నిలువ ఉన్నాయని, తర్వాత అయినా కాలువకు నీళ్లు వదలక పోతారని రైతులు ఆశగా ఎదురుచూపులు చూడాల్సిన పరిస్థితిలు నెలకొంటూ ఉన్నాయి. తాగునీటి కోసం మాత్రమే నీటిని నిలువ చేస్తూ ఉన్నారన్న నగ్న సత్యాన్ని రైతులు గుర్తించడం లేదు. ఎల్లినో ప్రభావం ఇలాగే కొనసాగితే వచ్చే ఏడాది జూలై నాటికి కూడా వర్షాలు కురియకపోతే, సాగునీటి మాట అటు పక్కనపెడితే, తాగునీటి కోసం కూడా తంటాలు పడే దుర్భరమైన పరిస్థితులు కూడా నెలకొనే ప్రమాదం ఉంది. ఇప్పటికే తాగునీటి కోసం జిల్లాలో చాలా గ్రామాలు తల్లడిల్లి పోతూ ఉన్నాయి. ఈ విషయాన్ని గుర్తించిన అధికారులు బానకచర్ల లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సంత జూటూరు పికప్ ఆనకట్ట నుండి గత నాలుగు రోజుల నుండి 500 క్యూసెక్కుల నీటిని ఉయ్యాలవాడ మండలం వరకు వదలడం జరిగింది. ప్రస్తుతం ఆ నీరు రాజోలి ఆనకట్ట వరకు చేరడం జరిగింది. బానకచర్ల వద్ద నీటి సరఫరా నిలిచిపోవడంతో సంత జుట్టు పికప్ ఆనకట్ట నుండి కుందూ నదికి నీటి సరఫరాను అధికారులు శనివారం నిలిపివేశారు. రైతులు ఇప్పటికైనా తమ ప్రయత్నాలను విరమింపజేసుకొని, ఆరుతడి పంటల వైపు మొగ్గ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు అందించకుంటే కఠిన చర్యలు తీసుకుంటాం.



## హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్.

**తిరుపతి బ్యూరో చీఫ్ ఆగస్టు 22 నంది పత్రిక** నగరంలోని హోటల్స్ నందు ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు అందించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ హెచ్చరించారు. తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ ఐఏఎస్ గారి ఆదేశాల మేరకు శనివారం నగరంలోని పలు హోటల్స్ లో హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందుగా కపిల తీర్థం వద్దగల ~ా 2దీ హోటల్ ను తనిఖీ చేశారు. అందులో సరైన పారిశుధ్య నిర్వహణ లేకపోవడం, వారి హోటల్ లోని కాలువల్లో విచ్చలవిడిగా వ్యర్థాలను వేయడం వలన వెస్ట్ వాటర్ ప్రవాహనికి ఆటంకం కల్గి దుర్వాసన రావడం, హోటల్ నుండి వచ్చే వ్యర్థాల వలన మునిసిపల్ డ్రైనేజీ బ్లాక్ అవడం మరియు ఆహారపదార్థాలు నిలువవుంచే ఫ్రిజ్ తుప్పు పట్టి ఉండడం గమనించి మునిసిపల్ కార్పొరేషన్ చట్టం 1955 ను అనుసరించి వారికి పెనాలిటీ వేసి నోటీసులు జారీ చేశారు. అనంతరం రైల్వే స్టేషన్ ముందర వున్న హోటల్స్ ను ఆర్టీసీ బస్టాండ్ ముందున్న హోటల్స్ ను తనిఖీ చేశారు. అందులో పలు హోటల్స్ నందు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా కుళ్ళిపోయిన ఆలుగడ్డలు, క్యాబేజీ, క్యాలీఫ్లవర్, మరియు వండి మిగిలిన ఆహార పదార్థాలు ఫ్రిజ్లో సరైన ఉష్ణోగ్రత పాటించక నిలువ చేసి ఉండడం, హోటల్స్ నందు కుక్కలు, పిల్లులు తిరుగుతుండడం గుర్తించారు. అవి అపరిశుభ్రతను కలిగించి, ప్రజా వినియోగానికి పనికిరానివిగా గుర్తించారు. సదురు హోటల్ లలో రైల్వే స్టేషన్ వద్ద పూర్తిగా నాణ్యత ప్రమాణాలు పాటించని పంజాబీ దాబా, ఇతర ఫాస్ట్ ఫుడ్ హోటళ్ళను సీజ్ చేశారు. మరో నాలుగు హోటల్స్ పై ఫుడ్ సెఫ్టీ అధికారులు కేసులు పెట్టడం జరిగినది మొత్తంగా 500 కేజీల పాడైనా ఆహార పదార్థాలను స్వాధినం చేసుకున్నారు. మిగతా హోటల్స్ అన్నింటికీ లోపాలను సరి చేసుకోవలసిందిగా తెలియజేస్తూ నోటీసులు జారీ చేసి, పెనాల్టీ విధించారు. వారికి ఇచ్చిన గడువు లోపల వారి లోపాలను సరి చేయకపోయినట్లయితే తదుపరి నోటీసు ఇవ్వకుండానే హోటల్స్ సీజ్ చేస్తామని హెచ్చరించారు. తిరుపతి యాత్ర స్థలమైనందున భక్తులకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించేలా నిత్యం పర్యవేక్షణ చేయాలని కమిషనర్ ఎం. జయకృష్ణ ఆదేశాల మేరకు నగరంలో తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. త్వరలో స్వామివారి బ్రహ్మోత్సవాలు వున్నందున అనేకమంది యాత్రికులు ప్రతిరోజు దైవదర్శనానికి వచ్చి వారి తొందరలో ఏదో ఒక చోట తిని పోదాం అనుకుంటున్న సమయంలో యాత్రికులకు ఇలాంటి అనారోగ్యకరమైన ఆహార పదార్థాలను సరఫరా చేయడం పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరిశుభ్రమైన వాతావరణంలో భక్తులకు ఆహార పదార్థాలు అందించాలని తెలిపారు. వంట తయారీకి మంచి సరుకులు వినియోగించి కల్తీ లేని నూనెలు వినియోగించి నాణ్యమైన ఆహార పదార్థాలను వేడివేడిగా సరఫరా చేయవలసిందిగా ఆదేశించారు. గుర్తించిన లోపాలను వెంటనే సరిచేసి ప్రజలకు యాత్రికులకు నాణ్యమైన ఆహారపదార్థలు అందించాలని ఆదేశించారు. నగరంలో నాణ్యమైన ఆహార పదార్థాలు వినియోగం



విషయంలో ప్రజలకు అసౌకర్యాన్ని కలిగించిన హోటల్స్ పై కఠిన చర్యలు తీసుకొని వారి ట్రేడ్ లైసెన్స్ క్యాన్సిల్ చేసి మున్సిపల్ కార్పొరేషన్ చట్టం 1955 ననుసరించి చర్యలు తీసుకొన కనబడునని హెచ్చరించారు. తదుపరి కూడా రెగ్యులర్గా అన్ని హోటల్స్ నందు నాణ్యత పరిమాణాల విషయంలో రాజీ లేకుండా తనిఖీలు నిర్వహించడం,లోపాలు ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకొని యాత్రికులకు, ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించే విధంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే శిరీషాదేవి



**విజయవాడ బ్యూరో చీఫ్ ఆగస్టు 22 నంది పత్రిక** రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి శనివారం ఉదయం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే శిరీషాదేవి స్వామివారి సుప్రభాత సేవ అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీవారి దర్శనం చేసుకున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు, ముఖ్యంగా గిరిజన ప్రాంత ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండా లని శ్రీవారిని ప్రార్థించినట్లు వారు పేర్కొన్నారు. రంపచోడవరం నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని, గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు అందుబాటులోకి రావాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే శిరీషాదేవి తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చిన విషయం తెలుసుకున్న పలువురు భక్తులు ఆమెను కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఆలయ సంప్రదాయాల ప్రకారం అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆమె ఆలయం నుంచి బయలుదేరారు. గిరిజనుల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధికి మరింత శక్తితో పనిచేసేలా స్వామివారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించినట్లు ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది తెలిపారు.

## మాతా, శిశు మరణాలు సంపూర్ణ నిర్మూలనే లక్ష్యం.

### జన్మనిస్తూ తల్లి, జన్మిస్తూ శిశువు మరణించకూడదు.

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీప్ ఆగస్టు 22 నంది పత్రిక** జిల్లాలో మాతా, శిశు మరణాలు సంపూర్ణ నిర్మూలనే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వశిష్ట సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏప్రిల్ నుండి జులై, 2026 వరకు జిల్లాలో జరిగిన మాతృ, శిశు మరణాలపై వైద్య ఆరోగ్య శాఖ కమిటీ సభ్యులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జన్మనిస్తూ తల్లి మరణించకూడదు, జన్మిస్తూ శిశువు మరణించకూడదు అన్నారు. జిల్లాలో మాతా శిశు మరణాలు ఎట్టి పరిస్థితుల్లో జరగకూడదని, అదే లక్ష్యంతో చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదేశించారు. మాతా, శిశు మరణాలు సంభవించిన హాస్పిటల్స్ డాక్టర్లను జరగడానికి గల కారణాలు, దాని నివారణ చర్యలపై కమిటీ సభ్యులతో సమీక్షించారు. మాతా, మరణాలు శిశు మరణాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. వైద్యశాస్త్రంలో సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెంది ఉన్న ఆధునిక యుగములో ఇటువంటి మరణాలు సంభవించడం దురదృష్టకరమని ఆమె అన్నారు. స్త్రీలు గర్భం ధరించిన నాటి నుంచి ప్రసవం అయ్యేవరకు గర్భిణీలు తరచూ వైద్య పరీక్షలు చేయించుకొని, క్రమం తప్పకుండా మందులు వాడితే సాధ్యమైనంతవరకు ప్రమాదాల బారి నుండి బయటపడవచ్చు అని తెలియజేశారు. ప్రసూతి అనంతరం సక్రమంగా జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లయితే నూరు శాతం మాతృ మరణాలు నివారించవచ్చునని అన్నారు. ప్రసవ సమయాలలో మరణించిన వారి ఆరోగ్య పరిస్థితి, మరణానికి కారణాలను సంబంధిత డాక్టర్లు, సిబ్బందిని కమిటీ సమక్షంలో విచారించి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఇంచార్జి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ దేవ సుధాలక్ష్మి, డిసిహెచ్ఎస్ డాక్టర్ పి.సూర్యనారాయణ, చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ డాక్టర్ ప్రవీణ్, గైనకాలజిస్ట్ డాక్టర్ మాధవి కళ్యాణి, డాక్టర్ డి సుధాలక్ష్మి, ప్రైవేట్ హాస్పిటల్స్ డాక్టర్లు, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, ఆశాలు, ఏఎన్ఎం లు అంగన్వాడీ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.




# పరిశుభ్రమైన నగరాలు, పల్లెలతోనే స్వర్ణ ఆంధ్ర సాధ్యం





### స్వచ్ఛతను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలి

### మన ఇల్లుమన వీధిమన నగరం పరిశుభ్రంగా ఉంటేనే మన జిల్లా అభివృద్ధి చెందుతుంది

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం, బ్యూరో చీఫ్ ఆగస్టు 22, నంది పత్రిక** స్వచ్ఛత, పరిశుభ్రతతో కూడిన ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే "స్వర్ణ ఆంధ్రస్వచ్ఛ ఆంధ్ర" లక్ష్యమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. స్వర్ణ ఆంధ్రస్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా శనివారం భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీలోని మునిసిపల్ పార్కులో నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూస్వచ్ఛమైన నగరాలు, పరిశుభ్రమైన పల్లెలు ఏర్పడినప్పుడే రాష్ట్రం సమగ్ర అభివృద్ధి సాధించి స్వర్ణ ఆంధ్రప్రదేశ్గా రూపుదిద్దుకుంటుందని పేర్కొన్నారు. భీమవరం పట్టణాన్ని భవ్య భీమవరంగా అభివృద్ధి పరిచేందుకు అన్ని శాఖల సమన్వయంతో కృషి చేస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా పట్టణంలో 8 పార్కులను అభివృద్ధి చేసి సుందరీకారంగా తీర్చిదిద్దడం జరిగిందని అన్నారు. పట్టణంలోని ముఖ్య కూడళ్ళలలో ఆక్రమణలను తొలగించి ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేస్తున్నామని అన్నారు. మున్సిపల్ నిధులతో నగరాన్ని సుందరీక రించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర నిర్వహణకు సమాజంలో ప్రతి ఒక్కరిపై బాధ్యత ఉందని అన్నారు. సమాజం పట్ల బాధ్యత ఉన్న ప్రతి పౌరుడు, ఎన్నారైలు, స్థానిక అసోసియేషన్ వారు ముందుకు వచ్చి నగరాన్ని మరింత అభివృద్ధి చేయుటకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలో సీసీ కెమెరాల పరిరక్షణ ఏర్పాటుకు ప్రత్యేకంగా అభినందించారు. భీమవరం పట్టణంలో సామాన్యులు కు సైతం అందుబాటులో ఉండే విధంగా స్విమ్మింగ్ పూల్, ఇండోర్ స్టేడియం అందుబాటులోనికి తీసుకొచ్చే విధంగా తమ వంతు తప్పక కృషి చేస్తానని అన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు కూడా సమాజ సేవ వైపు దృష్టి సారించాలని పేర్కొన్నారు. భీమవరం పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు అన్ని శాఖల సమన్వయంతో అనునిత్యం ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నామని అన్నారు. వాహనదారులు తమ వాహనాలను నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే పార్కింగ్ చేసి ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలని తెలియజేశారు. వాహనాలను ఇష్టానుసారం బహిరంగ ప్రదేశాలలో ట్రాఫిక్ కు అంతరాయం కలిగే విధంగా పార్కింగ్ చేస్తే అట్టి వారిని గుర్తించి అపరాధ రుసుము విధించడంతోపాటు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజలందరూ తమ వంతు కర్తవ్యం గా ట్రాఫిక్కు నిబంధనలను తూచా తప్పక పాటించాలని అన్నారు. ప్రతి పౌరుడు తమ వంతు కర్తవ్యం గా ప్లాస్టిక్కు ను బహిష్కరించి నార, గుడ్డ సంచులను మాత్రమే వినియోగించి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని తెలియజేశారు. కాలువల్లో నిరుపయోగంగా ఉన్న గుర్రపు డెక్క ను సైతం రైతులకు ఉపయోగపడే విధంగా ఎరువులు తయారీ చేసి పర్యావరణ పరిరక్షణతో పాటు ఆర్థిక స్వావలంబన కల్పిస్తున్నామని అన్నారు. ప్లాస్టిక్ నియంత్రణ, పరిసరాల పరిశుభ్రత పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించే విధంగా అధికారులు ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. వీటిలో విద్యార్థులను, స్వచ్ఛంద సేవా సంస్థల ను భాగస్వాములను చేయాలని అన్నారు. పరిసరాలను పరిశు భ్రంగా ఉంచడం కేవలం మునిసిపల్ సిబ్బంది బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు తన పరిసరాల పరిశుభ్రతపై బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఇళ్లలో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను తడి, పొడి చెత్తగా వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా ప్రజలు సహకరించాలని కోరారు. పార్కులు, రహదారులు, కాలనీలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాల్లో నిరంతరం పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు మునిసిపల్ పార్కుల్లో పచ్చదనం పెంపొందించడంతో పాటు మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిశుభ్రతతోపాటు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ, నీటి వనరుల పరిరక్షణ, పరిసరాల్లో పచ్చదనం పెంపొందించడం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి వార్డు, ప్రతి గ్రామంలో ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛత కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు.ప్రజాప్రతినిధులు, అధికారులు, మునిసిపల్ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, మహిళా సంఘాలు, యువత సమష్టిగా భాగస్వాములు కావడం ద్వారా స్వచ్ఛత కార్యక్రమాలను విజయవంతం చేయవచ్చన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వయంగా స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొని పార్కు పరిసరాల్లో పరిశుభ్రత చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా పార్కు పరిసరాలను పరిశీలించి, పారిశుధ్య నిర్వహణ, చెత్త సేకరణ, పచ్చదనం తదితర అంశాలపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో భీమవరం రెవిన్యూ డివిజనల్ అధికారి, స్పెషల్ ఆఫీసర్ కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కే రామచంద్రారెడ్డి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఎ. రాంబాబు, పబ్లిక్ హెల్త్ అధికారి సోమశేఖర్, కాలనీ అసోసియేషన్ సభ్యులు రామారావు, కె. వెంకటరాజు, వార్డు సచివాలయ సిబ్బంది, మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, శానిటేషన్ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.





## శని, ఆదివారాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం.

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

**భీమవరం బ్యూరో చీఫ్ ఆగస్టు 22 నంది పత్రిక** ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని శనివారం, ఆదివారాల్లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శనివారం స్థానిక సెయింట్ మేరీస్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన "సర్" ప్రక్రియలో భాగంగా స్పెషల్ క్యాంపెయిన్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 22, 23 తేదీలలోనూ, 29, 30 తేదీల్లోను ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ జారి చేసిన నియమ నిబంధనలను తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని అన్నారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో సంబంధిత బూత్ లెవెల్ అధికారులు (బి.ఎల్.ఓ) ఆయా రోజుల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారని అన్నారు. ముసాయిదా ఓటరు జాబితా బి.ఎల్.ఓల వద్ద అందు బాటులో ఉందని అన్నారు. ఓటర్లు తమ ఓటు వివరాలను ముసాయిదా ఓటరు జాబితాలో పరిశీలించుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో కొత్తగా పేరు నమోదుచేసుకొనుటకు, వివరాల్లో మార్పులు, చేర్పులు, సవరణలు చేయుటకు సంబంధిత పోలింగ్ కేంద్రంలో బిఎల్ఓలను సంప్రదించి ఫారం 6, 7 లేదా 8 అందించవచ్చని తెలిపారు. ప్రతి ఓటరు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటును పదిలపరచుకోవాలని పేర్కొన్నారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమానికి వచ్చే వారికి స్పష్టమైన సమాచారం అందించాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భీమవరం ఆర్డీవో కే ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కే రామచంద్రారెడ్డి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఎ. రాంబాబు, ఎమ్మార్వో ఆర్. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.





# అనకాపల్లిలో ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం





## ఎస్పీ తుహిన్ సిన్హా ప్రశంసలు

**అనకాపల్లి (ఎ.కోడూరు), బ్యూరో చీఫ్ ఆగస్టు 22: నంది పత్రిక** కె.కోటపాడు మండలం, ఎ.కోడూరు గ్రామంలో నిర్వహించిన 'స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర' కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన అత్యంత శోభాయమానంగా, ప్రశాంత వాతావరణంలో ముగిసింది. హెలిప్యాడ్ వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రి కి జిల్లా యంత్రాంగం మరియు పోలీసు శాఖ తరపున ఘన స్వాగతం లభించింది. విశాఖ రేంజ్ ఐజీ గోపినాథ్ జట్టి, మరియు అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ముఖ్యమంత్రి ని మర్యాదపూర్వకంగా కలసి, సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు.

**పోలీసు సిబ్బందికి ఎస్పీ అభినందనలు:** ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రత్యక్ష పర్యవేక్షణలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఈ పర్యటనను అత్యంత క్రమశిక్షణతో, విజయవంతంగా నిర్వహించిన పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి ఎస్పీ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

**ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ** "ముఖ్యమంత్రి పర్యటన ప్రశాంతంగా, సురక్షితంగా ముగిసేందుకు అంకితభావంతో పనిచేసిన ప్రతీ పోలీసు అధికారికి, సిబ్బందికి నా హృదయపూర్వక అభినందనలు. మీ సమన్వయం, అప్రమత్తత, వృత్తిపరమైన క్రమశిక్షణ అనకాపల్లి జిల్లా పోలీసు శాఖ నిబద్ధతకు నిదర్శనం. విశేషంగా ఇతర జిల్లాల నుండి విధులకు హాజరై విశేష సేవలందించిన అధికారులకు, సిబ్బందికి నా ప్రత్యేక ధన్యవాదాలు."



# భారత ఉప రాష్ట్రపతి పర్యటన ఒక పండుగ వాతావరణంలో నిర్వహించి విజయవంతం చెయ్యాలి.





**కట్టుదిట్టమైన ఏర్పాట్లుతో పాటు పర్యటించే ప్రాంతాలన్ని సుందరవదనంగా తీర్చిదిద్దాలి.**

**రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి**

**భారత ఉప రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం, సమీక్షసమావేశంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి అధికారయంత్రంగానికి దిశానిర్దేశం ...**

**రాష్ట్ర ఐజిపి జి.వి.జి అశోక్ కుమార్, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్, జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ, కేంద్ర, రాష్ట్ర భద్రతా అధికారులు .**

**ఏలూరు/ముసునూరు, బ్యూరో చీఫ్ ఆగస్టు 22: నంది పత్రిక** ముసునూరు మండలం ముసునూరు గ్రామంలో శనివారం భారత ఉపరాష్ట్రపతి ఈనెల 24వ తేదీన ముసునూరు మండలంలో పలు కార్యక్రమాలలో పాల్గొననున్న దృష్ట్యా ఏర్పాట్లను రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఐజిపి జి.వి.జి అశోక్ కుమార్, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్, జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ, కేంద్ర, రాష్ట్ర భద్రతా అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా హెలిప్యాడు ఏర్పాటు చేసిన ప్రదేశం, బహిరంగ సభాస్థలి, వాహనాలు కాన్వాయ్ రూట్లను, తదితర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం గౌర్మెటు పాప్‌కార్నికా సంస్థ ఆవరణలో అధికారులతో మంత్రి కొలుసు పార్థసారథి సమీక్షించి, దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ మాట్లాడుతూ భారత ఉప రాష్ట్రపతి శ్రీ సి.పి.రాధాకృష్ణన్ ఈనెల 24వ తేదీ నూజివీడు నియోజకవర్గం ముసునూరు మండలం ముసునూరులోని గౌర్మెటు పాప్‌కార్నికా సంస్థ ఆధ్వర్యంలో నూతన పాప్‌కార్న్ సీడ్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర గవర్నరు శ్రీ ఎస్.అబ్దుల్ నజీర్ లు పాల్గొనే అవకాశం ఉందన్నారు. వీరితో పాటు పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, పలువురు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా పాప్‌కార్న్ ఉత్పత్తికి కృషిచేస్తున్న రైతులు, భాగస్వాములను ఉప రాష్ట్రపతి సన్మానిస్తారని తెలిపారు. ఉప రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్ల పనులను, రోడ్ల పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఉప రాష్ట్రపతి పర్యటించే ప్రదేశాలలో సుందరవదనంగా తీర్చిదిద్దాలని, అత్యంత ప్రముఖుల పర్యటన సందర్భంగా గౌర్మెటు పాప్‌కార్నికా సంస్థ ప్రతినిధులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ఎక్కడా కూడా చిన్న పొరపాట్లకు తావులేకుండా పక్కాగా ఏర్పాట్లు చెయ్యాలని అధికారులకు ఆదేశించారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పూర్తిచెయ్యాలని, ప్రజలకు, రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక దృష్టిపెట్టాలని అన్నారు. అనంతరం గౌర్మెటు పాప్‌కార్నికా ఫ్యాక్టరీలో వివిధ విభాగాలను పరిశీలించి, వివరాలను మంత్రి కొలుసు పార్థసారథి అడిగి తెలుసుకున్నారు. పర్యటనకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లు, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, చల్లటితాగునీరు, విద్యుత్తు, వైద్యసదుపాయాలు తదితర అంశాలుపై అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని అన్నారు. సంబంధిత శాఖలు అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, పర్యటన సజావుగా జరిగేలా అవసరమైన అన్నిచర్యలు చేపట్టాలని ఆదేశించారు. పర్యటన సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తిచెయ్యాలని ఆదేశించారు. పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, లోటుపాట్లు ఉంటే వెనువెంటనే సరిదిద్దాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఒక పండుగ వాతావరణంలో నిర్వహించి, ఉప రాష్ట్రపతి పర్యటన విజయవంతం చెయ్యాలని మంత్రి కొలుసు పార్థసారథి కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, జిల్లా అటవీశాఖ అధికారి పి.వి.సంధీప్ రెడ్డి, జెడ్పీ సిఈవో పి.జగదాంబ, ఆర్& బి యస్ఇ కె.విజయరత్నం, పంచాయతీరాజ్ శాఖ యస్ఇ జెడ్.రమేష్, జిల్లా పంచాయతీశాఖ అధికారి జి.వి.కె.మల్లిఖార్జునరావు, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా.యు.శోభ, తహాశీల్దారు ప్రశాంతి, యంపిడివో ఏసుబాబు, వివిధ శాఖలు అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# లింగ నిర్ధారణ పరీక్షలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ ఆగస్టు 22 నంది పత్రిక** లింగ నిర్ధారణ పరీక్షలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. జిల్లా కలెక్టరేట్ వశిష్ట కాన్ఫిడెన్స్ సమావేశ మందిరంలో శనివారం జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన గర్భస్థ పిండ లింగ నిర్ధారణ కమిటీ సలహా సంఘ సమావేశం జరిగినది. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూఎట్టి పరిస్థితుల్లోనూ చట్టవిరుద్ధంగా గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయకూడదని హెచ్చరించారు. జిల్లాలో ఉన్న అన్ని స్కానింగ్ కేంద్రాలను ఎప్పటికప్పుడు ఆకస్మికంగా తనిఖీ చేయాలని మరియు అక్కడ ఉన్న రికార్డులు, రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అలాగే లింగ నిర్ధారణ పరీక్షలు చేసే వారిని పట్టుకోవడానికి క్రమం తప్పకుండా స్టింగ్ ఆపరేషన్లు నిర్వహించాలని, జిల్లాలో ఆడపిల్లల నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలను ప్రోత్సహించేలా గోడ పత్రికలు, హోర్డింగులు లేదా ఎలాంటి వాణిజ్య ప్రకటనలు చేసినా సహించేది లేదని ఆమె హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే పి.సి.పి.ఎన్.డి.టి చట్టం 1994, నిబంధనలు 1996 ప్రకారం స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇలాంటి అసాంఘిక విధానాలను ఎవరూ ప్రోత్సహించకూడదని అన్నారు .స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం ఆస్మి, జిల్లా ఇన్చార్జి వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. దేవ సుధాలక్ష్మి,డా.ఐ.లక్ష్మి, రెడ్ క్రాస్ చైర్మన్ డా.ఎం ఎస్ వి ఎస్ భద్రిరాజు, డెమో సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ని కలిసిన ఏపి డబ్ల్యు జె యఫ్ జిల్లా కమిటీ కార్యవర్గ సమావేశంనకు ఆహ్వానం



**భీమవరం బ్యూరో చీఫ్ ఆగస్టు 22 నంది పత్రిక**ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ( ఏపీడబ్ల్యూజేఎఫ్) జిల్లా నూతన కమిటి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీమ్ అస్మిలను జిల్లా కలెక్టర్ చాంబర్లో మర్యాద పూర్వకంగా కలసింది..ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గుండా రామకృష్ణ నూతనంగా నియమితులైన ఆఫీస్ బేరర్స్ (పదాధికారులు) కార్యవర్గ సభ్యులును పరిచయం చేశారు, వచ్చేనెల ఉండి లో జరిగే కార్యవర్గ సమావేశంనకు వారిని ఆహ్వానించారు. ఈసంధర్భంగా జాయింట్ కలెక్టర్ కల్పశ్రీ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు గుండా రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఫైలు శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి ముళ్ళపూడి చిరంజీవి, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు తిరుమల ప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షులు వేగిరాజు రాధాకృష్ణరాజు, వర్కింగ్ సెక్రటరీ గూడూరి నాగరాజు,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండేటి ఆనంద్, చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షులు దొంగ సత్యనారాయణ (సత్తిబాబు), జి. నెల్సన్ రాజు, బి. రవి ( ఉండి వార్త ) , గెద్దా అప్పారావు,మేడపాటి సాగర్ తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు



# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పరిపాలన



**మహానంది ఆగస్టు 22 (నంది పత్రిక):-** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పరిపాలిస్తుందనీ టీడీపి మహిళా నాయకురాలు మూలస్థానం ఉమాదేవి పేర్కొన్నారు.మహానంది చెంచుగూడెంలో 'రెండేళ్ల నమ్మకం-అభివృద్ధి-సంక్షేమం' పేరిట ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు.వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు పటాల శీను,ఆదిలక్ష్మి,గిరిజన నాయకుడు శ్రీనివాసులు,టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత కాదని,ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత.





## పరిశుభ్రతతో పరిపూర్ణ ఆరోగ్యం సాధ్యం. స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మొక్కలను నాటి, అందరి చేత ప్రతిజ్ఞ చేయించిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి .

**ఏలూరు బ్యూరో చీఫ్ ఆగస్టు 22 నంది పత్రిక:** ముసునూరు మండలం కాట్రేనిపాడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగామొక్కలను నాటి, అందరరీ చేత జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత కాదని, ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఆలోచన చేసి, ముందుకు అడుగులు వెయ్యాలని అన్నారు. స్వచ్ఛమైన పరిసరాలు, పరిశుభ్రమైన గ్రామాలు, పట్టణాలతోనే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలమని అన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణంలో స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర కార్యక్రమం ఎంతో కీలకమైనది అని, ప్రజలు భాగస్వామ్యంతో ప్రతి గ్రామాన్ని, ప్రతి పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్ద గలమని అన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, తడిపొడి చెత్తను వేరువేరుగా మన ఇంటికి వచ్చిన క్లాప్ మిత్రాలకు అందజెయ్యాలని అన్నారు. ఎక్కడ కూడా గుంటలలో మురుగునీరు నిల్వలు లేకుండా చూసి, డ్రైనేజీలు ఆయిల్ బాల్స్ వేసి దోమలు పెరగకుండా, అంటువ్యాధులు ప్రబలు కుండా చూడవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి ఒక్కరూ రెండు మొక్కలను నాటి వాటిని సంరక్షించే బాధ్యతను కూడా స్వీకరించాలని అన్నారు. ప్లాస్టిక్, క్యారీ బ్యాగులు వినియోగాన్ని పూర్తిగా మానివేసి, వాటిస్థానంలో గన్ని, క్లాత్ బ్యాగులను వినియోగించుకోవాలని అన్నారు. పరిశుభ్రత, పచ్చదనం, ప్రజలు భాగస్వామ్యంలో ఆదర్శంగా నిలిపేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, యువత, మహిళలు, విద్యార్థులు సమన్వయంతో పని చేస్తే, లక్ష్యాలను అధిగమించ వచ్చునని తెలిపారు. నా ఇల్లు, నా వీధి, నా గ్రామం, నా పట్టణం అనుకుని స్వచ్ఛంగా ఉండాలనే సంకల్పంతో ముందుకు రావాలని అన్నారు. మన జిల్లాను స్వచ్ఛంగా, ఆరోగ్యంగా, పచ్చగా, అభివృద్ధి పథంలో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టరు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాఠశాలలో అదనపు తరగతి గదులు అసంపూర్తిగా నిర్మాణం చేసి వదిలేసారని, వాటిని పూర్తిచేయాలని, ఉపాధ్యాయులు కొరత ఉందని, ఖాళీలు భర్తీ చెయ్యాలని గ్రామస్తులు కోరగా, వెంటనే పరిశీలించి చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి పి.వి.సంధీప్ రెడ్డి, జెడ్పీ సిఈవో పి.జగదాంబ, జిల్లా పంచాయతీశాఖ అధికారి జి.వి.కె.మల్లిఖార్జునరావు, తహశీల్దారు ప్రశాంతి, యంపిడివో ఏసుబాబు, మండల అటవీశాఖ అధికారి త్రివేణి, వివిధ శాఖలు అధికారులు, ప్రధానోపాధ్యాయులు కుసుమకుమారి,

ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, నాన్ టీచింగు సిబ్బంది, స్థానిక ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల టౌన్ 20,23 వ వార్డులలో వైభవంగా 'ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్

## ప్రజల ముంగిటకే కూటమి ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి హామీలను నెరవేరుస్తూ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్న సీఎం చంద్రబాబు



**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 22 ( నంది పత్రిక )** కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి అందుతున్నాయని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. శనివారం నంద్యాల పట్టణంలోని 20 మరియు 23 వ వార్డ్ లలో నూనెపల్లె మున్సిపల్ హైస్కూల్ పక్కన ఉన్న పరిసర ప్రాంతాలలో 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మంత్రి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా మంత్రి వార్డులోని ప్రతి ఇంటికీ స్వయంగా వెళ్లి, కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు సాధించిన ప్రగతిని, అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాల వివరాలతో కూడిన కరపత్రాలను స్థానికులకు పంపిణీ చేస్తూ, వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా మమేకమై వారి అభిప్రాయాలు, సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసు కుంటున్నామని చెప్పారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమ యంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళు_న్నారని కొనియాడారు. యువత భవిష్యత్తు, పేదల సంక్షేమం, మహిళా సాధికారత, విద్య, ఉపాధి, మరియు మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. నంద్యాలలో చంద్రన్న సంక్షేమ పాలనపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ నాయకత్వానికి నంద్యాల ప్రజలు పూర్తి మద్దతుగా నిలుస్తున్నారని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, మాజీ కౌన్సిలర్లు వాకా శివశంకర్ యాదవ్, గుద్దేటి వెంకటేశ్వర్లు, సుంకన్న, మిద్దె ఉసేని, సాయిరాం రాయల్, బ్యాంకు తిమ్మయ్య , జెపి, తోటరామయ్య స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# జడ్పీ స్కూల్ లో ఘనంగా 'స్వచ్ఛ ఆంధ్రస్వర్ణాంధ్ర' కార్యక్రమం.




**వెలుగోడు, ఆగస్టు 22 (నంది పత్రిక):** వెలుగోడు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం 'స్వచ్ఛ ఆంధ్రస్వర్ణాంధ్ర' కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామపంచాయతీ అధికారి మహమ్మద్ ఇర్ఫాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, పాఠశాలలు, గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో పెరిగిన పిచ్చిమొక్కలు, చెత్తచెదారాన్ని తొలగించి శుభ్రపరిచారు. విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం మాలిక్ ఖాన్, మొయినుద్దీన్, డిప్యూటీ ఎంపీడీవో గంధం మురారి, చాంద్ బాషా, నాగేశ్వరరావు, టీడీపీ క్లస్టర్‌చార్జి ఖలీల్ ఖాన్, జనసేన మండల అధ్యక్షుడు షాలూ భాష, పంచాయతీ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఆళ్లగడ్డ ఆర్టీసీ బస్టాండ్ లో స్వచ్ఛభారత్ కార్యక్రమం



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 22 నంది పత్రిక** ఆళ్లగడ్డ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో శనివారం ఆర్టీసీ అధికారులు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. డిపో మేనేజర్ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది శ్రీ లక్ష్మీనరసింహ బస్టాండ్ ఆవరణ లోని చెత్తాచెదారాన్ని ఊడ్చి శుభ్రం చేశారు. డిపో మేనేజర్ సుబ్రమణ్యం మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని తమ డిపోలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# ఎస్సీ కార్పొరేషన్ నిధులు విడుదల చెయ్యాలి

## 24 జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యండి : డి హెచ్ పి యస్



**కర్నూలు సిటీ నందిపత్రిక** ఎస్సీ కార్పొరేషన్ నిధులను విడుదల చేయాలని ఈ నెల 24వ తేదీ కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి. డి. హెచ్. పి .ఎస్... స్థానిక సి.ఆర్ భవన్ నందు పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ఈ సందర్భంగా డి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సి మహేష్ మాట్లాడుతూ ఎస్సీ జనాభా నిష్పత్తి కి అనుగుణంగా నిధులను కేటాయించి ఆ నిధులు ఎస్సీ ప్రజల సంక్షేమానికి వినియోగించాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఇది కేవలం సంక్షేమ పథకం మాత్రమే కాదని, ఎస్సీ కులాల ప్రజల ఆర్థిక, సామాజిక ,విద్యా రంగాల్లో సమాన అవకాశాలు పొందెల చేసి వారి సమగ్ర అభివృద్ధిని సాధించేందుకు రూపొందించింది అని వారన్నారు. అలాగే షెడ్యూల్ కులాల పేదరికం తగ్గించి. జీవన ఉపాధి అవకాశాలు పెంచే విధంగా స్వయం ఉపాధి నైపుణ్య అభివృద్ధిని ప్రోత్సహించడమే దీని లక్ష్యమని వారన్నారు. భూమి. గృహం. త్రాగునీరు. రహదారుల లాంటి మౌలిక సదుపాయాలు కల్పించడం సామాజిక అసమానతలు వివక్షతను తగ్గించే విధంగా ఉపయోగపడుతుందని వారన్నారు. సమాన అవకాశాలు కల్పించడం దీని ప్రధానఉద్దేశం అన్నారు. గత 12 సంవత్సరాలుగా నిధుల విడుదల ఖర్చు బాగా తగ్గిపోయిందన్నారు. విడుదలైన నిధులు కూడా జనరల్ స్కీములైన తల్లికి వందనం పెన్షన్ లాంటి వాటికి మళ్లించడం వలన వీరి అభివృద్ధి కుంటుపడిందన్నారు. గతంలో భూమి కొనుగోలు ట్రాక్టర్లు బస్సులు చిన్న పరిశ్రమల స్థాపన కోసం నిధులు ఖర్చు చేసి వారన్నారు. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వం నుండి ఎన్ ఎస్ ఎఫ్ డి సి నుండి 90 శాతం సబ్సిడీతో నిధులు విడుదల అయ్యేయి అని వారన్నారు. అవి ఇప్పుడు పూర్తిగా బంద్ చేశారన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఎస్సీ కార్పొరేషన్కు ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదన్నారు. తక్షణమే ఎస్సీ కార్పొరేషన్ నిధులను విడుదల చేయాలని లేని పక్షంలో భవిష్యత్తులో అన్ని దళిత ప్రజా సంఘాలను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేస్తామని కూడా ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు రామచంద్ర. జిల్లా కోశాధికారి సి. కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు ఏం. బీసన్న. భద్ర కుమార్ .న ల్లన్న నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర సాధనకు అందరూ సహకరించాలి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల బ్యూరో, ఆగస్టు, 22(నంది పత్రిక):-** స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం ద్వారా స్వర్ణాంధ్ర సాధనకు ప్రజలందరూ సహకరించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా శ్రమించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ ఆవరణంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డిఆర్ఓ, రామునాయక్ కలెక్టరేట్ ఎఓ సుభాకర్ రావు, డిఎస్ఓ, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలన్నారు. అంతేకాకుండా పర్యావరణ పరిరక్షణకు గాను ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తూ రోజువారీ అవసరాల కోసం ప్లాస్టిక్ కవర్ల స్థానంలో కాటన్ బ్యాగులు ఉపయోగించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఒకసారి ఉపయోగించి పడేసే ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిషేదించి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పొందాలన్నారు. ఈ విషయంలో ప్రజా భాగస్వామ్యం ఎంతో అవసరమని, పరిశుభ్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించడం ద్వారా జిల్లా పరిశుభ్రంగా ఉంటుందన్నారు. అనంతరం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ విస్తృతంగా శ్రమదానం కార్యక్రమం నిర్వహించి పిచ్చిమొక్కలు, వ్యర్థాలను తొలగించారు. అదే విధంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు.

# డిటిఎఫ్ వెరిఫికేషన్, ఆల్ ఎన్ హెచ్ ఓ ప్రోగ్రాం - దస్తగిరి రెడ్డి , డి పి ఎం ఓ



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 22 మంది పత్రిక** అర్బన్ హెల్త్ సెంటర్ లో డి ఎం అండ్ హెచ్ ఓ ఆఫీస్ నంద్యాల ఆధ్వర్యంలో డి టి ఎఫ్ వెరిఫికేషన్ ఆల్ ఎన్ హెచ్ ఓ ప్రోగ్రాం పరిశీలనకై జిల్లా అధికారి డాక్టర్ సుజాత సాటికల్ ఆఫీసర్ , శివ రామలింగారెడ్డి ఎం ఐ ఎస్ సారథ్యంలో ఆశా వర్కర్స్ ఏ ఎన్ ఎమ్ , వారి యొక్క విధి విధానాలు మాస రిపోర్టు ఆర్ సి హెచ్ పోర్టల్స్ హెచ్ ఐ ఎం ఎస్,, అనీమియా పోర్టల్స్ మీద బెనిఫిషర్స్ కు ఇచ్చినటువంటి సర్వీసులు మీద వెరిఫికేషన్ నిర్వహించి వారిచ్చిన డేటాను వెరిఫికేషన్ చేసుకొని ఎవరైతే తక్కువ సర్వీసులు అందించి ఉంటారో వారి నుండి ఫీడ్ బ్యాక్ తీసుకొని మెరుగైన సేవలను ఇంకా అందించే విధంగా వారికి తోడ్పాటును అందిస్తామని ఎస్ ఓ సుజాత తెలిపారు డి పి ఎమ్ ఓ దస్తగిరి రెడ్డి డి టి ఎఫ్ వెరిఫికేషన్ ఆల్ ఇన్ ప్రోగ్రామ్ గత ఐదు సంవత్సరాల నుండి నిర్వహిస్తున్నామని దీని ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి వారికి వివిధ రకాలైనటువంటి ఆరోగ్య సేవలను అందించేందుకు ఆశ వర్కర్స్ మరియు ఏఎన్ఎంస్ సర్వీసులు అందిస్తున్నారన్నారు ఈ కార్యక్రమంలో డి పి ఓ నఫ్రిన్, కేపీ శ్రీనివాసులు డి పి ఎం ఓ. పి హెచ్ సి, నరసింహులు మెడికల్ ఆఫీసర్, దీపిక రెడ్డి మెడికల్ ఆఫీసర్ బాబయ్య ఎంపీహెచ్ఓ ఎం ఐ ఎస్ శివకుమార్ ఈ ప్రోగ్రామ్ను నిర్వహించారు



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

## “మహిళా రక్షణ, సాధికారతపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ధర్నా చేసిన మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పి శ్రావణి రెడ్డి



**కర్నూలు సిటీ నందిపత్రిక** మహిళలకు సంపూర్ణ సాధికారత ను అందించడమే మా లక్ష్యం అని నమ్మబలికి ఓట్లు గడించి గద్దెనెక్కిన ప్రభుత్వాలు ఏరు దాటిన తరువాత తెప్ప తగలేసెట్లు వ్యహరిస్తున్నాయి అనేక సమస్యలను శనివారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ ధర్నా కార్యక్రమానికి నగర కార్యదర్శి భారతి అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి పి.శ్రావణి రెడ్డి మాట్లాడుతూ మహిళా రక్షణ, భద్రత, సంక్షేమం, సమానత్వం మరియు సాధికారత అమలు పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎలాంటి చిత్తశుద్ధి లేదు. దేశానికి స్వాతంత్యం సిద్ధించి 80 అవుతున్నా. ద్విజాతి పౌరులుగానే చూడబడుతున్నారు.నిర్ణయాధికారం భాస్వామ్యం లేదు.. విద్య, ఉపాధి రంగాల్లో వెనుకబడే ఉన్నారు. నిత్యం పెరుగు తున్న నిత్యావసర వస్తువులు ధరలు, పేదరికం మహిళలను మరింత కుంగదీస్తున్నాయి.. ఆహార భద్రత ఆరోగ్య భద్రత కరువయ్యి అనారోగ్యం పాలవుతున్నారు. దేనికి తోడు పేద,సామాన్య, మధ్య తరగతి కుటుంబాలలో మద్యం మహమ్మారి విలయ తాండవం చేస్తుంది.విచ్చల విడి మద్యం అమ్మకాలు ఇళ్లు,వళ్ళు గుల్ల చేస్తున్నాయి.ఇంటా బయటా కూడా మహిళలపై హింస పెరిగింది. పలు రకాలు సమస్యల వలన మహిళల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది.ఈ పరిస్తితి లో మార్పు రావాలి. మార్పు కోసం , మహిళల సాధికారత అమలు పట్ల చిత్తశుద్ధిలేని , ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య (ఎన్ యఫ్ ఐ డబ్ల్యూ ) ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో కలెక్టరేట్ల ఎదుట ధర్నా చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం నగర నాయకులు జిల్లా నాయకులు సుశీలమ్మ ఆశా బేగం పావని ధనలక్ష్మి తదితరులు ధర్మంలో పాల్గొన్నారు

## శ్రీ మద్దులేటి స్వామి దేవస్థాన నిత్య అన్నదాన అభిబృద్ధికి లక్షన్నర విరాళం.



**బేతంచెర్ల ఆగస్టు 22 ( నందిపత్రిక ).** శ్రీ మద్దులేటీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో భక్తుల సౌఖర్యార్థం దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించుతున్న నిత్యాన్నదాన సత్రం అభివృద్ధి కొరకు కర్నూలు పట్టణం ఆరోరా నగర్ కు చెందిన బి.రవి చంద్ర & కుమారి దివ్య వాణి లు 1లక్ష 1 వెయ్యి 116 (101116) రూపాయలు విరాళాముగా సమర్పించారు. మరియు దేవస్థానం అభివృద్ధి నిమిత్తం నంద్యాల జిల్లా డోన్ మండలం కన్నపు కుంట గ్రామానికి చెందిన కాళ్ల జయపాల్ రెడ్డి, భార్య లక్ష్మీ దేవి దంపతులు 50వేల 1వంద (50,100) రూపాయలు విరాంగా సమర్పించారు.నంద్యాల జిల్లా డోన్ పట్టణానికి చెందిన అప్పే చర్ల మహేష్ కుమార్ దేవాలయ అభివృద్ధి కొరకు 10వేలు (10,000) రూపాయలు విరాళాముగా సమర్పించారని, ఉప కమీషనర్ & దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు శనివారం నాడు ప్రకటన దారా తెలిపారు.

## స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ




**కర్నూలు సిటీ నందిపత్రిక** ఆదోని పట్టణంలో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర కార్యక్రమంలో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని పారిశుధ్య పరిస్థితులను పరిశీలించి, ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పనిచేసినప్పుడే పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన ఆదోని పట్టణాన్ని నిర్మించగలమని తెలిపారు.స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర కార్యక్రమం ద్వారా పట్టణాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు ప్రజల్లో పరిశుభ్రతపై మరింత చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పారిశుధ్య కార్యక్రమాలకు ప్రజలు సహకరించి, తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గుడిసె ఆది కృష్ణమ్మ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ , మున్సిపల్ అధికారులు, సిబ్బంది, టీడీపీ నాయకులు ఎక్స్ ఎంపీపీ మురళి, బాబురావు, రాఘవరెడ్డి, లక్ష్మన్న, ఉపేంద్ర, విజయ్ మరియు కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

### మండల ప్రత్యేక అధికారి హరి గోపాల్

### ఎంపీడీవో నూర్జహాన్ బేగం

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 22 నంది పత్రిక** : ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల ప్రత్యేక అధికారి హరి గోపాల్ అన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో ఏపీ ట్రైబల్ రెసిడెన్షియల్ స్కూల్ నందు స్వర్ణాంధ్ర-స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులను, టాయిలెట్స్ ను తనిఖీ చేసి పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాలను స్వచ్ఛంగా పెట్టుకోవడం మన బాధ్యత అని ప్రత్యేక అధికారి తెలిపారు. అనంతరం హౌసింగ్ కు సంబంధించి పూర్తి కానీ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడి సకాలంలో గృహాలు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నూర్జహాన్, బేగం పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## మహిళా సమస్యల పై గళమెత్తిన మహిళా సమాఖ్య

### తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన

### సమస్యల డిమాండ్ల తో వినతిపత్రం




**బనగానపల్లె ఆగష్టు 22నందిపత్రిక** ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర సమితి పిలుపు మేరకు శనివారం బనగానపల్లె మండల మహిళా సమాఖ్య తమ డిమాండ్ల సాధన కోసం గల మెత్తారు తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం డిప్యూటీ తహసీల్దార్ కి 10 డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్బంగా మహిళా సమాఖ్య అధ్యక్షులు కార్యదర్సులు ఎల్లేశ్వరమ్మా స్వరూప మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో మహిళలు, పేదలు, కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. మహిళల భద్రత, ఉపాధి, విద్య, వైద్యం మరియు సామాజిక భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని . ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య బనగానపల్లె మండల సమితి తరఫున క్రింది డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరుతున్నాము.ప్రజలకు సంబంధించిన సంక్షేమ పథకాలను పారదర్శకంగా, న్యాయంగా అమలు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని మహిళలు, పేదలు మరియు నిరుపేద కుటుంబాలకు సంబంధించిన సమస్యలను గుర్తించి వాటిని తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు అదేవిదంగా పేదల ఇళ్లు, కుటుంబాలను గుల్ల చేస్తున్న, వేలాది కుటుంబాల సర్వనాశనానికి కారణమవుతున్న బెల్టు దుకాణాల మద్యాన్ని సంపూర్ణంగా నియంత్రించాలి. అక్రమ మద్యం విక్రయాలను అరికట్టి మహిళల, కుటుంబాలను కాపాడాలని ఆడపిల్లలందరికీ కేజీ నుంచి పీజీ వరకు పూర్తి ఉచిత, నాణ్యమైన విద్యను ప్రభుత్వం అందించాలి. పేద కుటుంబాల బాలికల విద్యకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని.ప్రతి మహిళకు ఉచిత వైద్యం, పౌష్టికాహారం మరియు పూర్తి స్థాయి ఆరోగ్య భద్రత కల్పించాలి. మహిళలు, బాలికలకు అవసరమైన ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలి. ప్రజలకు ఇచ్చిన హామీలను కాలయాపన లేకుండా నెరవేర్చాలని భవన నిర్మాణం, గృహ కార్మికులు, పారిశుధ్యం తదితర అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న మహిళలకు కనీస వేతనం మరియు ఉద్యోగ భద్రత కల్పించాలి. వారికి సామాజిక భద్రతా ప్రయోజనాలు కూడా అందించాలని సముద్ర తీర ప్రాంతాల్లో విష సంస్కృతి, మద్యం సంస్కృతి పెరిగేలా మద్యం షాపులు ఏర్పాటు చేసే ఆలోచనలను ప్రభుత్వం విరమించుకోవాలి. సమాజంలో మహిళల భద్రతకు, రక్షణకు భంగం కలిగించే 'బీచ్ షాక్' సంస్కృతిని ప్రభుత్వం ప్రోత్సహించకుండా తగిన చర్యలు తీసుకోవాలని పై డిమాండ్లు ప్రజల, ముఖ్యంగా మహిళలు మరియు పేదల న్యాయమైన హక్కులకు సంబంధించినవి. కాబట్టి ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు ఈ డిమాండ్లపై సానుకూలంగా స్పందించి తక్షణమే అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమం లో నర్సమ్మ అపర్ణ కవిత కాశమ్మ చంద్రకళ జ్యోష్ణ మరియమ్మ సుబ్బమ్మ రంగమ్మ పాల్గొన్నారు

## ‘సాసా’తో స్వచ్ఛతకు సరికొత్త రూపు

### నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

### కేసీ కెనాల్‌లో యుద్ధప్రాతిపదికన గుర్రపుడెక్క తొలగింపు



**కర్నూలు సిటీ నందిపత్రిక** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని, ప్రతి నెలా మూడో శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర (సాసా) కార్యక్రమం ద్వారా నగర స్వచ్ఛతకు సరికొత్త రూపు సంతరించుకుందని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. శనివారం 'సాసా' కార్యక్రమంలో భాగంగా జోహరాపురం కేసీ కెనాల్ బండ్ (పాకెట్ పార్క్) వద్ద మొక్కలు నాటారు. అనంతరం కేసీ కెనాల్‌లో గుర్రపుడెక్క తొలగింపు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా ఒక అంశంతో శుభ్రతకు నాంది పలుకుతుండటంతో నగరంలో సమూలమైన మార్పులు కనిపిస్తున్నాయన్నారు. ఈ నెల మూడో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉన్నందున నాలుగో శనివారం సాసా కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కేసీ కెనాల్‌లో దట్టంగా పేరుకుపోయిన గుర్రపుడెక్కను తొలగించేందుకు హిటాచీకి ప్రత్యేకంగా రింగ్ తయారు చేయించి, 10 ట్రాక్టర్లతో యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభించినట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ పవన్ కుమార్ రెడ్డి, కృష్ణలత, సానిటరీ సూపర్వైజర్ రమేష్ బాబు, ఇన్‌స్పెక్టర్లు శివశంకర్, హుస్సేన్, టీపీఈ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు హోంగార్డ్ విజయ్ కుమార్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 22 నంది పత్రిక** ఆళ్లగడ్డ పోలీస్ స్టేషన్ లో హోంగార్డుగా పని చేస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విజయ్ కిరణ్ కుటుంబ సభ్యులకు శనివారం 21,500/- రూ. ఆర్థిక సహాయాన్ని సహచర హోంగార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎల్సి నజీర్ అహ్మద్, హోంగార్డులు రవిశంకర్ , రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## 19 రోజులైనా ఆచూకీ లేని మత్స్యకారులు

కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవు జెట్టీ నుంచి సముద్రంలోకి చేపల వేటకు వెళ్లిన ఏడుగురు మత్స్యకారుల బోటు గత 19 రోజులుగా కనిపించకుండాపోవడం తీవ్ర కలకలం రేపుతోంది. ఈ నెల 3న వేటకు బయలుదేరిన ఈ బోటుతో 5వ తేదీ నుంచి పూర్తి స్థాయిలో కమ్యూనికేషన్ తెగిపోయింది. సాధారణంగా వేటకు వెళ్లినవారు తిరిగొస్తారనే నమ్మకంతో కుటుంబసభ్యులు ఈ నెల 13వ తేదీ వరకు వేచి చూశారు. అయినప్పటికీ వారి నుంచి ఎలాంటి సమాచారం రాకపోవడంతో ఆందోళనకు గురై అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ నెల 17వ తేదీ నుంచి బాధితుల ఆచూకీ కోసం గాలింపు చర్యలను యంత్రాంగం వేగవంతం చేసింది.

## ఘనంగా పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

### మెగాస్టార్ చిరంజీవి సేవ కార్యక్రమాలే అందరికీ స్పూర్తి : పసుల నరేంద్ర యాదవ్



**ఆళ్ళగడ్డ ప్రతినిధి ఆగస్టు 22 నంది పత్రిక** తన అద్భుతమైన నటనతో తెలుగు సినీ ప్రపంచంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని, కోట్లాది మంది అభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన, కేంద్ర మాజీ మంత్రి, పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను ఆళ్ళగడ్డ నియోజకవర్గ మెగా యూత్ ఫోర్స్ అధ్యక్షులు పసుల నరేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో గత రెండు రోజుల నుండి మొక్కలు నాటే కార్యక్రమం, గవర్నమెంట్ హాస్పిటల్ లో గర్భిణీ స్త్రీలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ, శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేయించి, స్ఫూర్తి మదర్ హోమ్ అనాధ ఆశ్రమంలో పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి వారి సమక్షంలోనే కేక్ కట్ చేసి చిరంజీవి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఆళ్ళగడ్డ నియోజకవర్గం మెగా అభిమానులు, ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా మైలేరి మల్లయ్య పాల్గొన్నారు.అనంతరం మెగా అభిమానులు మీడియాతో మాట్లాడుతూ 1978లో తెలుగు చిత్రసీమలో అడుగు పెట్టి అంచెలంచెలుగా ఎదిగి ఎనలేని కీర్తి ప్రతిష్ఠలను, ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుని మెగాస్టార్ గా నిలిచారనీ. రక్తనిధి, నేత్ర నిధి ఏర్పాటు చేసి మానవత్వాన్ని చాటుకుని సమాజం పట్ల తన బాధ్యతను నెరవేరుస్తున్నారనీ. ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, సినీ ప్రేక్షకులను మరింతగా అలరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గ మెగా యూత్ ఫోర్స్ అధ్యక్షునిగా పశువుల నరేంద్ర యాదవ్ ను నియమించినందుకు చిరంజీవి కి ధన్యవాదాలు తెలియజేసిన మైలేరి మల్లయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్న మెగా అభిమానులు షేక్ జమాల్ బాషా, వేముల కోటి, రాచంశెట్టి చిన్న పెద్దయ్య, తులసి, కేశవ, గుర్రప్ప, దేవా ఆంజనేయులు, కొండపేట వీరయ్య, వెంకటసుబ్బయ్య, మెగా చైతన్య, కోరే వేణుగోపాల్, వెంకటరాముడు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



## కామ్రేడ్ సుధాకర్ రెడ్డి ఆశయ సాధన కోసం కృషి చేద్దాం

### సిపిఐ కర్నూలు నంద్యాల జిల్లా అధ్యక్షులు బి గిడ్డయ్య, ఎన్ రంగనాయుడు

**కర్నూలు సిటీ నందిపత్రిక** సిపిఐ పూర్వపు జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ఆశయ సాధన కోసం సిపిఐ శ్రేణులు కృషి చేయాలని సిపిఐ కర్నూలు జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య, నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు లు పిలుపునిచ్చారు శనివారం నాడు స్థానిక సిఆర్ భవన్ నందు సురవరం సుధాకర్ రెడ్డి ప్రధమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బి గిడ్డయ్య ఎన్ రంగనాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమం సిపిఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా గిడ్డయ్య,రంగనాయుడు మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి కర్నూలు నగరంలో విద్యనభ్యసిస్తు ఇక్కడినుండే విద్యార్థి ఉద్యమ ప్రస్థానం ప్రారంభమై ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించి, సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడమే కాకుండా తను నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు నిలబడిన మహాయోధుడు అని ఆయన కొనియాడారు విద్యార్థి దశ నుండే అసమానతలు లేని సమాజం కావాలని అందరికీ విద్య, వైద్యం, సమానంగా అందాలని ముఖ్యంగా పేద ప్రజలకు ప్రభుత్వ భూములు పంచాలని ఉద్దేశంతో అనేక భూ పోరాటాలకు నాయకత్వం వహించి విజయం సాధించారన్నారు కర్నూలు జిల్లాలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కాంతరెడ్డి దగ్గర సీలింగ్ యాక్ట్ కు వ్యతిరేకంగా ఉన్న భూములను భూ పోరాటం చేసి 11 వందల ఎకరాల భూములను పేద ప్రజలకు పంపిణీలి చేయడానికి ఆయన నాయకత్వం వహించారని ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు ఇలా చెప్పుకుంటూ పోతే విపరీతంగా పెరిగిపోతున్న కరెంటు బిల్లులకు వ్యతిరేకంగా విద్యుత్ పోరాటానికి నాయకత్వం వహించి సఫలీకృతులయ్యారని వారు కొనియాడారు రాష్ట్రంలో, దేశంలో పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన నిత్యం అధ్యయనం చేస్తూ ఆ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలకు రూపకల్పన చేశాడని కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి డోన్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి కి గట్టి పోటీ ఇచ్చారని ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు నేడు దేశంలో రాష్ట్రంలో పాలకులు కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్నారు తప్ప పేద మధ్యతరగతి ప్రజల గురించి వారి హక్కుల గురించి ఏమాత్రం పట్టించుకోవడంలేదని,పేద ప్రజల భూమి కోసం భుక్తి కోసం అసమానతలు లేని సమాజం కోసం సిపిఐ గా నిరంతరం పోరాటాలు కొనసాగించి వాటి సాధన కోసం పోరాటాలు నిర్వహించాలని అప్పుడే ఆయనకు నిజమైన నివాళి అని వారు కొనియాడారు కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ లెనిన్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్, కె శ్రీనివాసులు, నగర సహాయ కార్యదర్శి సి మహేష్, డి శ్రీనివాసరావు నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు, భద్ర కుమార్, అన్వర్, నల్లన, టి రామాంజి, రాముడు, నాగరాజు, చంటి, తదితరులు పాల్గొన్నారు




## బలూచిస్థాన్‌లో దారుణం: హిందూ వ్యాపారి కాల్చివేత

బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో ఒక హిందూ వ్యాపారి దారుణ హత్యకు గురయ్యారు. గుర్తుతెలియని సాయుధులు ఆయన దుకాణంలోకి చొరబడి కాల్చి చంపారు. పాకిస్థాన్‌కు చెందిన ‘డాన్‘ వార్తాపత్రిక కథనాన్ని ఉటంకిస్తూ జాతీయ మీడియా ఈ వివరాలను వెల్లడించింది.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో స్వచ్ఛ ఆంధ్రస్వర్ణ ఆంధ్ర కార్యక్రమం




**కర్నూల్ సిటీ నంది పత్రిక** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం కారణంగా ప్రతి 3వ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్రస్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని ఈరోజు 4వ శనివారం కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిర్వహించారు.బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ క్యాజువాలిటీ నుంచి డైట్ విభాగం వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం డైట్ విభాగం ప్రాంగణంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా కె వెంకటేశ్వర్లు తో పాటు డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీభాయ్ , ఆర్ .ఎం .ఓ లు డాక్టర్ వెంకట రమణ ,డిప్యూటీ కలెక్టర్/అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం , సి యస్ ఆర్ ఎం ఓ డాక్టర్ పి . పద్మజ , డిప్యూటీ సి ఎస్ ఆర్ ఎం ఓ డాక్టర్ వి . పద్మజ నర్సింగ్ సూపరిండెంట్లు మరియు నర్సింగ్ విద్యార్థినిలు, శానిటేషన్ సిబ్బంది మరియు ఇతర ఆసుపత్రి అధికారులు పాల్గొన్నారు.

# 100 కుటుంబాలతో జనసేన పార్టీలో చేరిక



**కర్నూల్ సిటీ నంది పత్రిక** జనసేన పార్టీ నాయకులు సంధ్యా కుమార్ సమక్షంలో కోడుమూరు మండలంలోని కోడుమూరు,గోరంట్ల, ముడుములగుర్తి, వర్కూరు, పులకుర్తి గ్రామాల నుండి కోడుమూరు మండల నాయకులు మహేష్ నాయుడు మరియు మిత్ర బృందం దాదాపు 100 కుటుంబాలు శనివారం సంధ్య విక్రమ్ కుమార్ పార్టీ క్యాంపు కార్యాలయం నందు చేరడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు సంధ్యా విక్రమ్ కుమార్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలను నచ్చి పార్టీలో చేరడం సంతోషకరంగా ఉందని అలాగే జనసేన పార్టీలో మనందరం ఐకమత్యం తో ఉండి పవన్ కళ్యాణ్ ఆదేశాలనూ పవన్ కళ్యాణ్ చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక ఎన్నికల్లో జనసేన పార్టీకి వచ్చిన స్థానాలను కలిసికట్టుగా కృషిచేసి ప్రతి ఒక్క స్థానాన్ని గెలిపించి పవన్ కళ్యాణ్ కి చింతా సురేష్ నేతృత్వంలో కానుక గా అందజేయాలని ఆయన అన్నారు అనంతరం మహేష్ నాయుడు ను అలాగే వారి నుంచి వచ్చిన వంద కుటుంబాల సభ్యులను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం మహేష్ నాయుడు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం కష్టపడి పని చేస్తామని గ్రామాలలో జనసేన పార్టీని బలోపేతం చేస్తామని మా వంతుగా నిరంతరం పనిచేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కోడుమూరు మండల నాయకులు షాలు భాష రాముడు మహానంద రెడ్డి చిత్ర సేనుడు గంగాధరు రవి రెడ్డి జనసేన వీర మహిళలు జనసేన కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# అధునాతన ట్రాఫిక్ అవగాహన వాహనాన్ని ప్రారంభించిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్

**- ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలి.**

**- ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలి.**

**- ప్రజలు, వాహనదారుల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచేందుకే ఈ ప్రత్యేక కార్యక్రమం.**

**కర్నూల్ సిటీ నంది పత్రిక** రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు.ఈ సందర్భంగా శనివారం కర్నూలు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద అధునాతన ట్రాఫిక్ అవగాహన వాహనాన్ని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ విలేకరులతో మాట్లాడుతూ కర్నూలు నగరంలో ప్రజలకు, వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై మరింత అవగాహన కల్పించేందుకు డిజిటల్ స్క్రీన్‌తో కూడిన అధునాతన అవగాహన వాహనాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ డిజిటల్ స్క్రీన్ పై ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించే వీడియోలను ప్రదర్శిస్తామన్నారు. హెల్మెట్ ధరించకపోవడం , మద్యం సేవించి వాహనాలు నడపడం, వేగ నియంత్రణ లేకపోవడం , సిగ్నల్స్ జంపింగ్, రాంగ్ రూట్‌లో ప్రయాణించడం వంటి తదితర రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలను కూడా ప్రదర్శించి, ప్రమాదాల వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు.కర్నూలు నగరంలో ఒకే ప్రాంతానికి పరిమితం కాకుండా రద్దీ ప్రాంతాలను గుర్తించి, వివిధ ప్రదేశాల్లో, వివిధ సమయాల్లో ఈ అవగాహన వాహనం ద్వారా ప్రజలకు, వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తామన్నారు. ట్రాఫిక్ పోలీసులు కేవలం నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించడమే కాకుండా, ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ముఖ్యంగా హెల్మెట్ ధారణపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.ద్విచక్ర వాహనదారులు రాంగ్ రూట్‌లో ప్రయాణించడం, అతివేగంగా వాహనాలు నడపడం వంటి వాటిపై ఫిర్యాదులు వస్తున్నాయని, వీటిని నివారించేందుకు ప్రజల్లో మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు.కర్నూలు నగరంలో అవసరమైన ప్రాంతాల్లో డివైడర్లు, వన్‌వేలు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, హెల్మెట్ ధరించి, సీట్ బెల్టులు ధరించి, సురక్షితంగా వాహనాలు నడపాలని కర్నూలు ఎస్పీ సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.అనంతరం సామాజిక బాధ్యతతో ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు కర్నూలు ఎస్పీ జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, హోంగార్డ్స్ డీఎస్పీ ప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ సీఐ మధుసూదన్ రావు, కర్నూలు ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# రీ-సర్వేపై నాడు దుష్ప్రచారం.. నేడు అదే సర్వే: నాగార్జున్ రెడ్డి



**కాశినాయన, ఆగస్టు 22 (నంది పత్రిక):** అబద్ధపు ప్రచారం, ఆర్భాటంలో దేశంలోనే నెంబర్ వన్ నారా చంద్రబాబు నాయుడు అని మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి ఘాటుగా విమర్శించారు.శ్రీ అవధూత కాశినాయన మండలం కత్తెరగండ్ల పొలంలో జరుగుతున్న భూముల రీ-సర్వే ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో భూముల రీ-సర్వే చేపడితే రైతుల భూములను ప్రభుత్వం లాక్కుంటుందని, ప్రజలకు భూములు ఉండవంటూ ఎన్నికల ముందు టీడీపీ నాయకులు దుష్ప్రచారం చేశారని ఆరోపించారు.అధికారంలోకి వచ్చిన తర్వాత అదే రీ-సర్వే ప్రక్రియను ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తోందని ఆయన అన్నారు. ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని మరిచిపోవడం చంద్రబాబుకు అలవాటుగా మారిందని విమర్శించారు.ఎన్నికలకు ముందు సంపద సృష్టిస్తానని చెప్పిన చంద్రబాబు.. ఇప్పుడు రాష్ట్రంపై అప్పుల భారం పెంచుతున్నారని, ఇచ్చిన హామీలను అమలు చేయలేక ఖజానా ఖాళీగా ఉందని చెబుతున్నారని నాగార్జున్ రెడ్డి విమర్శించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు టీడీపీ ప్రభుత్వానికి గట్టి గుణపాఠం చెబుతారని, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు.

# చెకుముకి సైన్స్ సంబరాలను జయప్రదం చేయండి.-జెవివి పోరుమామిళ్ల రీజియన్



**పోరుమామిళ్ల, ఆగస్ట్ 22( నంది పత్రిక ):** ఈ నెల 27న పాఠశాల స్థాయి నుండి ప్రారంభం కానున్న చెకుముకి సైన్స్ ప్రతిభా పరీక్షలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ పోరుమామిళ్ల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రేమ్ కుమార్, రాజు లు పిలుపునిచ్చారు. శనివారం పోరుమామిళ్ల లోని మండల విద్యా వనరుల కేంద్రం నందు సైన్స్ సంబరాలు 2026 పోస్టర్ లను వారు మండల విద్యాశాఖ అధికారి 1 ఓబులేసు చేత విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆగస్టు 27న స్కూల్ లెవెల్ లో జరుగబోయే చెకుముకి ప్రతిభా పరీక్షలను విజయవంతం చేయాలని 8,9 మరియు 10 తరగతులు చదివే విద్యార్థులు అందరూ పాల్గొనేలా చూడాలని కోరారు. విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తి కల్పించడం, సృజనాత్మకత వెలికి తీయడం కోసం గత 36 సంవత్సరాల నుండి జన విజ్ఞాన వేదిక ఈ చెకుముకి సైన్సు సంబరాలను నిర్వహిస్తూ వస్తుందన్నారు. ఈ ఏడాది కూడా జన విజ్ఞాన వేదిక వారు నిర్వహించే చెకుముకి సైన్సు సంబరాలకు అన్ని యాజమాన్యాల నందలి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, బాధ్యులు సహకరించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మండల విద్యాశాఖ అధికారి ఓబులేసు,ఎస్ఎఫ్ఐ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లారీలో అక్రమంగా తరలిస్తున్న గోవులు, బర్రెల పట్టివేత



**పోరుమామిళ్ల, ఆగస్టు 22 (నంది పత్రిక):** వైయస్సార్ కడప జిల్లా, పోరుమామిళ్ల నుంచి లారీలో అక్రమంగా తరలిస్తున్నట్లు అనుమానిస్తున్న గోవులు, బర్రెలను స్థానిక బీజేపీ నాయకులు శనివారం అడ్డుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని లారీని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.పోరుమామిళ్ల సరిహద్దుల నుంచి గోవులను అక్రమంగా తరలించడాన్ని అడ్డుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే తీవ్రంగా స్పందిస్తామని హెచ్చరించారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, గోవులు, బర్రెలను ఎక్కడి నుంచి ఎక్కడికి తరలిస్తున్నారు, తరలింపునకు సంబంధించిన అనుమతులు ఉన్నాయా అనే కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

# రైతులు తీసుకున్న రుణాలు మాఫీ చేయండి ఏపీ రైతు సంఘం నాయకులు



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లాలో రైతులు తీసుకున్న రుణాలు చెల్లించడానికి ఇది సమయం కాదని డబ్బులు కట్టేందుకు సమయం ఇవ్వాలని కే డి సి సి బ్యాంక్ సీఈఓ బాలాజీ కి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగనాథం,కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగనాథం ఈ మాట్లాడుతూ ఈ సంవత్సరం జిల్లాల్లో వర్షభావము వలన తీవ్రతమైన కరువు ఉన్నది ఈ కరువు వల్ల పంటలన్ని ఎండిపోయాయి ఏ పంట కూడా సక్రమంగా పంటలు పండలేదు లక్షల ఎకరాలు బీడు భూములుగా ఉన్నాయి ఇప్పుడు వర్షాలు వచ్చినా పంటలు పండవు ఇలాంటి పరిస్థితులలో బ్యాంకు అధికారులు తమ బ్యాంకు రుణాలను వసూలు చేయడానికి పూనుకోవడం సరైన పద్ధతి కాదు ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో రైతులు తీసుకున్న క్రాఫ్ లోన్స్ లాంగ్ టర్మ్ లోన్ ల్యాండ్ డెవలప్మెంట్ లోన్ ఏది కూడా చెల్లించలేరు వర్షాలు లేక వేసిన పత్తి, వేరుశనగ, కంది, మొదలైన పంటలు పండకుండా ఉంటే ఇలాంటి పరిస్థితులలో రైతుల రుణాలు ఏ విధంగా చెల్లిస్తారు గతంలో రైతులు బ్యాంకుల దగ్గర రుణాలు తీసుకున్నారు సక్రమంగా చెల్లించారు మళ్ల తిరిగి బ్యాంకులు కూడా రైతులుకు రుణాలు ఇచ్చారు కావున ఈ నేపథ్యంలో ఇంత తీవ్రమైన కరువు పరిస్థితులు ఉన్నందువలన తక్షణమే రైతుల పొలాలు వేలం వెయ్యాలని ఆలోచనను మానుకోవాలి.గ్రామాలలోకి పోయి వేలం వేదనికి పోతే రైతులు తిరుగుబాటు చేస్తారు ఘర్షణలు మొదలవుతాయి కావున జిల్లా మొత్తాన్ని కర్నూలు జిల్లాగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బ్యాంకుల రుణాలు కూడా వసూలు చేయరాదని బ్యాంకులో రుణాలన్నీ మాఫీ చేయాలని రైతాంగ ఆదుకోవాలని వడ్డీతో సహా మొత్తం రుణాలన్నీ మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని పదేపదే డిమాండ్ చేస్తున్నాము.ఈ నేపథ్యంలో మీరు రైతులకు సమయం ఇవ్వాలని అప్పులు తీసుకున్న రైతుల అప్పులు చెల్లించడం లేదని వారి పొలాలను వేలం వేస్తామని ప్రకటించడానికి తక్షణమే నిర్మించుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం కల్లూరు మండల కార్యదర్శి రాముడు నాయకులు భద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో క్రీడాకారులకు ప్రభుత్వం సరైన వసతులు కల్పించాలి

**ఉద్యోగ నియామకాలలో పారదర్శకంగా నియామకాలు చేపట్టాలి**

**రాష్ట్ర కాంగ్రెస్ క్రీడా విభాగం చైర్మన్ జీవివిఎస్ కమలాకర రావు**



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లాలో క్రీడాకారులకు క్రీడా మైదానాలలో కూటమి ప్రభుత్వం సరైన వసతులు కల్పించాలని, అలాగే ఉద్యోగ నియామకాలలో పారదర్శకంగా క్రీడాకారుల నియామకాలు చేపట్టాలని రాష్ట్ర కాంగ్రెస్ (స్పోర్ట్స్ సెల్) క్రీడా విభాగం చైర్మన్ జీవివిఎస్ కమలాకర రావు డిమాండ్ చేశారు. రాష్ట్ర పర్యటనలో భాగంగా శనివారం కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమలాకర్ రావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో అన్ని జిల్లాలు పర్యటిస్తున్నామని ఈరోజు ఉదయం క్రీడ మైదానంలో క్రీడాకారులను కాంగ్రెస్ నాయకులతో కలిసి కలవడం జరిగిందని క్రీడలలో ఫుట్ బాల్, బ్యాట్మెంటన్, క్రికెట్ మొదలగు పోలీసు ఎస్సై శిక్షణ తీసుకుంటున్న వారిని కలిశామని వారితో కలవడం సంతోషంగా ఉందని వారికి ప్రభుత్వం సరైన వసతులు కల్పించడం లేదని ఆవేదన చెందుతున్నారని వారికి ప్రభుత్వం సరైన వసతులు కల్పిస్తే పోటీలలో రాణించగలరని తెలియజేశారు. అలాగే నీట్ పేపర్ లీకేజీ బిజెపి చేసిన తప్పు వల్ల విద్యార్థులు జంతర్మంతర్ వద్ద హింసించబడ్డారని ఆ సంఘటనతో బిజెపి చేసిన తప్పుకు విద్యాశాఖ మంత్రి రాజీనామా చేశారని తెలియజేశారు. అలాగే కేంద్రం ఈవీఎంలను మేనేజ్ చేసుకుంటున్నారని ఈసారి దేశంలో బిజెపి ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం తథ్యమని తెలియజేశారు. ఉద్యోగాల నియామక ప్రక్రియ సజావుగా జరగడం లేదని జిల్లాలో ఉద్యోగాలు చాలా ఖాళీలు ఉన్నాయని వాటిని భర్తీ చేయనందున నిరుద్యోగుల సంఖ్య పెరుగుతుందని యువత ఆవేదన చెందుతున్నారని ప్రభుత్వం పై పోరాటానికి సిద్ధంగా ఉన్నామని మాకు మీ మద్దతు కావాలని కోరుచున్నారని, కాంగ్రెస్ పార్టీ తరపున రాష్ట్ర పర్యటన ప్రారంభించామని ప్రతి జిల్లాలో స్పోర్ట్స్ కమిటీ ఏర్పాటు చేస్తున్నామని ప్రతి జిల్లా కమిటీలో జిల్లా చైర్మన్, వైస్ చైర్మన్, సెక్రటరీ, జాయింట్ సెక్రటరీలు ఉంటారని ఎలాంటి క్రీడా పోటీలు అయినా మీ టాలెంట్ నిరూపించుకుంటే మీకు ప్రభుత్వ నియామకాలలో నిజాయితీగా ఎంపిక కొనసాగేలా కాంగ్రెస్ పార్టీ తరపున మేమందరం మీకు అండగా ఉంటామని మా రాష్ట్ర అధ్యక్షురాలు ఒక వెబ్ సైట్ ను ప్రారంభించ దలుచుకున్నారని ఆ వెబ్సైట్లో జిల్లా టీం, రాష్ట్ర టీం మరియు రాష్ట్ర అధ్యక్షుల ఫోన్ నెంబర్లు అందుబాటులో ఉంటాయని ఈ విషయాలన్నీ మా జాతీయ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ తో మాట్లాడతారని ఎవరికి అన్యాయం జరిగినా ఆ వెబ్సైట్లో రిజిస్టర్ అయితే తప్పకుండా కాంగ్రెస్ పార్టీ పోరాడి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని తెలియజేశారు. అలాగే కర్నూలు జిల్లాలో క్రీడాకారులకు మైదానంలో సరైన వసతులు లేవని వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కమలాకర్ రావు ని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ తరపున శాలువాలు, కండువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ గౌరవ సలహాదారు ఉండవెల్లి వెంకటన్న, మాజీ డిసిసి అధ్యక్షులు కే బాబురావు, ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి బాషా, కోఆర్డినేటర్లు ఎం కాశీం వలి, అనంతరత్నం మాదిగ, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ యన్ సి బజారన్న, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి వసి బాషా, వార్డు ఇన్చార్జీలు షేక్ షబ్బీర్ జావీద్ మొదలగువారు పాల్గొన్నారు.

# ఆధునిక భారతానికి అతనే సర్కార్ !!

'భారతీయ చరిత్రకారులమైన మేము, ఏ ఇతర అజెండాను అనుసరించకుండా సొంత అజెండా ప్రకారమే రాయాలనుకున్న చరిత్రలనే రాశాము. అయితే ఇది గతించిన విషయం. ఆ మేధా స్వేచ్ఛ ఇప్పుడు లభించడం లేదు. అది వేగంగా కనుమరుగవుతున్నట్లు కనిపిస్తోంది' దశాబ్దాల తన మేధా కృషిని సింహావలోకనం చేసుకుంటూ ఆధునిక భారతదేశ చరిత్రకారుడు సుమిత్ సర్కార్ విచారగ్రస్తంగా చేసిన వ్యాఖ్యలవి. ప్రతిభావంతమైన, సూత్రబద్ధమైన భారతీయ మార్క్సిస్ట్ చరిత్రకారులలో అగ్రగణ్యుడిగా సుదీర్ఘమైన, మేధో సంపద్వంతమైన జీవితాన్ని గడిపిన సుమిత్ సర్కార్ ఇతరులు రుద్దిన మూడు చారిత్రక అజెండాలను ఎదుర్కోవలసివచ్చింది. మొదటిది గతాన్ని ఆర్థిక నియతి దృక్కోణంలో అధ్యయనం చేసే పిడివాద మార్క్సిజం; రెండోది పోస్ట్ మోడర్నిజం, పోస్ట్ కలోనియలిజంల అంతస్సంబంధ ధోరణి. మానవ సామాజిక ప్రవర్తన అధ్యయనంలో అత్యంత ప్రభావశీలమైన ఈ మేధో ధోరణి అమెరికాలో స్థిరపడిన లేదా ఆ దేశంలో ఉన్నత విద్యాభ్యాసం చేసిన భారతీయులను మరీ ముఖ్యంగా బెంగాలీ విద్యాధికులను విశేషంగా ఆకర్షించింది. మూడోది సంఘ్ పరివార్ మతపరమైన మెజారిటేరియనిజం. పోస్ట్ మోడర్నిజం, పోస్ట్ కలోనియలిజం ఆలోచనా స్రవంతుల ప్రభావ పరిధిలోనే ఉండిపోయేందుకు సుమిత్ సర్కార్ నిరాకరించారు. ఈ రెండు అత్యాధునిక చింతనాధోరణులను తిరస్కరించడంలో సబాల్టర్న్ స్టడీస్ స్కూల్ లోని తన సహచరుల కంటే చాలా కచ్చితమైన, స్పష్టమైన వైఖరిని ఆయన తీసుకున్నారు. వ్యక్తి జీవితంలోను, సమాజ గమనంలోను ఆర్థిక శక్తులు నిర్వహించే పాత్రకు పోస్ట్ మోడర్నిజం, పోస్ట్ కలోనియలిజం తక్కువ ప్రాధాన్యమివ్వడాన్ని సుమిత్ సర్కార్ ఆమోదించలేకపోయారు. సంఘ్ పరివార్ హిందుత్వ భావజాలాన్ని ఆయన నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. గతించిన యుగాల చరిత్రపై సంఘ్ తప్పుడు అవగాహనలు, వర్తమానంలో ప్రజాస్వామ్యానికి, బహుళత్వవాదానికి వాటి వల్ల ఎదురవుతున్న విషమ పర్యవసానాల కారణంగానే సంఘ్ పరివార్ ఔదలదాల్చిన మతపరమైన మెజారిటేరియనిజంను సుమిత్ సర్కార్ అమితంగా గర్హించారు. మార్క్సిజంతో సుమిత్ సర్కార్ సంబంధం మరింత సంక్లిష్టమైనది. మార్క్సిస్టు చింతనలోని ఆర్థిక నిర్ణయవాదంతో ఆయన పూర్తిగా ఏకీభవించలేదు. భారతదేశంలో సామాజిక అసమానతలకు కులం, జెండర్ మూల స్తంభాలని, వర్గానికి ఉన్న ప్రాధాన్యమే ఆ రెండిటికీ ఉన్నదని ఆయన గుర్తించారు. సుమిత్ సర్కార్ తన సహచర చరిత్రకారులను దృష్టిలో ఉంచుకుని రాసిన పరిశోధనా పత్రాలలో గానీ, సామాన్య పాఠకులను దృష్టిలో ఉంచుకుని రాసిన వ్యాసాలలో గానీ మార్క్సిస్టు సిద్ధాంత పరిభాష ఉండదు. నాకు తెలిసినంతవరకు ఆయన ఏ కమ్యూనిస్టు పార్టీలోనూ ఎప్పుడూ సభ్యుడిగా లేరు. సుమిత్ సర్కార్ మొదటి పుస్తకం 'ది స్వదేశీ మూవ్‌మెంట్ ఇన్ బెంగాల్ (19031908) 1973లో ప్రచురితమయింది. బెంగాల్ విభజనకు ప్రతిస్పందనగా ప్రజ్వరిల్లిన ఈ స్వదేశీ ఉద్యమం యావద్భారతావనిలో రగిల్చిన అపూర్వ సామాజిక, రాజకీయ చైతన్యాన్ని ప్రతిభావంతంగా వివరించడంతో పాటు ఆ ఉద్యమ వైఫల్యాలను కూడా ఆయన నిశితంగా విశ్లేషించారు. 1997లో ప్రచురితమైన సుమిత్ సర్కార్ మరో పుస్తకం 'రైటింగ్ సోషల్ హిస్టరీ'లో బెంగాలీలకు ఆరాధ్యులు అయిన రామకృష్ణ పరమహంస, ఈశ్వరచంద్ర విద్యాసాగర్‌పై వ్యాసాలతో పాటు రాజకీయ భావజాలాల్లో కులం నిర్వహిస్తున్న పాత్ర, తాను అభిమానించే, లేదంటే ఆమోదించలేని చరిత్ర రచనా సంప్రదాయాలపై నిశిత విమర్శలతో కూడిన వ్యాసాలున్నాయి. ప్రస్తావిత రెండు పుస్తకాలూ మళ్లీ మళ్లీ చదవవలసిన పుస్తకాలే, సందేహం లేదు. అయితే సుమిత్ సర్కార్ రచనలలో అత్యంత ప్రసిద్ధమైనది 'మోడరన్ ఇండియా: 18851947.' మన స్వాతంత్ర్యోద్యమంపై సమగ్రమైన, ప్రామాణికమైన రచన అది. వలసపాలన చివరి దశాబ్దాల్లో ఘటనలు, పరిణామాలు, సామూహిక జాతీయవాదం ఆవిర్భావాన్ని సుమిత్ సర్కార్ అనితరసాధ్యంగా వివరించారు. 'మోడరన్ ఇండియా' రాయడంలో తన రెండు ఉద్దేశ్యాలను ఆ పుస్తకం ముందుమాటలో ఆయన ఇలా పేర్కొన్నారు: 'మొదటిది రాజకీయ, సామాజిక, ఆర్థిక చరిత్రలోని ప్రత్యేక సమస్యలపై ఇటీవలి కాలంలో వెలువడిన అనేక పరిశోధనా గ్రంథాలను, ఇంకా వెలికితీసిన అపార సమాచారాన్ని ఒక చోట చేర్చడం; రెండవది నాయకుల కార్యకలాపాలు, ఆదర్శాలు లేదా వర్గ పోరాట వ్యూహాలకే జాతీయవాద చరిత్ర రచన ఇస్తున్న ప్రాధాన్యానికి ప్రత్యామ్నాయంగా.. కింది స్థాయి నుంచి (అంటే సామాన్య ప్రజల కోణం నుంచి) చరిత్రను రచించే అవకాశాలను పరిశీలించడం'. ఈ రెండు ఉద్దేశ్యాలు సంపూర్ణంగా నెరవేరాయి. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న ఉపఖండంలోని అన్ని ప్రాంతాలకు ఆయన సమప్రాధాన్యమిచ్చారు. మరీ ముఖ్యమైన విషయమేమిటంటే భారత జాతీయ కాంగ్రెస్ నిర్వహించిన పోరాటాలు ఉద్యమాలకే కాకుండా, పరాయి పాలకులపై ఆదివాసీల, రైతుల తిరుగుబాట్లకు కూడా సమంజసమైన ప్రాధాన్యాన్ని సుమిత్ సర్కార్ ఇచ్చారు. హిందూముస్లింల మధ్య విభేదాలు ఊపిరిపోసుకున్న తీరుతెన్నులు, దేశ విభజన విషాద ఘటనలను ఆయన గొప్ప నైపుణ్యంతో, కచ్చితత్వంతో వివరించారు. ఈ విశిష్టతల కారణంగానే, ప్రచురితమైన 43 సంవత్సరాల అనంతరం కూడా సుమిత్ సర్కార్ విరచితమైన 'మోడరన్ ఇండియా' భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రపై అత్యుత్తమ ఏక సంపుటి పుస్తకంగా వెలుగొందుతోంది. 'మోడరన్ ఇండియా'లో కులంపై సుమిత్ సర్కార్ చూపిన శ్రద్ధ మార్క్సిజంపై ఆయన సంప్రదాయ విరుద్ధ వైఖరులను స్పష్టం చేస్తోంది. అంతకంటే ముఖ్యంగా మహాత్మాగాంధీ చారిత్రక ప్రాధాన్యంపై ఆయన భావాలు, అభిప్రాయాలు వారసత్వంగా సంక్రమించిన మనో వైఖరులను ఆయన ఎంతగా విడనాడారో కూడా స్పష్టం చేస్తాయి. మహాత్మాగాంధీ అహింసాత్మక పోరాటం విప్లవ కార్యాచరణ నుంచి ప్రజలను దూరం చేసే కపట వ్యూహమని మార్క్సిస్టు సిద్ధాంతకర్తలు రజనీ పామీదత్, మానవేంద్రనాథ్ రాయ్ అభిప్రాయపడ్డారు. అలాగే మత సామరస్యానికి మహాత్ముడు ఇచ్చిన ప్రాధాన్యం వర్గ పోరాటాల నుంచి జన బాహుళ్యాన్ని వేరు చేసే యుక్తి మాత్రమేనని కూడా ఆ ఇరువురు తీవ్రంగా విమర్శించారు. అయితే సుమిత్ సర్కార్ ఆ ఇరువురితో విభేదిస్తూ గాంధీ రాజకీయాలలో చాలా లోతైన నైతిక అంశాలు ఉన్నాయని అర్థం చేసుకున్నారు. గాంధీకి సంబంధించి అహింస, సత్యాగ్రహం అనేవి 'ఒక గాఢమైన అనుభూతితో రూపుదిద్దుకున్న విశిష్ట తాత్వికతలు అని, వాటిలో మౌలికత ఉన్నదని, అది గణనీయమైనదేకాక విస్మరించరానిది'ని ఆయన స్పష్టం చేశారు. గాంధీ గురించిన సత్యాన్ని సర్కార్ సరిగానే గుర్తించారు. 'సత్యాన్వేషణే మానవ జీవిత లక్ష్యం' అని మహాత్ముడు అన్నారు. ఆయన ఇంకా ఇలా స్పష్టంగా చెప్పారు: 'అంతిమ సత్యాన్ని ఎవరూ పూర్తిగా తెలుసుకోలేరు. ఎవరికి వారు తమకు తోచిన పాక్షిక సత్యాన్ని ఇతరులపై హింస ద్వారా రుద్దడం పాపకార్యమే'. 1920ల తుదినాళ్ల పరిణామాలను చర్చిస్తూ గాంధీ గురించిన తన భిన్నాభిప్రాయాన్ని సుమిత్ సర్కార్ వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం సిద్ధించిన వేళ మతోన్మాదం పెచ్చరిల్లి, భయంకరమైన హత్యాకాండ చోటుచేసుకున్నప్పుడు హిందువులుముస్లింల మధ్య సామరస్యాన్ని నెలకొల్పేందుకు నౌఖాళీలో గాంధీ శాంతియాత్ర నిర్వహించారు. ఆ తరువాత ఢిల్లీ, కలకత్తాలో నిరాహార దీక్షలు చేశారు. ఈ పరిణామాలు 'మహాత్ముని అత్యుత్తమ ఘడియలు' అని సుమిత్ సర్కార్ అభివర్ణించారు. మోడరన్ ఇండియా చివరి అధ్యాయంలో ఆయన ఇలా రాశారు: 'మహాత్మాగాంధీ నిజమైన గొప్పతనం, విశిష్ట గుణాలు ఆయన జీవితం తుదినాళ్లలో స్పష్టంగా కనిపించాయి'. ప్రపంచం ముక్తకంఠంతో ఒప్పుకున్న సత్యమిది. కొత్తగా వెలుగులోకి వచ్చిన ప్రాథమిక చారిత్రక సమాచారం ఆధారంగా, అవసరమైతే తన అభిప్రాయాలను మార్చుకోవడానికి సుమిత్ సర్కార్ వెనుకాడేవారు కాదు. ఆయన గొప్ప వచన రచయిత. పదాలను గొప్ప నైపుణ్యంతో ఉపయోగించేవారు. తన భావాలను సూటిగా, స్పష్టంగా చెప్పేవారు. లయబద్ధమైన వాక్యాలను సృష్టించడంలో ఆయనకు ఆయనే సాటి. ఈ కారణంగానే ఆయన పుస్తకాలు విద్వత్ లోకాన్ని దాటి సామాన్య పాఠకులకు ప్రీతిపాత్రమయ్యాయి. సుమిత్ సర్కార్ స్ఫూర్తిదాయక అధ్యాపకుడు కూడా. ఆయన బోధనా విధానం గాంధేయ పద్ధతిలోను, ప్రజాస్వామ్యయుతంగాను ఉండేదని జర్నలిస్ట్ రావిశ్ కుమార్ ప్రశంసించారు. తన విద్యార్థుల నుంచి తాను ఎంతో నేర్చుకున్నానని సుమిత్ అంగీకరించారు. స్త్రీవాద చరిత్రకారిణి అయిన సుమిత్ సతీమణి తనికా సర్కార్ ప్రభావం కూడా ఆయన రచనలలో స్పష్టంగా కనిపిస్తుంది. తాను అభిమానించే చరిత్రకారుడు ఇ.పి.థాంప్సన్. చరిత్ర రచనలో పథ నిర్దేశం చేసిన థాంప్సన్ పుస్తకాల గురించి, ఇంకా అనేక రాజకీయ, సామాజిక అంశాలపైన ఆయనతో జరిపిన చర్చలు తన మనస్సుపై ప్రగాఢ ముద్ర వేశాయని సుమిత్ తరచూ చెప్పేవారు. సామాజిక, మానవీయ శాస్త్రాలలో మౌలిక పరిశోధనలకు ఢిల్లీ విశ్వవిద్యాలయాన్ని సుప్రసిద్ధం చేసిన ప్రవాస బెంగాలీ మేధావులలో సుమిత్ సర్కార్ ఒకరు. కలకత్తాకే వారు పరిమితమైవుంటే బహుశా భారతీయ ఉన్నత విద్యా జగత్తు కీర్తికాంతులు అంత ఉజ్వలంగా ఉండేవికావేమో?! ఈ సత్యం ఢిల్లీ విశ్వవిద్యాలయానికి చెందిన తమిళ్, మహారాష్ట్రియన్, కన్నడిగ, ఉత్కళ, బిహారీ, పంజాబీ విద్వద్వరేణ్యులకు కూడా పూర్తిగా వర్తిస్తుంది. సుమిత్ సర్కార్ మరణంతో ఢిల్లీ విశ్వవిద్యాలయం చరిత్రలో ఒక ఉజ్వల అధ్యాయం ముగిసింది.





# రూపాయి బియ్యంతో దళారుల దందా

ఉచిత రూపాయికే కిలో బియ్యం ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పక్కదారి పడుతోంది. బియ్యం స్మార్ట్ కార్డులు అందచేసినా, చాలావరకు బియ్యం అక్కమంగా మార్కెట్‌కు తరలిస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వంలో టన్నుల కొద్ది బియ్యం పోర్టులు దాటిపోయాయి. తెలంగాణలో కూడా అదే విధంగా బియ్యాన్ని బ్లాక్ మార్కెట్ తరలించి నయాదందా తెరతీసారు. ఎన్టీఆర్ హాయంలో పేదలకు బియ్యం అందించాలని కిలో రెండు రూపాయలకే పథకం తెచ్చారు. అది పలు రూపాంతరాలు చెంది. ఉమ్మడి ఎపిలో కిరణ్ కుమార్ రెడ్డి సిఎంగా ఉండగా కిలో రూపాయికే అంది స్తున్నారు. దీని ధరలు పెంచడానికి ప్రభుత్వాలు జంకు తున్నాయి. ఎక్కడ ఓటు బ్యాంక్ పోతుందో అన్న భయంలో పాలకులు ఉన్నారు. పేదవాడి కడుపు నింపాలనే సంకల్పంతో ప్రభుత్వాలు రూపాయి ఖర్చుకు వెనుకా డకుండా ఉచితంగా బియ్యం ఇస్తుంటే, క్షేత్రస్థాయిలో మాత్రం ఆ లబ్ది అక్రమార్కుల పాలిట 'కాసుల పంట'గా మారుతోంది. రూపాయి లేకపోయినా పేదవాడు ఆకలితో అలమటించకూడదని ప్రభుత్వం ఉచితంగా సన్నబియ్యం అందిస్తుంటే, ఆ పథకం ఆశయం కాస్తా దారి మళ్లుతోంది. ఉచిత బియ్యం అర్హులైన పేదల కడుపు నింపాల్సింది పోయి, బ్లాక్ మార్కెట్ వ్యాపారుల జేబులు నింపుతుండటం తీవ్ర విచారకరం. తినడానికి ఇచ్చే బియ్యం.. గడప దాటక ముందే విక్రయం జరుగుతోంది. వందలకోటల బిసినెస్ దీనివెనక నడుస్తోంది. ఈ రోజుల్లో చాలా చోట్ల రేషన్ కార్డు ఉండి, రేషన్ బియ్యాన్ని ఆహారంగా వాడుకోని వర్గాలు దాన్ని ఒక అదనపు ఆదాయ మార్గంగా మార్చుకుం టున్నాయి. ప్రతి నెల లేదా మూడు నెలల కోటా పంపిణీ మొదలవగానే లబ్దిదారుల ఇళ్ల ముందే దళారులు ప్రత్యక్షమవుతున్నారు. ప్రభుత్వం అందించిన నాణ్యమైన బియ్యాన్ని ఇంట్లో ఉంచుకోవాల్సిన పేదలు, కేవలం ఐదు-పది రూపాయల ఆశకు లోనై వ్యాపారులకు అమ్మేస్తున్నారు. మరికొన్ని చోట్ల దందా ఇంకొంచెం ముందుకెళ్లింది. అసలు బియ్యం సంచులను ఇళ్లకు కూడా తీసుకెళ్లడం లేదు. షాపు వద్దకు వెళ్లి వేలిముద్ర వేసి, బియ్యాన్ని అక్కడ వదిలేసి, కిలోకు రూ.10 నుండి రూ.15 తీసుకుని వెళ్లిపోతున్నారు. ఈ విధంగా మిగిలిపోయిన బియ్యాన్ని రేషన్ డీలర్లు, దళారులు చీకటి పడగానే గోదాములకు, పక్క రాష్ట్రాలకు తరలిస్తున్నారు. ఇంకొన్ని రేషన్ షాపుల్లో డీలర్లు స్థానిక హోటళ్లకు అమ్మేస్తున్నట్లు తెలుస్తోంది.

ఇలా.. బహిరంగ మార్కెట్లో వీటిని కేజీకి రూ.20 నుండి రూ.25 వరకు విక్రయిస్తూ అక్రమ సంపాదనకు అలవాటు పడుతున్నారు. పేదవాడి ఆకలి తీర్చాలనే ప్రభుత్వ ప్రాథమిక లక్ష్యం ఇక్కడ తీవ్రంగా నీరుగారిపోతోంది. ఈ దందాను అరికట్టేందుకు పౌర సరఫరాల శాఖ అధికారులు చర్యలు కఠినతరం చేసినా లాభం లేకుండా పోయింది. ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే సన్నబియ్యాన్ని బయట మార్కెట్లో అమ్మినా, కొనుగోలు చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని పౌరసరఫరాల అధికారులు హెచ్చరించడం షరామామూలుగా మారింది. దీంట్లో జరుగుతున్న అవినీతిని అరికట్టేందుకు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు పెద్దగా చొరవ చూపడం లేదు. దీంతో వ్యారం యధావిధిగా సాగుతోంది. చ్చరించారు. లబ్దిదారులు బియ్యం అమ్ముకున్నట్లు ఆధారాలతో సహా నిరూపణ అయితే వారి రేషన్ కార్డును శాశ్వతంగా రద్దు చేస్తారు. వరుసగా ఆరు నెలల పాటు రేషన్ సరుకులు తీసుకోని వారిని అనర్హులుగా గుర్తించి జాబితా నుంచి తొలగిస్తారు. ఆకస్మిక తనిఖీల్లో బియ్యం నిల్వల్లో తేడాలు వచ్చినా, రీసైక్లింగ్ దందాలో భాగస్వామ్యమైనా డీలర్ల లైసెన్సులను రద్దు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తారు. ప్రభుత్వం వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి ఉచితంగా అందిస్తున్న ఆహార ధాన్యాలను కేవలం ఆకలి తీర్చుకోవడానికే ఉపయోగించాలి. వ్యాపార వస్తువుగా మార్చి చట్టపరమైన సమస్యల్లో చిక్కుకోవద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని వేగవంతం చేసింది. ఇందులో భాగంగా అర్హులైన ప్రతి కుటుంబానికీ రాబోయే 15 రోజుల్లో కొత్త రేషన్ కార్డుల పంపిణీ పూర్తి చేస్తామని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

పౌర సరఫరాల శాఖను నేరుగా ప్రజల చెంతకు చేర్చాలనే తపనతోనే ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంటోంది. గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యాన్ని తినలేక రీసైక్లింగ్‌కు తరలించే దుస్థితి ఉండేదని, దానిని మారుస్తూ దేశంలోనే తొలిసారిగా తెల్ల రేషన్ కార్డుదారులందరికీ ఉచితంగా నాణ్యమైన సన్న బియ్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 3.42 కోట్ల మంది పేదలు లబ్ది పొందుతున్నారు. గత పదేళ్లలో రేషన్ కార్డులు అందక ఇబ్బంది పడిన వారికి ఉపశమనం కలిగిస్తూ.. ప్రభుత్వం కొత్తగా 16 లక్షల కుటుంబాలను రేషన్ పరిధిలోకి తీసుకువచ్చింది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 1.06 కోట్ల కుటుంబాలకు ఈ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ఆహార భద్రత అందుతోంది. ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు వంటి సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు కావడానికి కూడా ఈ కార్డులు ఎంతో కీలకం కానున్నాయి. అయితే ప్రభుత్వాలు కఠిన చర్యలు తసీఉకోనంత వరకు ఈ దందా ఆగదు. అక్రమంగా తరలింపు కూడా ఆతదని పాలకులు గుర్తించాలి.

## హర్మూజ్‌పై ట్రంప్ కొత్త మెలిక

పశ్చిమాసియాలో అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసాయి తారా స్థాయికి చేరేలా ఉన్నాయి. హర్మూజ్ జలసంధి విషయంలో ఇరుదేశాలు పట్టువీడకపోవడమే అందుకు కారణం. హర్మూజ్‌ను తమ భూభాగంగా ప్రకటించిన డొనాల్డ్ ట్రంప్ టెహ్రాన్‌పై ఆర్థికపరమైన ఆంక్షలు విధిస్తామని హెచ్చరించారు. అయినా సరే ఇరాన్ మాత్రం వెరవడం లేదు. మరోసారి తమను భయపెట్టాలని చూస్తే విధ్వంసకరంగా బదులిస్తామని పేర్కొంది టెహ్రాన్. ఆరు నెలలకు పైగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభాం చూపిస్తోంది ఇరాన్ ? ఇజ్రాయేల్ ?

అమెరికా యుద్ధం. అంతర్జాతీయ జల రవాణాలో కీలకమైన హర్మూజ్ జలసంధిపై ఇరాన్ పట్టు వదులుకునేందుకు సిద్ధంగా లేకపోవడం.. అమెరికా మాత్రం ఆ జలసంధిని తమ భూభాగంగా ప్రకటించడం తాజాగా మరింత ఉద్రిక్తతలకు ఆజ్యం పోశాయి.

## స్పెషల్ పార్టీ పోలీసులకు యూనిఫాం, షూస్ అందజేసిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్

**- రాబోయే ఎన్నికలు, వీవీఐపీల పర్యటనల దృష్ట్యా ప్రత్యేక పోలీసు బృందాలు.**

**- అప్రమత్తంగా విధులు నిర్వహించాలి**




**కర్నూల్ సిటీ నందిపత్రిక** కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో ప్రత్యేక పోలీసు బృందాలుగా ఏర్పాటు చేసిన 30 మంది స్పెషల్ పార్టీ పోలీసులకు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ శనివారం యూనిఫాం, షూస్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలు, వీవీఐపీ/వీఐపీ పర్యటనల దృష్ట్యా స్పెషల్ పార్టీ పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలన్నారు.

**సున్నితమైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.** అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు, వాహనాల కదలికలపై నిఘా ఉంచి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, ఆర్ఐ నారాయణ, ఆర్ఎస్సై ప్రదీప్, స్పెషల్ పార్టీ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి, ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకు విస్తృత తనిఖీలు.

**డ్రగ్ డిటెక్షన్ కిట్స్‌తో అనుమానితులపై ప్రత్యేక పరీక్షలు.**

**రైల్వే స్టేషన్, సంకల్‌బాగ్, బస్టాండ్, ఎల్కూర్ బంగ్లా ప్రాంతాల్లో తనిఖీలు.**



**కర్నూల్ సిటీ నందిపత్రిక** గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణాను అరికట్టడంలో భాగంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూలు నగరంలో పోలీసులు శనివారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా సమక్షంలో కర్నూలు టూ టౌన్ సీఐ శ్రీధర్, కర్నూలు ఫోర్త్ టౌన్ సీఐ విక్రమసింహ తమ సిబ్బందితో కలిసి కర్నూలు రైల్వే స్టేషన్, సంకల్‌బాగ్, బస్టాండ్, ఎల్కూర్ బంగ్లా తదితర ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అనుమానిత యువకులను గుర్తించి, జిల్లా పోలీస్ శాఖకు అందజేసిన డ్రగ్ డిటెక్షన్ కిట్స్ సహాయంతో గంజాయి తదితర మత్తు పదార్థాలను సేవించినట్లు అనుమానం ఉన్న వ్యక్తులకు ప్రత్యేక డ్రగ్స్ పరీక్షలు నిర్వహించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్యంపై మరియు భవిష్యత్తుపై పడే ప్రతికూల ప్రభావాలపై యువతకు పోలీసులు అవగాహన కల్పించారు. యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయం, వినియోగానికి సంబంధించిన సమాచారం ప్రజలకు తెలిసిన వెంటనే స్థానిక పోలీసులకు, డయల్ 112, డయల్ 100 లేదా ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972కు సమాచారం అందించాలని కర్నూలు పోలీసులు సూచించారు.

## సన్న వడ్లకు బోనస్‌లో కీలక మార్పులు ప్రభుత్వం నిర్దేశించిన 7 రకాలకే బోనస్

తెలంగాణ ప్రభుత్వం సన్న వడ్లకు సంబంధించి క్వింటాకు 500 రూపాయల బోనస్ పథకంలో కీలక మార్పులు తీసుకొచ్చింది. అక్రమాలను అరికట్టి నిజమైన లబ్దిదారులకు మేలు చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వ్యవసాయ శాఖ ప్రకటించింది. అయితే కొత్తగా విధించిన నిబంధనలు క్షేత్రస్థాయిలో రైతులకు తీవ్ర అయోమయాన్ని, ఆందోళనను కలిగిస్తున్నాయి. ఈ బోనస్ సొమ్ము అందాలంటే ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్దేశించిన 7 రకాల సన్న వరి విత్తనాలను మాత్రమే సాగు చేసి ఉండాలి. అందులో ఆర్ఎస్ఆర్ 15048 (తెలంగాణ సోనా), కేఎన్ఎం 1638 (కూనారం వరి-2), జైశ్రీరామ్, కేఎన్ఎం 7715, బీపీటీ 5204 (సాంబమసూరు), హెచ్ఎంటీ సోనా, డబ్ల్యూజీఎల్-44 (సిద్ధి) రకాలు ఉన్నాయి. రైతులు తాము విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణాలకు వెళ్లి ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌పుస్తకం, కొనుగోలు బిల్లు సమర్పించి సెప్టెంబర్ 10వ తేదీలోగా తమ పేర్లను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అధికారులు ఆదేశించారు. నెల రోజుల కిందటే విత్తనాలు కొనుగోలు చేసినందున ఇప్పుడు పాత బిల్లులు దొరకక, దుకాణాల చుట్టూ తిరగలేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చాలాచోట్ల వ్యాపారుల వద్ద రికార్డులు లేకపోవడంతో వాగ్వాదాలు జరుగుతున్నాయి. మరోవైపు మార్కెట్లో లభించే ఇతర రకాల సన్న వరిని సాగు చేసిన రైతులు తమకు బోనస్ వర్తించకపోవడంపై నిరాశ వ్యక్తం చేస్తున్నారు. సొంతంగా విత్తనాలు ఉత్పత్తి చేసుకుని సాగు చేసిన రైతులు కూడా ఏ దుకాణంలో నమోదు చేసుకోవాలో తెలియక గందరగోళానికి గురయ్యారు. ఈ సమస్యపై స్పందించిన జిల్లా వ్యవసాయాధికారి మోహన్ రెడ్డి స్పష్టతనిచ్చారు. సొంత విత్తనాలు వాడిన రైతులు దుకాణాలకు వెళ్లాల్సిన అవసరం లేదని, స్థానిక వ్యవసాయ అధికారులకు సొంత డిక్లరేషన్ (÷హా।-÷బిఆ।ఖజీసజీబితినీని) రాసి ఇస్తే సరిపోతుందని తెలిపారు. సెప్టెంబర్ 10 లోపు ఈ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. కామారెడ్డి జిల్లాలోనే దాదాపు 2.51 లక్షల ఎకరాల్లో సన్న రకాలు సాగవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిబంధనలను మరింత సులభతరం చేయాలని రైతాంగం కోరుతోంది.

## నాభర్తను విడిచి పెట్టండి

రష్యా 'షాడో ఫ్లీట్'కు చెందినదిగా అనుమానిస్తున్న చమురు ట్యాంకర్‌పై ఇటీవల బ్రిటన్ దళాలు దాడి చేసి.. ఓ భారతీయుడిని అరెస్ట్ చేశాయి. ఈ ఘటనపై ఆ భారత నావికుడి భార్య మాట్లాడుతూ.. తన భర్తను బలిపశువును చేశారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కేవలం తన యజమాని ఆదేశాలను మాత్రమే పాటించారని చెప్పారు. సదరు నౌక ఇంగ్లిష్ ఛానల్ మీదుగా ప్రయాణిస్తుండగా.. బ్రిటన్ కమాండోలు అందులోకి ప్రవేశించారు. నౌక కెప్టెన్‌గా ఉన్న 38ఏళ్ల అజయ్ పంత్‌ను అరెస్ట్ చేశారు. ఇటీవల అతడిని కోర్టులో హాజరుపర్చగా న్యాయస్థానం బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ కేసులో అతడు గరిష్ఠంగా 10ఏళ్ల జైలు శిక్షను ఎదుర్కొనే అవకాశం ఉంది.

# సీఎం అమెరికా పర్యటనను రద్దు రాజకీయ కక్షే..!



తెలంగాణ యువత భవిష్యత్తు, రాష్ట్ర అభివృద్ధితో ముడిపడిన అంశాలపై రాజకీయాలు చేయడం కేంద్ర ప్రభుత్వానికి తగదని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి జ్ఞాన,నైపుణ్య,విద్యా, పరిశోధన,సాంకేతికత,ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దే ందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాలకు కేంద్రం నుంచి అడ్డంకులు ఎదురవుతున్నాయనే భావన కలగడం బాధాకరమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనను రద్దు చేయడంపై శనివారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన అమెరికా పర్యటన వ్యక్తిగత పర్యటన కాదని, తెలంగాణకు విద్య, నైపుణ్యాభివృద్ధి, పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానం,పెట్టుబడులు, ఉపాధి అవకాశాలను తీసుకురా వాలనే లక్ష్యంతో చేపట్టిన అధికారిక పర్యటన అని స్పష్టం చేశారు.ప్రపంచ ప్రఖ్యాత విద్యా, నైపుణ్య,పరిశోధనా సంస్థలను హైదరాబాద్‌కు తీసుకురావడం, అంతర్జాతీయ సంస్థలతో భాగస్వామ్యాలను పెంచడం, తెలంగాణ యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని,అలాంటి లక్ష్యంతో చేపట్టిన పర్యటనకు రాజకీయ కారణాలతో అనుమతి నిరాకరించారనే భావన ప్రజల్లో కలగడం ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదు అని మంత్రి అన్నారు.

**యువత భవిష్యత్తే ప్రాధాన్యం**

రాష్ట్ర ప్రయోజనాలు,యువత భవిష్యత్తు కంటే రాజకీయ విభేదాలకే ప్రాధాన్యం ఇవ్వడం కేంద్రం పునరాలోచించాల్సిన విషయమని మంత్రి పేర్కొన్నారు. కేంద్రం--రాష్ట్రాల మధ్య రాజకీయ భేదాలు ఉండవచ్చని,అయితే రాష్ట్ర అభివృద్ధి,యువత భవిష్యత్తు విషయంలో రాజకీయాలకు అతీతంగా సహకార ధోరణితో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.రాజకీయ కక్షలు ఉంటే రాజకీయ వేదికపై ఎదుర్కోవాలి.యువత భవిష్యత్తును,తెలంగాణ అభివృద్ధిని రాజకీయాలకు బలిచేయకూడదు" అని మంత్రి అడ్లురి స్పష్టం చేశారు.

**విద్యలో హైదరాబాద్ ఒక గొప్ప హబ్**

హైదరాబాద్‌కు ఇప్పటికే ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, జేఎన్‌టీయూ,ఐఐటీ హైదరాబాద్,ఐఎస్‌బీ,ఐఐఐటీ, నల్సార్ వంటి ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థలు ఉన్నాయని మంత్రి గుర్తుచేశారు. ఈ విద్యా విధానాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లేందుకు అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, నైపుణ్యాభివృద్ధి సంస్థలు,సాంకేతిక సంస్థలను హైదరాబాద్‌కు ఆకర్షించాల్సిన అవసరం ఉందన్నారు.హైదరాబాద్‌లో ఉన్న విద్యా,మానవ వనరుల సామర్థ్యాన్ని ప్రపంచంతో అనుసంధానం చేయాలి. ప్రపంచస్థాయి సంస్థలు నగరానికి వస్తే విద్యార్థులకు నాణ్యమైన విద్య,పరిశోధకులకు కొత్త అవకాశాలు,యువతకు అధిక నైపుణ్యాలు,ఉద్యోగార్థులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి" అని మంత్రి అడ్లురి అన్నారు.

విద్య నుంచి పెట్టుబడుల వరకు..విస్తృత ప్రయోజనాలు ముఖ్యమంత్రి అమెరికా పర్యటన ద్వారా విద్య,నైపుణ్యాభివృద్ధి, పరిశోధన,కృత్రిమ మేధ, సాంకేతికత,ఆవిష్కరణలు,పెట్టుబడులు,ఉపాధి అవకాశాలపై చర్చలు జరగాల్సి ఉందని మంత్రి తెలిపారు. తెలంగాణలోని విద్యార్థులు, యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు.హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి జ్ఞాన-విద్య-నైపుణ్య -ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నాన్ని కేవలం రాజకీయ కోణంలో చూడటం సంకుచిత దృక్పథమని మంత్రి అడ్లూరి విమర్శించారు.

**విదేశీ పర్యటనలకు స్పష్టమైన ప్రమాణాలు ఉండాలి**

ముఖ్యమంత్రి,రాష్ట్ర మంత్రులు చేపట్టే విదేశీ పర్యటనలకు అనుమతుల విషయంలో పారదర్శకమైన,స్పష్టమైన ప్రమాణాలు ఉండాలని మంత్రి అన్నారు.రాజకీయ విచక్షణకు తావులేని విధంగా వ్యవస్థ పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.ఒకవైపు భారత్‌ను ప్రపంచ ఆర్థిక,జ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దాలని చెబుతూ..మరోవైపు రాష్ట్రాలు అంతర్జాతీయ పెట్టుబడులు,విద్యా సంస్థలు, పరిశోధనా కేంద్రాలను ఆకర్షించే ప్రయత్నాలు చేస్తుంటే వాటిని నిరుత్సాహపరచడం విరుద్ధ విధానం అని మంత్రి అడ్లురి పేర్కొన్నారు.

**తెలంగాణ అభివృద్ధి అంటే దేశ అభివృద్ధే**

తెలంగాణ అభివృద్ధి అంటే భారతదేశ అభివృద్ధేనని మంత్రి అన్నారు.హైదరాబాద్ ఎదుగుదల అంటే దేశ ఆర్థిక,జ్ఞాన,నైపుణ్య సామర్థ్యం మరింత పెరగడమేనని పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రపంచస్థాయి సంస్థలను హైదరాబాద్‌కు తీసుకురావడానికి చేస్తున్న ప్రయత్నాలను కేంద్రం ప్రోత్సహించాలే తప్ప నిరుత్సాహపరచకూడదన్నారు."ప్రపంచంతో పోటీ పడే యువతను తయారు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని,తెలంగాణ యువతకు ప్రపంచస్థాయి విద్య,నైపుణ్యాలు, పరిశోధన,ఉద్యోగ అవకాశాలు అందేలా ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటాం" అని మంత్రి తెలిపారు.

**యువత కోసం రాజకీయాలకు అతీతంగా సహకరించాలి**

రాష్ట్ర అభివృద్ధి,యువత భవిష్యత్తు విషయంలో కేంద్రం-రాష్ట్రాలు పరస్పర సహకారంతో పనిచేయాలని మంత్రి కోరారు. "తెలంగాణను ప్రపంచస్థాయి జ్ఞాన-విద్య-నైపుణ్య-ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నాలకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం,రాష్ట్ర యువత సంపూర్ణంగా అండగా నిలుస్తారన్నారు.రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాలి.తెలంగాణ యువత భవిష్యత్తుకు అడ్డంకులు కాకుండా అవకాశాలు కల్పించాలి" అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు.

# చిన్నారుల రక్షణ -అందరి బాధ్యత



**-బాలల హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి:**

**-జిల్లా జడ్జి పి.లక్ష్మీ శారద**

సమాజంలో చిన్నారులకు సురక్షితమైన, స్వేచ్ఛాయుతమైన వాతావరణాన్ని కల్పించాల్సిన కనీస బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి, జిల్లా న్యాయసేవా ప్రాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) చైర్‌పర్సన్ పి.లక్ష్మీ శారద స్పష్టం చేశారు. శనివారం సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సముదాయం సమావేశ మంది రంలో.. డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన ఉపాధ్యా యులకు (జిల్లా బాలల పరిరక్షణ అధికారులు) నిర్వహించిన ఒక రోజు అవగాహన సదస్సును జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కె. నరసింహలతో కలిసి ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి పి.లక్ష్మీ శారద మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరి జీవితంలో బాల్యం అత్యంత కీలకమైన దశ అని పేర్కొన్నారు. ఈ దశలో పిల్లలకు కేవలం తిండి, నిద్ర, చదువు మాత్రమే సరిపోవని.. వారి మానసిక, భావోద్వేగ ఎదుగుదలకు తగిన ప్రేమ, సంరక్షణ, సమాన అవకాశాలు అందించాలని సూచిం చారు. రాజ్యాంగం కల్పించిన విద్యాహక్కు, ఆరోగ్యం, రక్షణను ప్రతి బాలుడికి అందేలా చూడాలన్నారు. చిన్న వయసులోనే ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయడం చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని కోరారు. అదే సమయంలో మగపిల్లలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వారి సమస్యలను తెలుసు కుని తగిన మార్గదర్శకత్వం అందించాలని తెలిపారు. పాఠశాలల్లో నమ్మకమైన వాతావరణం ఉండాలి.బడిలో విద్యార్థులు తమ సమస్యలను భయం లేకుండా ఉపాధ్యాయులతో పంచుకునేలా నమ్మకమైన వాతావ రణాన్ని సృష్టించాలని జడ్జి సూచించారు. సమాజంలో ఉన్న దురాచారాలు, వేధింపుల నుంచి పిల్లలను కాపాడటంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని స్పష్టం చేశారు.

**-పిల్లలపై సోషల్ మీడియా ప్రభావం ఎక్కువ**

**-కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ.. బడులు, వసతి గృహాల్లో పిల్లల భద్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివే విద్యార్థుల ఆలోచనా విధానం రూపుదిద్దుకునే దశ అని.. ఈ సమయంలో వారిపై సోషల్ మీడియా, ఇంటర్నెట్ ప్రభావం పడకుండా ఉపాధ్యాయులు గమనించాలని సూచించారు. తరగతి గదుల్లో హింస, వేధింపులు వంటి వాటిని గుర్తించి బాధితులకు కౌన్సెలి ంగ్ ఇవ్వాలన్నారు. పాఠశాల ప్రార్థనా సమయాల్లో మాట్లాడే అవకాశం ఇవ్వడం, వివిధ బాధ్యతలు అప్పగించడం ద్వారా పిల్లల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించవచ్చని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, గురుకులాల ఒప్పందం ప్రకారం ఎంపిక చేసిన ఉపాధ్యాయులను చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లుగా గుర్తిస్తూ ఈ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.



**-డ్రగ్స్ కల్చర్‌కు దూరంగా ఉండాలి:**

**ఎస్పీ కె. నరసింహ**

జిల్లా ఎస్పీ కె. నరసింహ మాట్లాడుతూ.. పోలీస్ శాఖ ద్వారా మహిళలు, చిన్నారుల రక్షణ కోసం పోలీస్ భరోసా, పోలీస్ అక్క, షీ టీమ్స్ వంటి అనేక కార్యక్ర మాలు విజయవంతంగా నడుస్తున్నాయని వివరించారు. చిన్నారులు ఎలాంటి వ్యసనాలకు, డ్రగ్స్‌కు లోనుకా కుండా జాగ్రత్తపడితేనే వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని హితవు పలికారు.

ఈ సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి, డీఎల్ఎస్ఏ సెక్రటరీ ఫార్హీన్ కౌసర్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి మమత, జువెనైల్ జస్టిస్ బోర్డ్ ప్రిన్సిపల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ అపూర్వ రవళి, జిల్లా అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి రవికుమార్, సైకియాట్రిస్ట్ డాక్టర్ ఎం. స్రవంతి, డీడబ్ల్యూఓ నరసింహారావు, మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com